


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఆదివారం | 9 ఫిబ్రవరి 2025 | విజయవాడ
visit us @ http://epaper.suryaa.com
సంపుటి 18 | సంచిక 109
| పేజీలు 10+8 | వెల: రూ. 8.00
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




- APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
- నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
- కరెంట్ అఫైర్స్
- నమూనా ప్రశ్నాపత్రాలు
- విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, మాఘమాసం శు.ద్వాదశి రా.8.06, ఆరుద్ర రా.6.53, వర్జ్యం లేదు
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు దుర్ముహూర్తం సా.4.25 నుంచి 5.13 వరకు




## మొన్న హర్యానా, నిన్న మహారాష్ట్ర, నేడు ఢిల్లీ

# బిజెపి హ్యాట్రిక్

### 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ కోటపై ఎగిరిన కాషాయజెండా

- ఓటమి పాలైన పలువురు ఆప్ అగ్రనేతలు
- ఆప్ కంచుకోటలను బద్దలుకొట్టిన బీజేపీ అభ్యర్థులు
- ఎగ్జిట్‌పోల్స్‌కు అనుగుణంగానే ఎన్నికల ఫలితాలు
- విజయోత్సవాల కోసం బీజేపీ ప్రధాన కార్యాలయానికి చేరుకున్న ప్రధాని మోడీ
- ఆప్ పాలనకు చరమగీతం పాడిన కాషాయదళం
- బీజేపీ కేంద్ర కార్యాలయం వద్ద మోడీకి ఘనస్వాగతం
- ఏపీ, ఢిల్లీ ప్రజలు తప్పు తెలుసుకుని కష్టాల నుంచి బయటపడ్డారు : సీఎం చంద్రబాబు
- ఈ విజయంతో మోడీపై ప్రజలకు ఉన్న విశ్వాసం మరోసారి రుజువైందన్న ఏపీ డిప్యూటీ సీఎం పవన్






దేశ రాజధాని ఢిల్లీలో కమలం వికసించింది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ భారీ విజయాన్ని దక్కించుకుంది. పార్టీ కార్యకర్తలు, నేతలు ఆయా ప్రాంతాల్లో సంబురాలు చేసుకుంటున్నారు. పార్టీ ఆఫీస్ వద్ద నేతలు బాణాసంచా కాల్చి, పార్టీ జెండాలు, మోదీ ఫొటోలు పట్టుకుని, డ్యాన్సులు చేస్తూ సంబరాల్లో మునిగిపోయారు. ఇక దాదాపు 27ఏళ్ల తర్వాత మళ్లీ బీజేపీ అధికారంలోకి రానుండడంతో పార్టీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి. హోరాహోరీగా సాగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘనవిజయం సాధించింది.

### ఢిల్లీ ప్రజలకు విముక్తి లభించింది : మోడీ

ఢిల్లీ ప్రజలకు ఆప్ నుంచి విముక్తి లభించిదని ప్రధాని మోడీ అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించింది. దీన్ని పురస్కరించుకుని ఢిల్లీ బీజేపీ ప్రధాన కార్యాలయంలో విజయోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడారు. ఢిల్లీ ప్రజలు చూపించిన విశ్వాసాన్ని అభివృద్ధి రూపంలో చూపిస్తామని పేర్కొన్నారు. బీజేపీపై ఉంచిన విశ్వాసానికి ఢిల్లీ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఇకపై ఢిల్లీ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామని హామీ ఇచ్చారు. ఈ విజయం కోసం ప్రతి బీజేపీ కార్యకర్త కృషి చేశారని కొనియాడారు. ఈ ఎన్నికల్లో నిజమైన విజేతలు ఢిల్లీ ప్రజలేనని.. ఢిల్లీ ప్రజలు చూపించిన ప్రేమను తిరిగి చూపిస్తామని హామీ ఇచ్చారు. ఢిల్లీ ప్రజలు బీజేపీ ప్రభుత్వాన్ని కోరుకున్నారని.. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో ఢిల్లీని అభివృద్ధిలో నడిపిస్తామని పేర్కొన్నారు. ఢిల్లీని వికసిత్ రాజధానిగా మారుస్తామని తెలిపారు. 10 ఏళ్లు అహంకారంతో పాలించారని ఆప్‌పై మోడీ మండిపడ్డారు.

6 లో




Delhi (70 / 70)

| ALLIANCE/PARTY | LEADS + RESULT |
|---|---|
| BJP+ | 48 |
| AAP | 22 |
| INC | 0 |
| OTH | 0 |

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## ప్రధానిపై విశ్వాసం మరోసారి రుజువైంది




2 లో

- 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా నిలిచేలా మోడీ పాలన కొనసాగిస్తున్నారని ప్రశంస
- మోడీ నిర్దేశించిన లక్ష్యాన్ని అందుకోవడంలో ఢిల్లీ పాత్ర అత్యంత కీలకమన్న జనసేనాని
- డబుల్ ఇంజన్ సర్కార్‌తో ఢిల్లీలో సమ్మిళిత అభివృద్ధి, చేరతాయని వ్యాఖ్య

## బీజేపీ విజయం
# చరిత్రాత్మకం

- పీపుల్స్ ఫస్ట్ అనే నినాదం వర్కౌట్ అయ్యింది
- సరైన సమయంలో సరైన నాయకత్వం అవసరం
- మోడీ సరైన సమయంలో ప్రధానిగా ఉన్నారు

ఢిల్లీ ఎన్నికల్లో 27 ఏళ్ల తర్వాత బీజేపీ విజయం చరిత్రాత్మకమని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. పీపుల్స్ ఫస్ట్ అనే నినాదం అక్కడి ఎన్నికల్లో వర్కౌట్ అయ్యిందని, ఆ నినాదమే బీజేపీని గెలిపించిందని ముఖ్యమంత్రి చెప్పారు. ప్రధాని మోదీపై నమ్మకంతోనే దేశ రాజధానిలో బీజేపీ గెలిచిందని చంద్రబాబు తెలిపారు.




2 లో

## కొత్త రేషన్ కార్డులకు
# ఈసీ నో బ్రేక్

- తెలంగాణలో ఎమ్మెల్సీల స్థానాలకి ఎన్నికలు
- ఇప్పటికే నోటిఫికేషన్ జారీ చేసిన ఎన్నికల సంఘం
- ఎన్నికల కోడ్ ఉన్నందున రేషన్ కార్డులుండవంటూ పుకార్లు
- అలాంటి ఆదేశాలు ఇవ్వలేదన్న ఎన్నికల సంఘం

తెలంగాణలో ప్రస్తుతం కొన్ని జిల్లాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉంది. అందుకని రేషన్ కార్డుల్లో మార్పులు చేర్పుల ప్రక్రియకు ఎన్నికల సంగం బ్రేక్ వేసిందని జోరుగా ప్రచారం జరుగుతోంది. దీన్ని ఎన్నికల సంగం ఖండించింది. అలాంటిదేమీ లేదని ప్రభుత్వానికి అలాంటి ఆదేశాలు జారీ చేయలేదని పేర్కొంది.




7 లో

## కేజ్రీవాల్, సిసోడియా
# ఓటమి



2 లో

- అగ్రనేతలపై అవినీతి ఆరోపణలు కొంపముంచాయి
- లిక్కర్ స్కామ్‌లో కేజ్రీవాల్, సిసోడియా జైలుకెళ్లటం దెబ్బకొట్టింది
- బీజేపీ నేతలు ప్రచారంలో పదేపదే ప్రస్తావించడంతో ఓటర్లు ప్రభావితం

## అంతా ఇంతే!




ముందు పొల్యూషన్ నుండి కాపాడండి సార్

## ట్రంప్‌కు ఫెడరల్
# కోర్టు షాక్



6 లో

ప్రపంచంలోని అతిపెద్ద సహాయ సంస్థ అయిన 'అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ' లోని ఉద్యోగులను సెలవుపై పంపిస్తూ అధ్యక్షుడు ట్రంప్ ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. తాజాగా వీటికి బ్రేక్ పడింది. అమెరికాలోని ఫెడరల్ న్యాయమూర్తి కార్ల్ నికోల్స్ ట్రంప్ ఆదేశాలను తాత్కాలికంగా నిలిపివేశారు.ట్రంప్ నిర్ణయంతో విదేశాలలోని యూఎస్ఏఐడీ ఉద్యోగులు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని అసోసియేషన్, అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్ గవర్నమెంట్ ఉద్యోగులు వాదించారు.

## లిక్కర్ స్కామ్‌పై ఢిల్లీ
# ప్రజల తీర్పు

- కేజ్రీవాల్ నాయకత్వంలోనే మద్యం కుంభకోణం జరిగిందని ప్రజలు నమ్మారు
- కాంగ్రెస్ పార్టీకి గెలవాలనే ఆలోచన ఎప్పుడూ లేదని ఎద్దేవా
- మోడీని, బీజేపీని ఓడించాలనే పనిచేస్తారని ఆగ్రహం
- కేజ్రీవాల్ అవినీతికి చిరునామాగా మారిపోయారన్న కిషన్ రెడ్డి

అవినీతికి వ్యతిరేకంగా పోరాడుతామని రాజకీయాల్లోకి వచ్చిన ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్.. చివరికి ఆయనే అవినీతికి చిరునామాగా మారిపోయారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు.



7 లో

## టెన్త్‌లో వంద శాతం రిజల్ట్
# రావాల్సిందే

- తరుచూ హాస్టళ్లను సదర్శించండి
- జిల్లా స్థాయిలో బీసీ సంక్షేమ శాఖాధికారులకు మంత్రి ఆదేశం
- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



వివరాలు-7లో

## ఎల్‌జీ ఆదేశాలతో
# సెక్రటేరియట్ సీజ్



6 లో

- కేజ్రీవాల్ అవినీతిపై సిట్ వేస్తామన్న బీజేపీ
- ఒక్క ఫైల్ కూడా బయటకు పోకూడదు

ఢిల్లీ ఎన్నికల ఫలితాలు రాగానే లెఫ్టినెంట్ గవర్నర్ కీలక ఆదేశాలు జారీ చేశారు. సెక్రటేరియట్ నుంచి ఒక్క ఫైల్ కూడాబయటకు వెళ్లకుండా చూడాలన్నారు. ఈ మేరకు లెఫ్టినెంట్ గవర్నర్ ఆదేశాలతో జీఏడీ సెక్రటరీ ఉత్తర్వులు ఇచ్చారు. సెక్రటేరియట్ ను సీజ్ చేశారు. పలు రాష్ట్రాల్లో అధికారం చేతులు మారినపుడు ఫైళ్లు చోరీకి గురవుతూ ఉంటాయి.




## న్యాయ వ్యవస్థపై ప్రజలకు నమ్మకాన్ని పెంచాలి: సుప్రీంకోర్టు న్యాయమూర్తి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : శనివారం పలమనేరులో రూ.15.18 కోట్ల తో నూతనంగా నిర్మించిన నాలుగు కోర్టు భవనాలను మరియు జడ్జిల నివాస భవన సముదాయాన్నిసుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సరస వెంకట నారాయణ భట్, హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకుర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు న్యాయమూర్తి మాట్లాడుతూ చట్టాల ద్వారా ప్రజల ప్రాథమిక హక్కులను కాపాడుతూ న్యాయ వ్యవస్థ పై నమ్మకాన్ని పెంచాలన్నారు. మదనపల్లి వాసిగా జిల్లాతో, ఉమ్మడి చిత్తూరు లోని పలు న్యాయవాదులతో సత్సంబంధాలు కలిగి ఉన్నానన్నారు. గతంలో వృత్తి రీత్యా మదనపల్లి నుండి చిత్తూరు వెళ్లే సమయంలో పలమనేరు మీదు గా ప్రయాణం చేయవలసి ఉండేదన్నారు.ఆంధ్రప్రదేశ్, కేరళ హైకోర్ట్ లాంటి పలు న్యాయస్థానాలప్రా రంభోత్సవాల కార్యక్రమాలకు సుప్రీంకోర్టు కోర్టు జడ్జి హోదాలో హాజరు కావడం జరిగిందన్నారు. పలమనేరులో మెరుగైన మౌలిక సదుపాయాలతో న్యాయస్థాన భవనం నిర్మించారన్నారు. న్యాయవాదులలో నూతన ఉత్సాహాన్ని పెంపొందించడానికి, ప్రజలకు న్యాయ వ్యవస్థ పై నమ్మకం కలిగించడంలో భాగంగా స్వయంగా కార్యక్రమానికి హాజరు కావడం జరిగిందన్నారు. సమస్యలతో వచ్చే ప్రజలకు న్యాయం అందించి ప్రజలకు న్యాయ వ్యవస్థ పై నమ్మకం కలిగించాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గౌ.చిత్తూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఈ. భీమారావ్, తిరుపతి మూడవ అదనపు జిల్లా జడ్జి గురునాథ్, చిత్తూరు అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి ఎస్.పి.డి వెన్నెల, డి ఎల్ ఎస్ ఏ సెక్రటరీ భారతి, పలమనేరు సివిల్ జడ్జి ఆది నారాయణ, సివిల్ జడ్జి లిఖిత,స్పెషల్ మెజిస్ట్రేట్ రాధమ్మ,పలమనేరు ఆర్ డి ఓ భవానీ, ఏపీ బార్ కౌన్సిల్ చైర్మన్ నల్లారి ద్వారక నాథ రెడ్డి, పలమనేరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ లక్ష్మీపతి, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ విజయం చరిత్రాత్మకం

**● పీపుల్స్ ఫస్ట్ అనే నినాదం వర్కౌట్ అయ్యింది ● సరైన సమయంలో సరైన నాయకత్వం అవసరం ● మోడీ సరైన సమయంలో ప్రధానిగా ఉన్నారు**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఢిల్లీ ఎన్నికల్లో 27 ఏళ్ల తర్వాత బీజేపీ విజయం చరిత్రాత్మకమని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. పీపుల్స్ ఫస్ట్ అనే నినాదం అక్కడి ఎన్నికల్లో వర్కౌట్ అయ్యిందని, ఆ నినాదమే బీజేపీని గెలిపించిందని ముఖ్యమంత్రి చెప్పారు. ప్రధాని మోదీపై నమ్మకంతోనే దేశ రాజధానిలో బీజేపీ గెలిచిందని చంద్రబాబు తెలిపారు. ఢిల్లీలో వాయు కాలుష్యం పెద్ద సమస్యగా మారిందని, ఢిల్లీ నుంచి చాలామంది ఇతర ప్రాంతాలకు వెళ్లిపోతున్నారని ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. సంపద సృష్టిస్తేనే ఆదాయం పెరుగుతుందని, మౌలికవసతులు వస్తాయని అన్నారు. సుపరిపాలన ఇస్తే మంచి రాజకీయాలకు నాంది పలుకుతుందని చెప్పారు. 1991 తర్వాత దేశంలో ఆర్థిక సంస్కరణలు వచ్చాయని, వాటిని తెలుగుబిడ్డ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు తీసుకొచ్చారని తెలిపారు.

తెలుగు రాష్ట్రాల్లో 3 వేల డాలర్ల తలసరి ఆదాయం ఉందని, బిహార్‌లో అది ఇంకా 750 డాలర్లుగానే ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. టెక్నాలజీ సాయంతో మనం ముందుకెళ్లామని, మనకు ఐటీ, మౌలిక వసతులు గేమ్‌ఛేంజర్‌గా మారాయని సీఎం చెప్పుకొచ్చారు. సరైన సమయంలో సరైన నాయకత్వం చాలా కీలకమైన విషయమని, భారత్‌కు సరైన సమయంలో వచ్చిన సరైన నాయకుడు మోదీ అని చంద్రబాబు కొనియాడారు. స్థిరమైన పాలన, పాలసీలు, గ్రోత్.. గుజరాత్ అభివృద్ధికి కారణం అయ్యాయని, కొందరు నేతలు సంక్షేమం పేరుతో అవినీతికి పాల్పడుతున్నారని ఆయన మండిపడ్డారు. అలాంటి నేతల కారణంగా రాజకీయాల్లో కాలుష్యం పెరుగుతోందని చంద్రబాబు మండిపడ్డారు. ఆప్ పాలనలో ఢిల్లీలో ఎక్కడ చూసినా చెత్త పేరుకుపోయిందని, కొన్ని విధానాలతో అత్యంత కాలుష్య నగరంగా ఢిల్లీ మారిందని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీ పరిశుభ్రతను ఆప్ ప్రభుత్వం పట్టించుకోలేదని, లిక్కర్ స్కామ్‌లో చిక్కుకున్న ఎవ్వరూ బాగుపడలేదని అన్నారు. ఏపీ, ఢిల్లీలో ప్రజల ఆకాంక్షలను గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని, ఓటేసిన పాపానికి ప్రజల భవిష్యత్‌ను కాటేశారని ముఖ్యమంత్రి ధ్వజమెత్తారు. సంపద సృష్టించలేని, ప్రభుత్వానికి ఆదాయం పెంచలేని నేతలు ఎందుకంటూ చంద్రబాబు ప్రశ్నించారు. ఏపీలో జగన్ రుషికొండ ప్యాలెస్ కడితే.. ఢిల్లీలో కేజ్రీవాల్ శీష్‌మహల్ కట్టారని మండిపడ్డారు. ఏపీలో బటన్ నొక్కే వ్యక్తికి ప్రజలు విరామం ఇచ్చారని అన్నారు. అలాగే ఇప్పుడు ఢిల్లీ ప్రజలు తప్పు తెలుసుకుని కష్టాల నుంచి బయటపడ్డారని చంద్రబాబు చెప్పుకొచ్చారు.

## ప్రధానిపై విశ్వాసం మరోసారి రుజువైంది



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఢిల్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ విజయం సాధించడం ద్వారా ప్రధాని మోడీపై విశ్వాసం మరోసారి రుజువైందని జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. బీజేపీ విజయంపై స్పందిస్తూ.. 2047నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ నిలిచేలా మోడీ పాలన సాగిస్తున్నారు. ఈ లక్ష్యాన్ని అందుకోవడంలో ఢిల్లీ పాత్ర అత్యంత కీలకం. డబుల్ ఇంజిన్ సర్కార్ ద్వారా ఢిల్లీలో సమ్మిళిత అభివృద్ధి సాధ్యపడుతుంది. అమితా రాజకీయ అనుభవం, చాతుర్యం సత్ఫలితాలు ఇచ్చాయి అని అన్నారు.

## మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల సన్నద్ధతపై మంత్రి ఆరా



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : శ్రీశైలంలో అత్యంత వైభవంగా నిర్వహించే మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల కోసం విచ్చేసే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆలయ అధికారులను ఆదేశించారు. నేడు సచివాలయంలోని ఆర్ బీ శాఖా మంత్రి కార్యాలయంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని శ్రీశైలం దేవస్థానం ఈవో ఎం. శ్రీనివాసరావు, ఆలయ పండితులు మర్యాదపూర్వకంగా కలిసి, శ్రీశైలంలో నిర్వహించే బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడం జరిగింది. మహాశివరాత్రిని పురస్కరించుకుని శ్రీశైలంలో నిర్వహించనున్న బ్రహ్మోత్సవాల సన్నద్దతపై ఈ నెల 10 వ తేదీన శ్రీశైలం ఆలయ కమాండ్ కంట్రోల్ సెంటర్ నందు మంత్రుల కమిటీ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం జరగనుంది.. ఈ నేపథ్యంలో బ్రహ్మోత్సవాలకు జరుగుతున్న ఏర్పాట్లు, భక్తుల సౌకర్యార్థం తీసుకుంటున్న జాగ్రత్తలు, భద్రతా చర్యలపై ఆలయ ఈవోని మంత్రి వివరాలు అడిగి తెలుసుకున్నారు.. ఈ సందర్భంగా మంత్రికి శ్రీశైల మల్లిఖార్జున స్వామి భ్రమరాంబ అమ్మవార్ల ప్రతిమను, ఆలయ డైరీ, క్యాలండర్ ను ఈవో అందజేయడం జరిగింది.. మంత్రికి స్వామి వార్ల తీర్థ ప్రసాదాలు అందజేసి, ఆలయ పండితులు వేదాశీర్వచరం అందజేయడం జరిగింది.

# ఆప్‌ను ప్రజలు తిప్పికొట్టారు-కేంద్ర మంత్రి పెమ్మసాని

**● ప్రజల్లో స్పష్టమైన మార్పును చూశాం ● ముందు బీజేపీ గెలుపు అంచనా వేశాం ● ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని ఆప్ వినియోగించుకోలేదు**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సీఎం చంద్రబాబు, తాను ఢిల్లీ ఎన్నికల్లో ప్రచారం చేసిన చోట బీజేపీ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలిచారని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. ప్రజల్లో స్పష్టమైన మార్పు తాము ప్రచారం చేసినప్పుడే కనిపించిందని అన్నారు. ఢిల్లీ ప్రజలు కేజ్రీవాల్‌పై పెట్టుకున్న నమ్మకాన్ని, విశ్వాసాన్ని నిలబెట్టుకోలేదని ఆయన అన్నారు. ఏబీఎన్‌తో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడారు. సంక్షేమం, తాయిలాలతో ప్రజలను మభ్యపెట్టాలని కేజ్రీవాల్ చూశారని విమర్శించారు. ప్రజల్లో స్పష్టమైన మార్పు తాము ప్రచారం చేసినప్పుడే కనిపించిందని అన్నారు. ఢిల్లీలో వెహికల్ పొల్యూషన్‌తో పాటు పొలిటికల్ పొల్యూషన్ ఉందని అన్నారు. బీజేపీ గెలుపుతో పొలిటికల్, వెహికల్ పొల్యూషన్ పోతాయని చెప్పారు. సీఎం చంద్రబాబు, తాను ఢిల్లీ ఎన్నికల్లో ప్రచారం చేసిన చోట బీజేపీ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలిచారని గుర్తుచేశారు. ఎన్నికల్లో ఓడిపోయిన వారు ఏం మాట్లాడాలనేది ముందుగానే నిర్ణయించుకుంటారని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చెప్పారు. ల్లీ ప్రజలు డబుల్ ఇంజన్ సర్కార్‌ను కోరుకున్నారని చెప్పుకొచ్చారు. రాహుల్ గాంధీ మాటలు ప్రజలు విశ్వసించడం లేదన్నారు. ఢిల్లీ ప్రజలు మార్పు కోరుకున్నారని అన్నారు. కేజ్రీవాల్ ఢిల్లీ ప్రజలకు తాగునీరు, సరైన రోడ్లు కూడా ఇవ్వలేకపోయారని మండిపడ్డారు. కేజ్రీవాల్ మంచి చేస్తారని రెండుసార్లు గెలిపిస్తే అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్నారని చెప్పారు. నీతి నిజాయితీతో రాజకీయం చేస్తానని గెలిచిన కేజ్రీవాల్ ఆ విధంగా చేయలేకపోయారని .. అందుకే ప్రజలు ఆప్‌ను ఘోరంగా ఓడించారని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు.

## ఢిల్లీలో అవినీతి పాలనకు చరమగీతం

### మాజీ ఎంపీ జీవీఎల్ హాట్ కామెంట్స్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఢిల్లీలో అవినీతి పాలనకు ప్రజలు చరమగీతం పాడారని మాజీ ఎంపీ జీవీఎల్ అన్నారు. మరోసారి మోదీ నాయకత్వానికి ఢిల్లీ ఓటర్లు జైకొట్టారని జీవీఎల్ చెప్పారు. అంచనాలకు తగ్గట్లుగానే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఆధిక్యతను సాధించిందన్నారు. ఖచ్చితంగా 46 సీట్లకు తగ్గకుండా గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీకి ఇది చారిత్రాత్మక విజయమని తెలిపారు. ఆప్‌ను చిత్తుగా ఓడించడం గొప్ప ఆనందం ఇచ్చిందని తెలిపారు. గత ఎన్నికల తీర్పునకు భిన్నంగా డబుల్ ఇంజన్ సర్కార్‌కు ఢిల్లీ ప్రజలు తీర్పు ఇచ్చారని అన్నారు. మరోసారి మోదీ నాయకత్వానికి ఢిల్లీ ఓటర్లు జైకొట్టారని జీవీఎల్ తెలిపారు. ఆప్ వాగ్దానాలను ప్రజలు విశ్వసించలేదని అన్నారు. అవినీతి పాలనకు ప్రజలు చరమగీతం పాడారన్నారు. ఆప్ నేతలు అధికార దుర్వినియోగం చేశారని విమర్శించారు. సామాన్యుడిని అని చెప్పుకునే కేజ్రీవాల్ ఆడంబరాలకు పోయి శీష్ మహల్ కట్టుకున్నారని మండిపడ్డారు. పోటీ చేసిన స్థానంలో గెలుపుకోసం ఆరాటపడే స్థాయికి కేజ్రీవాల్ దిగజారిపోయారని విమర్శించారు. ఢిల్లీ ప్రజలు ఆప్‌కు చెంపపెట్టులాంటి తీర్పు ఇచ్చారని అన్నారు. ఢిల్లీలో బీజేపీ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని మాటిచ్చారు. మోదీ అంటేనే విశ్వాసం, ఇచ్చిన హామీలను అమలు చేస్తామని చెప్పారు. ప్రజలకు మేలు చేసేలా తమ పాలన కొనసాగుతుందని జీవీఎల్ పేర్కొన్నారు.

# అనర్హుల ఇళ్ల పట్టాలు రద్దు : కూటమి ప్రభుత్వం సంచలన నిర్ణయం




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సీఎం చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. వైసీపీ హయాంలో అందించిన ఇళ్ల స్థలాల వ్యవహారంపై సర్కారు ఫోకస్ పెట్టింది. అప్పట్లో అనర్హులు ఇళ్ల పట్టాలు పొందారని కూటమి ప్రభుత్వం ఆరోపిస్తుంది. అనర్హులను గుర్తించాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. అనర్హులు అని తేలితే వారి ఇళ్ల పట్టాలను ప్రభుత్వం రద్దు చేయనుంది. ఈ మేరకు ఏపీ భూ పరిపాలన ప్రధాన కమిషనర్ జయలక్ష్మి ఆదేశాలు ఇచ్చారు. 15 రోజుల్లోనే ఈ పని పూర్తి చేయాలని ఆదేశించింది. అయితే ఇళ్ల పట్టాల రద్దుకి ప్రభుత్వం ఎక్కువ గడువు ఇవ్వకపోవడం సర్వత్రా చర్చనీయాంశంగా మారుతోంది. ఈ తరుణంలోనే ఇళ్ల పట్టాలు పొందేందుకు తమకు అన్ని అర్హతలూ ఉన్నాయని లబ్ధిదారులు నిరూపించుకోవాల్సిన పరిస్థితులు నెలకున్నాయి. అందుకు సంబంధించి చూపాల్సిన అర్హత పత్రాలు, ఐడీలు, ధృవీకరణ పత్రాలను కలెక్టర్లకు చూపించాలని అధికారులు చెబుతున్నారు. లేకుంటే ఇళ్ల పట్టాలు రద్దవుతాయని హెచ్చరిస్తున్నారు.

లబ్ధిదారులకు నియమాలు : అర్హులకు తెల్ల రేషన్ కార్డు ఉండాలి. ఇళ్ల పట్టాలు పొందిన వారికి అంతకుముందే ఇల్లు లేదా స్థలం ఉండకూడదు ఇన్‌కం టాక్స్ చెల్లిస్తూ ఉంటే ఇంటి పట్టా రద్దు చేస్తారు కారు లాంటి నాలుగు చక్రాల వాహనం ఇళ్ల స్థలం రద్దు చేస్తారు కుటుంబంలో ఒకరి కంటే ఎక్కువ మందికి పట్టాలు ఉన్నా.. ఒకరికి మాత్రమే ఉంచి, మిగతా వారికి రద్దు చేస్తారు. వైఎస్ జగన్కి మంత్రి గుమ్మడి సంధ్యారాణి మాస్ వార్నింగ్.. ప్రభుత్వం ఇచ్చిన స్థలాన్ని అమ్మితే, వారికీ రద్దు చేస్తారు. అమ్మిన స్థలాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకుంటుంది. ఈ ప్రశ్నలతో కూడిన ప్రశ్నావళిని ప్రభుత్వం రెడీ చేసింది. దీని ఆధారంగా అధికారులు లబ్ధిదారులను పరిశీలించనున్నారు. లబ్దిదారులు ఇచ్చే వివరాల్ని ఆన్‌లైన్‌లో నమోదు చేసి.. ఆ తర్వాత పట్టాలు రద్దు చేసి నోటీసులు అందజేయనున్నారు. వైసీపీ పాలనలో కొంతమంది అర్హత లేకపోయినా ఇళ్ల పట్టాలు పొందారని.. కొన్ని ఇళ్లల్లో ఇద్దరు లేదా ముగ్గురికి కూడా ఇళ్ల పట్టాలు ఉన్నాయని ఫైర్ అవుతున్నారు. అలానే చాలా మంది పట్టాలు పొంది.. ఆ స్థలాల్ని ఇతరులకు అమ్మేశారని కూడా విమర్శలు చేస్తున్నారు. అలానే ఇళ్ల పట్టాలు పొందిన వారిలో చాలా మంది రిజిస్ట్రేషన్ కూడా చేయించుకోలేదని చెబుతున్నారు. దీంతో ఈ వ్యవహారం ఇప్పుడు ఏపీలో కలకలంగా మారింది.

## కార్యదర్శుల సమావేశానికి పటిష్ట ఏర్పాట్లు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఈ నెల 11 వ తేదీ మంగళవారం రాష్ట్ర సచివాలయంలో జరుగునున్న కార్యదర్శుల సమావేశానికి పటిష్టమైన ఏర్పాట్లను చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి (పొలిటికల్) ముఖేష్ కుమార్ మీనా అధికారులను ఆదేశించారు. ఈ సమావేశ నిర్వహణకు రాష్ట్ర సచివాలయంలో చేస్తున్న ఏర్పాట్లను శనివారం ఆయన పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు అన్ని శాఖలకు చెందిన మంత్రులు ఈ సమావేశానికి హాజరవుతున్న నేపథ్యంలో ఏర్పాట్లలో ఎటు వంటి లోపాలకు తావులేకుండా తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆయన సూచించారు. ముఖ్యంగా ప్రొటోకాల్ ప్రకారం అందరికీ సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, ఆయా శాఖల మంత్రులకు అందుబాటులో సంబందిత కార్యదర్శులు ఉండే విధంగా సీటింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. అన్ని శాఖలకు చెందిన కార్యదర్శులు వారి శాఖలకు చెందిన ప్రగతి నివేదికలతో పాటు భవిష్యత్ ప్రణాళికలను పవర్ పాయింట్ ప్రెజంటేషన్ ద్వారా ఈ సమావేశంలో వివరించే అవకాశం ఉన్నందున సమావేశ మందిరంలోని అన్ని టీవిలు, మైక్ లు చక్కగా పనిచేసేలా చూడాలన్నారు. సమావేశ మందిరంలో ఎటు వంటి విద్యుత్ అంతరాయం లేకుండా తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశానికి హాజరయ్యే ప్రముఖులు అందరికీ స్వాగతం పలికేలా ఫ్లెక్స్ బ్యానర్లు, సమావేశం వివరాలను తెలిపే బ్యాక్ డ్రాప్ లను కూడా ఏర్పాటు చేయాలన్నారు. అదే విధంగా సమావేశం జరిగే మందిరాన్ని రకారకాల పూల కుండీలతో అందంగా అలంకరించాలన్నారు. సమావేశానికి సహాజరయ్యే ప్రముఖులు అందరికీ ఎక్కడ ఏ విధంగా భోజనాల ఏర్పాట్లు చేయాలి, సమావేశం జరిగే సమయంలో కాఫీ, టీ, స్నాక్స్ ను ఏ విధంగా పంపిణీ చేయాలనే అంశాలపై అధికారులకు ఆయన స్పష్టమైన సూచనలు చేశారు.

## ఢిల్లీలో బిజెపి గెలుపుతో అంబరాన్ని తాకిన సంబరాలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఢిల్లీలో బిజెపి గెలువు తో బిజెపి రాష్ట్ర కార్యాలయం లో సంబరాలు అంబరాన్ని తాకేలా విజయోత్సవాలు నిర్వహించారు. కౌంటింగ్ లో బిజెపి తొలి నుంచీ బిజెపి మెజారిటీ సాధిస్తూ ఉండడంతో బిజెపి నేతలు బిజెపి రాష్ట్ర కార్యాలయం చేరుకుని బిగ్ స్క్రీన్ ఏర్పాటు చేసి గెలువు ఆస్వాదించారు. ఈసందర్భంగా భారీ ఎత్తున బాణసంచా కాలుస్తూ ర్యాలీ నిర్వహించారు. ఆప్ ముసుగులో ఉన్న వామ పక్ష భావజాలం పై గెలువు గా బిజెపి స్పష్టం చేసింది కాంగ్రెస్ కు గుండు సున్నా మిగిలిందని బిజెపి పేర్కొంది. ఢిల్లీ గడ్డ బిజెపి అడ్డా అంటూ బిజెపి శ్రేణులు నినాదాలు చేశారు. అవినీతి లో కూరుకు పోయిన ఆప్ కు ఢిల్లీ ప్రజలు తగిన శాస్తి చేశారని పేర్కొంది. ఢిల్లీ ప్రజలు మనసు ను నరేంద్ర మోడీ దోచారని బిజెపి నేతలు పేర్కొన్నారు. బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్రాశివన్నారాయణ, మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బాజీ, ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షుడు అడ్డూరి శ్రీ రాం తదితరులు మీడియా తో మాట్లాడారు.

# మాజీ మంత్రి రజని మాస్ వార్నింగ్


**● టీడీపీ మాజీ మంత్రి పుల్లారావుపై నిప్పులు చెరిగిన రజనీ ● మా జోలికి వస్తే.. వదిలేది లేదంటూ హెచ్చరిక ● పుల్లారావు అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారు**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వైసీపీ మాజీ మంత్రి టీడీపీ మాజీ మంత్రికి మాస్ వార్నింగ్ ఇచ్చారు. చిలకలూరి పేటలో కొద్ది రోజు లుగా రాజకీయం ఆసక్తి కరంగా మారుతోంది. తన కుటుంబం లక్ష్యంగా పుల్లారావు రాజకీయ వేధిం పులకు పాల్పడుతున్నారని విడదల రజనీ ఆరోపిస్తున్నారు. తనది పురుషోత్తపట్నం అని గుర్తు పెట్టుకోవాలని.. వదిలేది లేదని రజనీ వార్నింగ్ ఇచ్చారు. పుల్లారావు అక్రమాలు చేస్తున్నారని.. ఎక్కువ కాలం ఇవి కొనసాగించలేరని చెప్పుకొచ్చారు. తన పార్టీ.. తన కుటుంబం జోలికి వస్తే వదిల నని రజనీ హెచ్చరించారు. రజనీ వార్నింగ్ వైసీపీ వర్సస్ టీడీపీ రాజకీయం ఉత్కంఠగా మారుతోంది. చిలకలూరి పేటలో ప్రస్తుత ఎమ్మెల్యే, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పైన వైసీపీ మాజీ మంత్రి విడదల రజనీ తీవ్ర వ్యాఖ్యలు చేసారు. మాస్ వార్నింగ్ ఇచ్చారు. తన ఏడేళ్ల రాజకీయంతోనే 25 ఏళ్ల పుల్లారావు రాజకీయం తల దించుకునేలా చేసానని చెప్పుకొచ్చారు. తనది పురుషోత్తపట్నం అని గుర్తు చేసిన రజనీ.. పుల్లా రావు ఇదే రకంగా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకోనని స్పష్టం చేసారు. తాను అయిదేళ్లు చిలకలూరి పేట కు ఎమ్మెల్యేగా.. మంత్రిగా పని చేసానని చెప్పుకొచ్చారు. తానెప్పుడూ ఇలాంటి అరాచక పాలన ప్రోత్సహించలేదన్నారు. అవినీతి – అక్రమాలు తన కుటుంబ సభ్యులతో పాటుగా వైసీపీ కేడర్ పైన అక్రమ కేసులు పెట్టి.. భయపెట్టాలని చూస్తు న్నారని రజనీ మండిపడ్డారు. ఎవరిని వదిలిపెట్టమని..అందరి సంగతి తెలుస్తామని వార్నింగ్ ఇచ్చారు. అక్రమ కేసులకు భయపడమని.. ప్రతీ కేసు బలంగా ఎదుర్కొంటామని రజనీ చెప్పారు. నియోజకవర్గంలో ఇక తాను మరింత బలంగా పని చేస్తానని ప్రకటించారు. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో రైతులకు గిట్టుబాటు ధరలు లేవని విమర్శించారు. వ్యాపారుల నుంచి అక్రమ వసూళ్ల కోసం వేధిస్తున్నారని ఆరోపించారు. టీడీపీ టాక్స్ లో వ్యాపారులు ఇబ్బంది పడుతున్నారని రజనీ పేర్కొన్నారు. వైసీపీ శ్రేణులను హింసించాలనే లక్ష్యంతో వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. ముదురుతున్న పోరు టీడీపీ నేతలు జేబులు నింపుకోవటానికి అక్రమ సంపాదన కోసం దోపిడి చేస్తున్నారని రజనీ మంది పడ్డారు. తాజాగా జగన్ తిరిగి చిలకలూరిపేట బాధ్యతలను రజనీకి అప్పగించారు.


# భూముల క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకోండి

**● రెవిన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, సిసిఎల్ఎ ఛీఫ్ కమిషనర్ జి.జయ లక్ష్మి ● మీసేవ, గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా దరఖాస్తుల స్వీకరణకు రంగం సిద్ధం ● వేగంగా, ప్రామాణికమైన విధానాన్ని అందుబాటులోకి తెచ్చిన రెవిన్యూ యంత్రాంగం**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల క్రమబద్దీకరణకు సంబంధించి మరో కీలక ముందడుగు పడింది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఎంతోమంది నిరు పేదలకు లబ్ధి చేకూరనుంది. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఈజీగా క్రమబద్ధీకరణ చేసుకునేందుకు అవకాశం దక్కింది. ఈ పథకానికి సంబంధించి మీ సేవ కేంద్రాలు, గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా దరఖాస్తు చేసుకునే విధానాన్ని అందుబాటులోకి తీసుకువచ్చినట్లు రెవిన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, సిసిఎల్ఎ ఛీఫ్ కమీషనర్ జి.జయ లక్ష్మి తెలిపారు. జిఓ నెంబర్ 30ని అనుసరించి ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం 2025 పేరిట భూముల క్రమబద్ధీకరణ చేపడతామని, ఈ సంవత్సరం డిసెంబరు 31 వరకు గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తులు స్వీకరిస్తారన్నారు. క్రమబద్ధీకరణ పట్టాలను మహిళల పేరిట మాత్రమే జారీ చేస్తామన్నారు. క్రమబద్ధీకరణకు మేరకు లబ్ధిదారులకు పట్టా, కన్వేయన్స్ డీడ్ అందజేసిన రెండేళ్ల తర్వాత యాజమాన్య హక్కులు జారీ చేస్తామని ఛీఫ్ కమీషనర్ వివరించారు. తమ పూర్తి వివరాలను నిర్ధశించిన ధృవీకరణ పత్రాలతో మీసేవ ద్వారా అప్‌లోడ్ చేయవలసి ఉంటుందన్నారు. 2019 అక్టోబరు 15ను ప్రామాణిక తేదీగా తీసుకుని ఆతేదీ కంటే ముందు ఆక్రమణలలో ఉన్న భూములను నిబంధనలు అనుసరించి క్రమబద్ధీకరిస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయిడు ఆదేశాల మేరకు సిసిఎల్ఎ అధికారులు అత్యంత వేగంగా, ప్రామాణిక మైన దరఖాస్తు విధానాన్ని మీసేవ ద్వారా అందుబాటులోకి తీసుకు వచ్చారు. 150 గజాల వరకు ఉచితంగా క్రమబద్ధీకరణ చేస్తామని, రిజిస్ట్రేషన్ ఫీజు సైతం చెల్లించక్కర్లేదని తెలిపారు. దారిద్రరేఖకు దిగువను ఉండి 151 నుండి 300 గజాల లోపు అక్రమణలకు బేసిక్ ధరలో 15 శాతం, రిజిస్ట్రేషన్ ఫీజులో 50 శాతం చెల్లించాలి. దారిద్రరేఖకు ఎగువన ఉన్న వారు పూర్తి రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలి. 300 నుండి 450 గజాల పరిధిలో బిపిఎల్ కుటుంబాల వారు వందశాతం బేసిక్ ధర, 50 శాతం రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలి. ఇదే విభాగంలో దారిద్రరేఖకు ఎగువన ఉన్న వారు 200శాతం బేసిక్ ధర, పూర్తి రిజిస్ట్రేషన్ ఫీజు కట్టవలసి ఉంటుంది. 450 గజాలకు మించిన అక్రమ ణలో ఎవరు ఉన్నప్పటికీ బేసిక్ ధరకు ఐదు రెట్లు, వందశాతం రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి క్రమబద్దీక రించుకోవలసి ఉంటుంది. అందుకు సిద్దంగా లేకుండా ప్రభుత్వం స్వాధీనం చేసుకుం టుంది. లే అవుట్ స్థలాలు, కాలు వలు, నదీ ప్రవాహ గట్లు, మాస్టర్ ప్లాన్, జోనల్ ప్లాన్‌లో నిర్దేశిత స్థలాలు, జలవనరులకు సంబంధించిన స్థలాల్లో క్రమబద్దీకరణ చేయబోరన్నారు. లబ్ధిదారులు, కుటుంబ సభ్యులు ఐటీ చెల్లింపుదారై ఉండకూడదని, నాలుగు చక్రాలు వాహనం ఉండకూడదని జయలక్ష్మి స్పష్టం చేసారు. గరిష్ఠంగా గ్రామాల్లో నెలకు రూ. 10,000, పట్టణాల్లో నెలకు రూ.14,000 ఆదాయం ఉన్నవారు దీనికి అర్హులుగా నిర్ణయించగా, నెలకు రూ.300లోపు విద్యుత్తు ఛార్జీల చెల్లింపు ఉండాలన్నారు. మెట్ట, మాగాణి కింద కలిపి 10 ఎకరాలకు మించకూడదు. ఆర్‌సీసీ రూఫ్/ఆస్‌బెస్టాస్ రూఫ్‌తో ఇటుక గోడలతో నిర్మాణాన్ని పరిగణన లోకి తీసుకుంటామని జయలక్ష్మి వివరించారు. ఆస్తిపన్ను చెల్లింపు, విద్యుత్తు బిల్లు, వాటర్ బిల్లులను పరిగణనలోకి తీసుకుంటామన్నారు. ఇప్పటికే స్వీకరించి, పెండింగులో ఉన్న దరఖాస్తులనూ పరిగణనలోకి తీసుకుంటామని, రాష్ట్రవ్యాప్తంగా తహసీల్దార్ల పర్యవేక్షణలో గ్రామ,వార్డు సచివాలయ సిబ్బంది ఆక్రమణలు జరిగిన ప్రాంతాలు పరిశీస్తారన్నారు. అనంతరం అర్హత కలిగిన లబ్ధిదారుల జాబితాను గ్రామ,వార్డు కార్యాలయాల్లో ప్రదర్శిస్తారని, అభ్యంతరాలు స్వీకరించి తహసీల్దార్లు తుది జాబితాను సబ్‌కలెక్టర్, ఆర్‌డీఓకు పంపిస్తారన్నారు. సబ్ డివిజన్ లెవెల్ అప్రూవల్ కమిటీ ప్రకటించిన అర్హుల జాబితాపై అభ్యంతరాలు ఉంటే జాయింట్ కలెక్టర్‌కు 30 రోజుల్లోగా అప్పీలు చేసుకోవచ్చున్నారు. అర్హుల జాబితా ఖరారైన తర్వాత ఆ వివరాలను తహసీల్దార్లు ఆ ప్రాంత సబ్-రిజిస్ట్రార్లు, జిల్లా రిజిస్ట్రార్లకు పంపుతారని, చివరి నిమిషం వరకు వేచి చూడకుండా అర్హులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని జయలక్ష్మి కోరారు.

## ఏపీలో క్లినికల్ సైకాలజీ కోర్సుల ప్రారంభం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా క్లినికల్ సైకాలజీ కోర్సుల్ని ప్రారంభించ నున్నామని ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. వైద్య రంగానికి ఎంతో ముఖ్యమైన ఈ కోర్సులు రాష్ట్రంలో ఇప్పటి వరకు ప్రవేశ పెట్టకపోవడం దురదృష్టమన్నారు. మానసిక సమస్యలతో బాధపడుతున్న వారికి వ్యాధి నిర్ధారణ మరియు చికిత్స అందించడంలో క్లినికల్ సైకాలజిస్టులు కీలక పాత్ర వహిస్తారని, దీంతోపాటు అన్ని రకాల రోగులు వ్యాధుల నుంచి పూర్తిగా కోలుకోవడం (రిహాబిలిటేషన్)లో కూడా ప్రధాన భూమిక వహిస్తారని తెలిపారు. కానీ మన రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో క్లినికల్ సైకాలజిస్టులు దాదాపూ లేని పరిస్థితి నెలకొందన్నారు.. దీనికి కారణం రాష్ట్రంలోనే కాక దాదాపు అన్ని చోట్లా క్లినికల్ సైకాలజీ కోర్సులు నిర్వహించక పోవడమే. క్రమేపీ పెరుగుతున్న మానసిక సమస్యలు, క్లినికల్ సైకాలజిస్టుల లోటును దృష్టిలో పెట్టుకుని అతి త్వరలో రెండేళ్ల వ్యవధితో కూడిన ఎం.ఫిల్ మరియు ఒక ఏడాదిపాటు సాగే ప్రొఫెషనల్ డిప్లొమా ఇన్ క్లినికల్ సైకాలజీ కోర్సుని ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటున్నాం. ఈ రెండు కోర్సుల్ని వీలైనం త్వరగా ప్రారంభించేందుకు వీలుగా మార్గదర్శకాల్ని తయారు చేయాలని అధికారుల్ని ఆదేశించాను. క్లినికల్ సైకాలజీ విద్యను నియంత్రించే రిహాబిలిటేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా తో సంప్రదింపులు చేసి ఎంతో ఉపయోగకరమైన ఈ కోర్సుల్ని రాష్ట్రంలో త్వరలో ప్రారంభిస్తామని తెలియజేయడానికి సంతోషిస్తున్నానని తెలిపారు.


# ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మిగిలింది గాడిద గుడ్డే

● మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు

తెలంగాణ బ్యూరో|ప్రతినిధిః ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఘోరంగా ఓడిపోయింది. ఈ ఎన్నికల్లో ఆప్ కి చెందిన సీనియర్ నేతలు అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా, సత్యేంద్రజైన్, సోమనాథ్ భారతి వంటి హేమా హేమీలు బీజేపీ అభ్యర్థుల చేతిలో చిత్తుగా ఓడిపోయారు. ఇక, కాంగ్రెస్ సంగతి సరే సరి. పోస్టల్ బ్యాలెట్ లోనే నోటాతో పోటీ పడుతూ ఓట్లు రాబట్టింది కాంగ్రెస్. ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఒక్క స్థానంలో కూడా కనీస పోటీ కూడా ఇవ్వలేకపోయింది. అయితే, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీష్ రావు స్పందించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గాడిద గుడ్డు మిగిలిందని సెటైర్లు వేశారు. ఇక, మొన్న హర్యానా, నిన్న మహారాష్ట్ర, నేడు ఢిల్లీలో ఘోర పరాజయం చెందడంలో రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి గార్ల పాత్ర అమోఘం అని హరీష్ రావు చలోక్తులు విసిరారు. ఇక్కడ హామీలు అమలు చేయకుండా, ఇతర రాష్ట్రాల్లో ప్రచారం చేసుకున్నంత మాత్రాన మీకు ఓట్లు పడతాయా? మీ గ్యారెంటీల నిజస్వరూపం దేశవ్యాప్తంగా బట్టబయలైంది. ఢిల్లీ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ఆగమాగం చేసిన కులగణన మీకు బెడిసికొట్టింది. ఇప్పటికైనా తప్పులు ఒప్పుకొని, ప్రజలకు క్షమాపణ చెప్పి కులగణను మళ్ళీ నిర్వహించండి.

అన్ని కులాలకు సమన్యాయం జరిగేలా చూడండి. ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేసి అప్పుడు ఇతర రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచారం చేసుకోండి రేవంత్ రెడ్డి గారూ.. లేదంటే మీరు ఎక్కడ అడుగుపెట్టినా ఇవే ఫలితాలు పునరావృతం అవుతాయి. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాల్లోనూ మీకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారు అని హరీశ్ రావు అన్నారు.



# బీఆర్ఎస్ పార్టీ భస్మాసుర హస్తమే

● ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ పరాజయానికి కారణం ఆ పార్టీయే ● ఎమ్మెల్సీ కవిత, కేజ్రీవాల్‌ల లిక్కర్ స్కాం ఆమ్ ఆద్మీ పార్టీని ఢిల్లీ ప్రజలకు దూరం చేసింది ● ఢిల్లీ అసెంబ్లీ ఫలితాలపై రాహుల్ గాంధీపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు అహంకారపూరితమైనవి ● కాంగ్రెస్ పార్టీ పరమోన్నత లక్ష్యం ప్రజా సంక్షేమమే : మంత్రి కొండా సురేఖ



తెలంగాణ, బ్యూరో|ప్రతినిధి: బీఆర్ఎస్ పార్టీ భస్మాసుర హస్తం ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీని నిండా ముంచిందని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల పై మంత్రి కొండా సురేఖ స్పందించారు. మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కవితతో కేజ్రీవాల్ లిక్కర్ వ్యాపారం ఆమ్ ఆద్మీ పార్టీని ప్రజలకు దూరం చేసిందని మంత్రి సురేఖ పేర్కొన్నారు. ఫలితంగానే అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ చతికిలపడిందని తెలిపారు. రాష్ట్రాన్ని అగాథంలోకి నెట్టిన బిఆర్ఎస్ పార్టీ, ఆ పార్టీ నాయకులు దేశంలోని మిగతా పార్టీలను భ్రష్టు పట్టిస్తూ బిజెపిని నిలబెడుతున్నారని ప్రజలు అనుమానిస్తున్నారని మంత్రి తెలిపారు. లిక్కర్ స్కాంతో ఆప్ ప్రభుత్వం, కేజ్రీవాల్ పై వ్యతిరేకతే ఆప్ పరాజయానికి దారితీసిందన్న ప్రముఖ సామాజిక కార్యకర్త అన్నా హజారే వ్యాఖ్యల్ని మంత్రి సురేఖ గుర్తు చేశారు.

ఆమ్ ఆద్మీ పార్టీ కాంగ్రెస్ పార్టీతో కలిసి నడిస్తే అసెంబ్లీ ఎన్నికల ఫలితం మరోలా వుండేదని మంత్రి సురేఖ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్, ఆప్ విడివిడిగా పోటీ చేయడం వల్ల బిజెపి పార్టీకి మేలు జరిగిందని అన్నారు. కేజ్రీవాల్ వ్యూహాత్మక తప్పిదాలే బిజెపికి కలిసి వచ్చాయని మంత్రి సురేఖ తేల్చి చెప్పారు. ఈ ఫలితాలన్నింటికి కేజ్రీవాల్ స్వయంకృపారాదమే కారణమని పేర్కొన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల పై రాహుల్ గాంధీని ఉద్దేశిస్తూ కెటిఆర్ చేసిన వ్యాఖ్యలు అహంకారపూరితమైనవని మంత్రి సురేఖ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అహంకారమే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఓటమికి, పార్లమెంటు ఎన్నికల్లో సున్నా సీట్లకు పరిమితమవడానికి కారణమైందని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. పోరాటానికి ప్రత్యామ్నాయ పదమే కాంగ్రెస్ పార్టీ అని మంత్రి సురేఖ అన్నారు. గెలుపోటములు కాంగ్రెస్ పార్టీకి కొత్త కాదని, అధికార పక్షమైన, ప్రతిపక్షమైన నిత్యం ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ పోరాట పంథాను వీడదని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడానికి కూడా భయపడే బిఆర్ఎస్ పార్టీ గెలుపోటములు గురించి మాట్లాడటం విడ్డూరంగా వున్నదని మంత్రి అన్నారు. ప్రజల ఆదరణతో కాంగ్రెస్ పార్టీ పునర్వైభవం సాధిస్తుందని మంత్రి సురేఖ ధీమా వ్యక్తం చేశారు.

## ఢిల్లీ ఎన్నికల ఫలితాలు
# రేవంత్ రెడ్డికి గుణపాఠం

● బీజేపీ ఎంపీ రఘునందన్ రావు



తెలంగాణ బ్యూరో|ప్రతినిధిః ఢిల్లీ ఎన్నికల ఫలితాలు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గుణపాఠమని మెదక్ ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. ఏబీఎన్‌తో రఘునందన్ రావు మాట్లాడారు. మాజీ మంత్రి కేటీఆర్‌కు దమ్ము ఉంటే 76 అసెంబ్లీ 12 పార్లమెంట్‌ల పరిధిలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎందుకు పోటీ చేయడం లేదో చెప్పాలని అన్నారు. ఢిల్లీ ఎన్నికలకు కేటీఆర్‌కు ఏం సంబంధమని ప్రశ్నించారు. కేటీఆర్‌కు కాంగ్రెస్ మీద అంత ప్రేముంటే బీఆర్ఎస్‌ను కాంగ్రెస్ పార్టీలో మెర్జ్ చేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో బీజేపీ సత్తా ఏంటో తెలుస్తోందని అన్నారు. మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో పోటీ చేసే మొహం లేని వాళ్లు మాట్లాడితే తాము స్పందించాల్సిన అవసరం లేదని అన్నారు. కేటీఆర్ గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత బెటర్ అని చెప్పారు. ఢిల్లీ ఎన్నికల్లో రాహుల్ గాంధీకి గాడిదగుడ్డు వచ్చిందని ఎద్దేవా చేశారు. లోకల్ బాడి ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఢిల్లీ ఫలితాలే పునరావృతం అవుతాయని మెదక్ ఎంపీ రఘునందన్ రావు పేర్కొన్నారు.

**అవినీతి సామ్రాజ్యం హస్తినలో కూలింది: ఎంపీ డీకే అరుణ...**

ఢిల్లీ ఎన్నికల ఫలితాలు తెలంగాణ రాజకీయాలను ప్రభావితం చేయబోతున్నాయని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ తెలిపారు. 27 ఏళ్ల తర్వాత అవినీతి సామ్రాజ్యం హస్తినలో కూలిందని అన్నారు. మార్పు కోసమే ఢిల్లీ ప్రజలు బీజేపీని ఆదరించారని ఉద్ఘాటించారు. తాను ఢిల్లీలో పలు ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నానని తెలిపారు. దేశ రాజధానిలో మంచినీళ్లు దొరికే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ బీజేపీ అధ్యక్ష రేసులో తాను ఉండొచ్చని.. అది హై కమండ్ నిర్ణయమని చెప్పారు. రేవంత్ రెడ్డికి లోకల్ బాడి ఎన్నికల భయం పట్టుకుందని విమర్శించారు. అందుకే ముందు జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు తర్వాత సర్పంచ్ ఎన్నికలు అంటున్నారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం ఎదురు అవుతోందని ఎంపీ డీకే అరుణ పేర్కొన్నారు.



## బీజేపీ ఎదుగుదలకు
# బీఆర్ఎస్ పార్టీ ఘనతనే

**కేటీఆర్ వాఖ్యలను తిప్పికొట్టిన మంత్రి కోమటిరెడ్డి**

తెలంగాణ బ్యూరో|ప్రతినిధి: ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమితో రాహుల్ గాంధీపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తిప్పికొట్టారు. కేటీఆర్ వ్యాఖ్యలపై మంత్రి ఎక్స్‌లో స్పందిస్తూ.. 'మేము కాంగ్రెస్ పార్టీ యోధులం.. తెలంగాణలో ఓటమి తర్వాత ఎలాగైతే తిరిగి పుంజుకొని విజయం సాధించామో.. అలాగే దేశవ్యాప్తంగా గెలుస్తాం. పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీని గెలిపించడం కోసం.. మీ స్వంత పార్టీకి సున్నా సీట్లు అందించిన గొప్ప నాయకత్వం, పార్టీ మీది. తెలంగాణలో బీజేపీకి 8 సీట్లు అందించిన మీకు అభినందనలు. రాష్ట్రంలో బీజేపీ ఎదుగుదలకు ఎవరైనా కారకులైతే అది ముమ్మాటికీ బీఆర్ఎస్ పార్టీ ఘనతనే' అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. అంతకుముందు.. ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీపై సెటైర్లు వేస్తూ ఎక్స్‌లో పోస్టు చేశారు. కంగ్రాట్స్ రాహుల్ గాంధీ అంటూ కేటీఆర్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. మరోసారి బీజేపీని గెలిపించిన రాహుల్ గాంధీకి అభినందనలు అంటూ కేటీఆర్ ట్వీ చేశారు. మరోవైపు.. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై మాజీ మంత్రి హరీష్ రావు కూడా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గాడిద గుడ్డు మిగిలిందని సెటైర్లు వేశారు.

మొన్న హర్యానా, నిన్న మహారాష్ట్ర, నేడు ఢిల్లీలో ఘోర పరాజయం చెందడంలో రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి గార్ల పాత్ర అమోఘం అని హరీష్ రావు చలోక్తులు విసిరారు. ఇక్కడ హామీలు అమలు చేయకుండా, ఇతర రాష్ట్రాల్లో ప్రచారం చేసుకున్నంత మాత్రాన మీకు ఓట్లు పడతాయా? మీ గ్యారెంటీల నిజస్వరూపం దేశవ్యాప్తంగా బట్టబయలైందని పేర్కొన్నారు.

# లిక్కర్ స్కాంప్ మూలంగానే కేజ్రీవాల్ ఓటమి

● బిజెపి ఎంపీ ఈటల రాజేందర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: లిక్కర్ స్కాం మూలంగానే ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఘోర పరాజయం పాలయ్యారని బిజెపి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఢిల్లీలో గల్లీ గల్లీకి మద్యం షాపులు తెరిచి, లిక్కర్ స్కాంలో వేల కోట్ల రూపాయలు దోచుకున్నారు. ఈ డబ్బుతో పంజాబ్‌లో, ఇతర రాష్ట్రాల్లో ఎన్నికలకు ఖర్చు పెట్టేందుకు ప్రయత్నించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ ఢిల్లీ ఎన్నికల్లో 27 సంవత్సరాల తర్వాత భారతీయ జనతా పార్టీని గెలిపించిన ఢిల్లీ ప్రజలకు తెలంగాణ పార్టీ శాఖ తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఐదు రోజుల పాటు ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో పాల్గొనే అవకాశం నాకు లభించిందనీ, కేజ్రీవాల్ కేవలం మాటలతో కాలం గడిపారు. గతంలో ఆయనను ఎన్నుకున్నందుకు ప్రజలు బాధపడ్డారు. అనుకున్నట్లుగానే ఢిల్లీలో పేదప్రజల మురికికూపాలు పోవాలన్నా, పేదలకు ఇండ్లు రావాలన్నా, వారి జీవితం మెరుగుపడాలన్నా, నరేంద్ర మోదీ ప్రభుత్వం అండ ఉంటేనే సాధ్యమని నమ్మి, ఢిల్లీ ప్రజలు బీజేపీని గెలిపించి స్పష్టమైన తీర్పునిచ్చారు. దేశ రాజధాని ఢిల్లీలోని పేదవారి గల్లీలలో, బస్తీల్లో దుర్వాసన, దుర్గంధభరిత వాతావరణంతో భరించలేని పరిస్థితి నెలకొంది. కేజ్రీవాల్ పాలనలో ఢిల్లీ పేదల బతుకులు దుర్భరంగా మారాయి. ప్రతిపక్ష పార్టీలు కేవలం బీజేపీపై ద్వేషంతో, మోదీ పై అక్కసుతో మాత్రమే పార్లమెంటులో ఐక్యంగా ఉంటున్నాయి. కానీ, ప్రజల సంక్షేమం కోసం స్పందించలేదు.

అనుకున్నట్లుగానే ఢిల్లీలో పేదప్రజల మురికికూపాలు పోవాలన్నా, పేదలకు ఇండ్లు రావాలన్నా, వారి బతుకులు బాగుపడాలన్నా నరేంద్ర మోదీ ప్రభుత్వం అండ ఉంటేనే సాధ్యమని నమ్మి ఢిల్లీ ఎన్నికల్లో బిజెపి ని గెలిపించి బ్రహ్మాండమైన తీర్పునిచ్చారు. ప్రతిపక్ష పార్టీలు బిజెపి పై ద్వేషంతో, మోదీపై అక్కసుతో మాత్రమే పార్లమెంటులో ఐక్యంగా పనిచేస్తున్నాయి తప్ప.. ఎక్కడ కూడా ప్రజల సంక్షేమం కోసం మాట్లాడిన సందర్భాలు లేవన్నారు. అస్తమానం పార్లమెంట్ ప్రొసీడింగ్స్ ను డిస్ట్రబ్ చేయడం, దేశ ప్రతిష్టను, ప్రజాస్వామ్య గౌరవాన్ని కించపర్చడమే తప్పు.. ప్రతిపక్ష పార్టీలు ప్రజల పక్షాన నిలిచి, ప్రజాసమస్యల పరిష్కారం కోసం పనిచేయలేదు.గత పార్లమెంటు ఎన్నికల్లో నరేంద్ర మోదీ గారికి 400 సీట్లలో సంపూర్ణ మెజారిటీ ఇచ్చివుంటే, దేశంలో ఇలాంటి పరిస్థితి ఉండేది కాదని ప్రజల్లో ఇదే చర్చ జరుగుతోందన్నారు. మద్యం స్కాం ద్వారా ప్రజల సంపాదనను దోచుకుని, ఢిల్లీని తాగుబోతుల అడ్డాగా మార్చారు. తీరా, ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం జైలుకి వెళ్ళే పరిస్థితి వచ్చేసింది. కేంద్ర ప్రభుత్వం నిధులతోనే అన్ని రంగాలు అభివృద్ధి చెందుతున్నాయి. అందుకే తెలంగాణలోనూ కాషాయ జెండాను, భారతీయ జనతా పార్టీని గెలిపించేలా ఢిల్లీ ఎన్నికలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకెళ్తాం. తెలంగాణలో బీజేపీ గెలుపు కోసం కృషి చేస్తాం అని అన్నారు.

# సీఎం రేవంత్‌కు ఝలక్?

● జంపింగ్ ఎమ్మెల్యేల యూటర్న్ ● కోర్టు తీర్పుపై ఆందోళన ● వలస ఎమ్మెల్యేలు అంతా తిరుగుటపాకు సిద్ధమవ్వాలని నిర్ణయించుకున్నట్లు ప్రచారం



తెలంగాణ బ్యూరో|ప్రతినిధిః తెలంగాణలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన 10 మంది ఎమ్మెల్యేలు సంచలన నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. మాజీ మంత్రి దానం నాగేందర్ ఇంట్లో సమావేశమైన పది మంది ఎమ్మెల్యేలు.. సుప్రీంకోర్టు నోటీసులు, అసెంబ్లీ సెక్రటరీ జారీ చేసిన షోకాజ్ నోటీసులపై సుదీర్ఘంగా చర్చించారు. అనర్హత వేటు పడేలా బీఆర్ఎస్ పార్టీ ఒత్తిడి చేయడం, కోర్టు తీర్పుపై ఆందోళన, మిగిలిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కలిసిరాకపోవడం వల్ల వలస ఎమ్మెల్యేలు అంతా తిరుగుటపాకు సిద్ధమవ్వాలని నిర్ణయించుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ పరాజయం పాలవడం, ఆ తర్వాత కాంగ్రెస్ చేపట్టిన ఆపరేషన్ ఆకర్ష్ తో పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ చేతిని అందుకున్న విషయం తెలిసిందే. అయితే ఈ పది మందిపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ పార్టీ న్యాయపోరాటం చేస్తోంది. గతంలో వీరిపై చర్యలు తీసుకోవాలని హైకోర్టు మూడు నెలల గడువు ఇచ్చింది. ఈ గడువు కాలం తీరిపోయినా చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ నెల 10న ఈ పిటిషన్ పై విచారణ జరగనుండటంతో ఎమ్మెల్యేల్లో గుబులు రేగుతోందని అంటున్నారు. బీఆర్ఎస్ చర్యల వల్ల తమపై అనర్హత వేటు పడుతుందని, ప్రస్తుత పరిస్థితుల్లో ఎన్నికలు ఎదుర్కోవడం కష్టమని మెజార్టీ ఎమ్మెల్యేలు ఆందోళన చెందుతున్నట్లు చెబుతున్నారు. ఇదే సమయంలో మాజీ మంత్రి దానం నాగేందర్ వంటివారు కాంగ్రెస్ పై తిరుగుబాటుకు సిద్ధమవుతున్నారు. తన ఇంట్లో కేసీఆర్ ఫొటో ఉంటే అభ్యంతరమేంటని ఈ మధ్యే ఆయన చేసిన వ్యాఖ్యలు అనేక అనుమానాలకు దారితీశాయి. ప్రస్తుత పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత ఎక్కువ ఉందనే ఆలోచనతో పార్టీ మారిన ఎమ్మెల్యేలు పునరాలోచన చేస్తున్నట్లు చెబుతున్నారు. దానం ఇంట్లో సమావేశమైన ఎమ్మెల్యేల్లో కొందరు ఈ ప్రతిపాదన తెచ్చినట్లు చెబుతున్నారు. పార్టీ మారినా నియోజకవర్గాల్లో కాంగ్రెస్ క్యాడరుతో సఖ్యత ఏర్పడకపోవడం, బీఆర్ఎస్ శ్రేణులు శత్రువుల్లా చూడటం వల్ల తాము రాజకీయంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఎక్కువ మంది ఎమ్మెల్యేలు అభిప్రాయపడినట్లు చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో మళ్లీ గులాబీ కండువాలు కప్పుకునేందుకు సామూహికంగా నిర్ణయం తీసుకుందామని కొందరు ప్రతిపాదించినట్లు సమాచారం. ఇదే జరిగితే సీఎం రేవంత్ రెడ్డికి గట్టి ఎదురుదెబ్బ తగిలినట్లేనంటున్నారు. పార్టీకి చెందిన పది మంది ఎమ్మెల్యేలు రహస్యంగా సమావేశం కావడం, తనను నమ్మి పార్టీలోకి వచ్చిన పది మందిని కాపాడుకోలేని పరిస్థితి వస్తే రాష్ట్ర రాజకీయాల్లో భారీ కుదుపు చోటుచేసుకునే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. మరోవైపు జంపింగ్ ఎమ్మెల్యేలు తిరుగు బాటు ఆలోచనల వల్లే సీఎం అధ్యక్షతన జరిగిన సీఎల్పీ సమావేశానికి వెళ్లకూడదని నిర్ణయం తీసుకున్నట్లు చెబుతున్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తాం

● హెల్త్ కార్డులపై త్వరలో సమీక్ష టీడబ్ల్యూజేఎఫ్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మ తెలిపారు. హెల్త్‌కార్డుల విషయంలో త్వరలో ఆరోగ్యశ్రీ ట్రస్ట్ అధికారులతో సమీక్ష చేస్తానని ప్రకటించారు. ప్రజలు, జర్నలిస్టుల ఆరోగ్యం విషయంలో రాజీపడేది లేదన్నారు. అందుకే ఆరోగ్యశ్రీ పరిమితి రూ.10 లక్షలకు పెంచినట్టు వివరించారు. హైదరాబాద్లోని బంజారాహిల్స్లో ఉన్న మంత్రుల నివాస సముదాయంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) ప్రతినిధి బృందం మంత్రిని కలిసింది. ఈ సందర్భంగా దీర్ఘకాలికంగా హెల్త్‌కార్డులు సరిగ్గా పనిచేయడం లేదని మంత్రి దృష్టికి తెచ్చారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్నా ప్రయివేటు. కార్పొరేట్ ఆసుపత్రులు పట్టించుకోవడం లేదని గుర్తుచేశారు. ప్రభుత్వ ఉద్యోగుల కోసం రూపొందిస్తున్న కొత్త ఆరోగ్య పథకాన్ని జర్నలిస్టులకూ వర్తింపజేయాలని కోరారు. ఉ ద్యోగుల నుంచి వసూలు చేసే ఒక శాతం కంట్రిబ్యూషన్ను జర్నలిస్టులకు సంబంధించి ప్రభుత్వమే భరించాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు స్పందించిన మంత్రి ఈ విషయాన్ని పరిశీలిస్తామని ఫెడరేషన్ నాయకత్వానికి హామీ ఇచ్చారు. త్వరలో ఆరోగ్యశ్రీ అధికారులతో జర్నలిస్టుల విషయమై సమీక్ష చేసి నిర్ణయాలు తీసుకుంటామన్నారు. మంత్రిని కలిసిన వారిలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య, ఉపాధ్యక్షులు గుడిగ రఘు, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పి. విజయ, హెచ్‌యూజే అధ్యక్షులు బి. అరుణ్‌కుమార్, బి. జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## టీజీ లాసెట్
# పీజీఎల్‌సెట్ షెడ్యూల్ విడుదల

● జూన్ 6న టీజీ లాసెట్, పీజీ ఎల్‌సెట్ ప్రవేశ పరీక్ష
● మే 12న టీజీ ఈసెట్ పరీక్ష

తెలంగాణ బ్యూరో|ప్రతినిధి: లా ప్రవేశాలకు 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి తెలంగాణ ఉన్నత విద్యామండలి కీలక ప్రకటన చేసింది. లాసెట్, పీజీ ఎల్?సెట్ నోటిఫికేషన్ షెడ్యూల్‌ను శనివారం విడుదల చేసింది. ఫిబ్రవరి 25న నోటిఫికేషన్, మార్చి 1 నుంచి మే 25వ తేదీ వరకు లేట్ ఫీజుతో దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపింది. అలాగే.. జూన్ 6న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని ప్రకటించారు.

**టీజీ లాసెట్, పీజీ ఎల్?సెట్ షెడ్యూల్:**

నోటిఫికేషన్ ఫిబ్రవరి 25, 2025. ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రారంభం మార్చి 1, 2025. ఆన్‌లైన్ దరఖాస్తుల చివరి తేదీ ఏప్రిల్ 15, 2025 ఆలస్య రుసుముతో మే 25, 2025. పరీక్ష తేదీ జూన్ 6, 2025

**కోర్సులు:** మూడు, ఐదేళ్ల ఎల్ఎల్‌బీ కోర్సులు, రెండేళ్ల ఎల్ఎల్ఎం కోర్సు.

అర్హత– మూడేళ్ల ఎల్ఎల్‌బి కోర్సుల్లో ప్రవేశం కోరుకునే అభ్యర్థులు ఏదైనా విభాగంలో బ్యాచిలర్ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ ఎల్ఎల్‌బీ కోర్సుల్లో చేరాలనుకునే అభ్యర్థులు ఇంటర్మీడియట్ లేదా తత్సమాన విద్యను పూర్తి చేసి ఉండాలి. ఎల్ఎల్ఎం చేయాలనుకునే వారు డిగ్రీతోపాటు ఎల్ఎల్‌బీ డిగ్రీ పూర్తి చేసి ఉండాలి.

# కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రజల్లోకి వెళ్లలేని పరిస్థితి

● ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ప్రజలు తరిమి కొడతారు ● సీఎం రేవంత్ కూడా సెక్యూరిటీ లేకుండా బయట తిరిగే అవకాశం లేదు ● బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




తెలంగాణ బ్యూరో|ప్రతినిధిః కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్పుడు ప్రజల్లోకి వెళ్లే పరిస్థితి లేదని.. ఒక వేళ వెళ్తే ప్రజలు తరిమి కొడతారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు విమర్శించారు. . ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా పోలీస్ సెక్యూరిటీ లేకుండా బయట తిరిగే అవకాశం లేదని చెప్పారు. ప్రజలు తిడుతున్న తిట్లకు రేవంత్ రెడ్డి కాకుండా వేరే వాళ్లు ఉంటే ఆత్మహత్య చేసుకునేవారని ఆరోపించారు. తెలుగు భాషలో ఉన్న అన్ని తిట్లను ప్రజలు కాంగ్రెస్ పార్టీని తిడుతున్నారని చెప్పారు. సిర్పూర్ కాగజ్‌నగర్ బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమావేశం శనివారం తెలంగాణ భవన్‌లో జరిగింది. స్థానిక ఎన్నికలపై బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలకు కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. 140ఎకరాల భూమి కోసం కొడంగల్‌లోని ఒక ఊరికి 450మంది పోలీసులను సీఎం రేవంత్ పంపించారని ఆరోపించారు. తెలంగాణలో పేదవాళ్లు బతుక వద్దా అని ప్రశ్నించారు. ఖచ్చితంగా వాళ్ల ఇళ్లను, దుకాణాలను రేవంత్ రెడ్డి కూలగొడతారని అన్నారు. అప్పుడప్పుడు సూర్యుడు కూడా మబ్బుల చాటుకు వెళ్తాడని.. కేసీఆర్ కూడా తప్పకుండా తిరిగి ప్రజల ఆశీర్వాదంతో మళ్లీ అధికారంలోకి వస్తారని తెలిపారు. సిర్పూర్ కాగజ్‌నగర్‌తో తనకు వ్యక్తిగతంగా అనుబంధం ఉందని తెలిపారు. కాగజ్ నగర్‌లో బీఆర్ఎస్‌ను బలోపేతం చేశామని అన్నారు. కాగజ్‌గర్ పేపర్ మిల్లును తెరిపించేందుకు అన్ని రకాలుగా ప్రయత్నం చేశానని గుర్తుచేశారు. కేసీఆర్‌తోనే బహుజనుల అభివృద్ధి జరుగుతుందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నమ్మారని తెలిపారు. 8మంది చొప్పున కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు తెలంగాణ నుంచి గెలిచిన కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రాష్ట్రానికి తెచ్చింది శూన్యమని విమర్శించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా ఇవ్వలేమని చెప్పినా.. ఒక్క కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు ఎందుకు నోరు మెదపలేదని నిలదీశారు. లోక్‌సభలో తాము ఉండుంటే కేంద్ర ప్రభుత్వంపై కొట్లాడే వారమని కేటీఆర్ తెలిపారు.



## బీసీలకు స్థానిక సంస్థల్లో
# రిజర్వేషన్లు పెంచాల్సిందే

● సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి, మున్సిపల్ ఎన్నికలలో 42%కు రిజర్వేషన్లు పెంచాలి
● ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టడం, కానీ బీసీ రిజర్వేషన్లు పెంచే బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టని సర్కార్
● కేవలం జనాభా లెక్కల మీద అసెంబ్లీలో పెట్టి బీసీల దృష్టిని మరల్చే ప్రయత్నం
● ప్రభుత్వం రిజర్వేషన్లు పెంచి చిత్తశుద్ధిని చాటుకోవాలి ● జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య

తెలంగాణ బ్యూరో|ప్రతినిధిః తెలంగాణలో త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లు పెంచాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42శాతం రిజర్వేషన్లు పెంచాల్సిందేనని స్పష్టం చేశారు. ఈ మేరకు శనివారం సీఎం రేవంత్ రెడ్డికి ఆర్.కృష్ణయ్య బహిరంగ లేఖ రాశారు. తమరు ఇటీవల ప్రత్యేక అసెంబ్లీ సమావేశం జరుపారు. ప్రత్యేక అసెంబ్లీ సమావేశంలో రెండు బిల్లులు పెడదామని ప్రకటించారు. స్థానిక సంస్థలలో ఎన్నికలలో బీసీల రిజర్వేషన్ ను 20 శాతం నుంచి 42 శాతంకు పెంచడానికి బిల్లు పెడతామన్నారు. అలాగే ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టడం, కానీ బీసీ రిజర్వేషన్లు పెంచే బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టలేదు. కేవలం జనాభా లెక్కల మీద అసెంబ్లీలో పెట్టి బీసీల దృష్టిని మరల్చే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా మిమ్మలను సూటిగా ప్రశ్నిస్తున్నాం. తమరు బిసి రిజర్వేషన్లు 42 శాతం కు పెంచుతూ అసెంబ్లీ బిల్లు ఎందుకు పెట్టలేదు. బీసీ రిజర్వేషన్లను పెంచుతామని ఒక 10సార్లు ఎన్నికల ముందు ప్రకటించారు. అంతేకాదు కామారెడ్డి లో బీసీ డెకరేషన్ లో చేశారు. పార్లమెంటులో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అనేక సభలలో జనాభా ప్రకారం పెంచుతామని ప్రకటించారు. పెంచడానికి ప్రభుత్వం అభ్యంతరం ఏముంది. న్యాయ చట్టపరమైన అవరోధాలు ఏమీ లేవు. పెంచడానికి జనాభా లెక్కలు ఉన్నాయి. జనాభా లెక్కలలో కొంత వివాదాస్పదము ఉన్న 46 శాతం యని, 50 శాతం యని, పక్కకు పెట్టి 42 శాతం పెంచడానికి అభ్యంతరం ఏముంది. జనాభా లెక్కలు పెంచే తర్వాత చూసుకుందాం. మొదటి రిజర్వేషన్లు పెండాలి. ముఖ్యమంత్రి రిజర్వేషన్లు పెంచకుండా కులాల లెక్కలు తప్పుగా చూపిస్తూ ప్రజల దృష్టి డైవర్షన్ పాల్పడుతున్నారని విమర్శించారు. 42 శాతం కు పెంచుతూ అసెంబ్లీలో చట్టం చేస్తే ఇబ్బంది ఏమిటి అని ప్రశ్నించారు. ఏమైనా భవిష్యత్తులో న్యాయపరమైన సమస్యలు ఏర్పడితే పోరాటం చేస్తాం అన్నారు.

కానీ ఏమీ చేయకుండా తప్పించుకోవడం సరైన పద్ధతి కాదు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో 42 శాతం కు పెంచుతామని చెప్పి బీసీల అశలేపారు. ఇప్పుడు ఏ ప్రతిపాదికన తప్పించుకుంటున్నారని అన్నారు. పైగా కులాల లెక్కలుగందరగోళం సృష్టించి ప్రజల దృష్టిని తప్పుదోవ పట్టిస్తున్నాడు. కులాల లెక్కలు ఎక్కకు పెట్టి 42 శాతం కు పెంచుతూ అసెంబ్లీలో చట్టం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి, వార్డు మెంబర్లలో బీసీ రిజర్వేషన్లను 20 శాతం నుంచి 42 శాతం కు పెందాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 50శాతం సిలింగ్ అని చెప్పి పెందకుండా తప్పించుకోవడానికి వీలులేదు. ఇప్పటికి అగ్రకులాలకు 10శాతం రిజర్వేషన్లు పెట్టి 50 శాతం సిలింగ్ పై పార్లమెంటు రాజ్యాంగ సవరణ చేసింది. అగ్ర కులాలకు రిజర్వేషన్లు పెంచడానికి మూడు రోజులలో లోక్ సభ, రాజ్యసభలో రాజ్యాంగ సవరణ చేసే రాష్ట్రపతి సంతకం చేశారు. కాని 50 శాతం జనాభా గల చీద కులాలకు రాజ్యాంగ సవరణ చేయరా! మన దేశంలో ఇదేమి న్యాయమని ప్రశ్నించారు. అసెంబ్లీలో చట్టం చేసి 42 శాతం పెట్టవచ్చని ఆర్. కృష్ణయ్య అభిప్రాయపడ్డారు. అవసరమైతే అన్ని పార్టీలు సహకరించడానికి సిద్ధంగా ఉన్న యున్నవి. పార్లమెంట్ రాజ్యాంగ సవరణ చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే గ్రామస్థాయి నుంచి ఉద్యమిస్తామని తెలిపాడు. గతంలో 1986లో బి.సి సంక్షేమ సంఘం అనేక ఉద్యమాలు చేయగా అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామ రావు స్పందించి బి.సి.లకు జడ్పీటీసీ, ఎంపీటీసీ, మున్సిపాల్ ఎన్నికలలో 20శాతం రిజర్వేషన్లు పెట్టారు. సర్పంచ్ లకు పెట్టలేదు. బి.సి రిజర్వేషన్లు 50శాతంకు పెండాలని, సర్పంచ్ ఎన్నికలలో కూడా బి.సి రిజర్వేషన్లు పెట్టాలని బి.సి సంక్షేమ సంఘం 6 సంవత్సరాలు వరుసగా సుదీర్ఘంగా ఉద్యమాలు చేయగా 1993లో అప్పటి ముఖ్యమంత్రి విజయభాస్కర్ రెడ్డి స్పందించి ఒక మంత్రి వర్గ ఉపసంఘం ఏర్పాటు చేసి బి.సి సంఘాలతో చర్చించి 20 శాతం నుంచి 34 శాతం పెంచుతూ రిజర్వేషన్లు పెట్టాడు. అప్పటి నుంచి 2019 వరకు 34 శాతం రిజర్వేషన్లు కొనసాగాయి. సుప్రీంకోర్టు తర్వాత తీర్పు ప్రకారం 2019లో స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లను 34 శాతం నుంచి 22శాతంకు తగ్గించారు. దీనితో బీసీలకు అన్యాయం జరిగింది. అప్పటి నుంచి జాతీయ బి.సి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఢిల్లీ పార్లమెంట్ వద్ద ధర్నాలు జరిపి అన్ని పార్టీల మీద ఒత్తిడి తేవడంతో కులగణన జరిపి బీసీ రిజర్వేషన్లు పెంచుతామని అన్నీ పార్టీలు హామీ ఇచ్చాడు. అందులో భాగమే పెంచుతామన్ని కాంగ్రెస్ పార్టీ జనాభా ప్రకారం పెంచుతామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ ప్రకారం బీసీల రిజర్వేషన్లు పెంచాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు.

## అవినీతి మయమైన
# ఆప్ పార్టీని తిరస్కరించిన ప్రజలు

● ఢిల్లీలో బీజేపీ ఘన విజయంపై బీజేఎల్పీ నేత హర్షం
● మోదీ నాయకత్వాన్ని కోరుకుంటున్న దేశ ప్రజలు
● తెలంగాణలో రాబోయేది బీజేపీ ప్రభుత్వం: మహేశ్వర్ రెడ్డి



తెలంగాణ బ్యూరో|ప్రతినిది: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం పట్ల బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. దేశ ప్రజలు మోదీ నాయకత్వాన్ని బలపరుస్తున్నారని.. ఈ ఎన్నికలలో స్పష్టం అవుతోందని ఆయన అన్నారు. రోజు రోజుకు కాంగ్రెస్ పార్టీ కనుమరుగవుతోందని ఆరోపించారు. గతంలో ఆప్ పార్టీ తప్పుడు హామీలతో, అవినీతి ఆరోపణలు ఎదుర్కొనడంతో ప్రజలు ఆ పార్టీకి తగిన గుణపాఠం చెప్పారని మహేశ్వర్ రెడ్డి తెలిపారు. ఏ ఒక్క అవినీతి ఆరోపణలు లేకుండా.. స్వచ్ఛమైన సుపరిపాలన అందిస్తున్న నరేంద్ర మోడీని దేశ ప్రజలు కోరుకుంటున్నారని పేర్కొన్నారు. గతంలో తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి పట్ల.. ఆ ప్రభుత్వాన్ని ప్రజలు ఎలా గద్దె దించారో, ప్రస్తుతం ఢిల్లీ ఎన్నికల్లో కూడా ప్రజలు అలాంటి తీర్పే ఇచ్చారని మహేశ్వర్ రెడ్డి తెలిపారు. రాబోవు రోజుల్లో తెలంగాణలో కూడా బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కూడా ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని.. గత 10 సంవత్సరాల బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ అవినీతి పాలన మాదిరిగానే.. కాంగ్రెస్ పాలన కొనసాగుతున్నదని తెలిపారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీని చీదరించుకుంటున్నారని అన్నారు. తెలంగాణలో రాబోయేది రామ రాజ్యమే అని ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.



ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు బహుశా తొలిసారిగా ఆప్ నేత అరవింద్ కేజ్రివాలు ప్రతిష్టాత్మకం కాబోతున్నాయి. పార్టీ నేతలతంతా జైలుకు వెళ్లి రావడం.. కేజీవాల్ సిఎంగా తప్పుకోవడం వంటి పరిణామాల మధ్య ఎన్నికలు ఈ నెలలో జరుగబోతున్నాయి. అయితే అటు బిజెపి కూడా ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఎప్పుడూ లేని విధంగా వరాల జల్లుతో మేనిఫెస్టో విడుదల చేసింది. ఉచిత పథకాలకు తానేమీ తీసిపోనని చెప్పుకుంది. కానీ ఏ ఒక్కరూ ఢిల్లీ కాలుష్యంపై మాట్లాడడంలేదు. కేవలం ఉచిత పథకాలకే పరిమితం కావడం గమనార్హం. అయితే దేశ రాజధాని కావడంతో మోడీ కూడా ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకం గా తీసుకున్నారు. ఓ రకంగా చెప్పాలంటే ముక్కోణపు పోటీ జరుగుతోంది. ఢిల్లీలో అధికారానికి దూరంగా ఉంటూ వస్తున్న బిజెపి ఈసారి ఎట్లాగైనా అధికారం చేపట్టాలని పట్టుదలగా ఉంది. పదేళ్ల ఆప్ ప్రభుత్వం ఎదుర్కొంటున్న ప్రభుత్వ వ్యతిరేకత అందుకు అనుకూలం కాగలదని ఆశిస్తున్నది. మొహల్లా క్లినిక్ లు, కార్పొరేట్ స్థాయిలో మున్సిపల్ పాఠశాలలను ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలలో కొంతమేరకు కేజీవ్రాల్ దేశంలో మరే ఇతర ముఖ్యమంత్రి సాధింపలేని పాలనా విజయాలు సాధించినా గెలుపుకోసం అవి మాత్రమే సరిపోవు. ప్రపంచంలోనే అత్యంత కాలుష్యమైన, అపరిశుభ్రమైన దేశ రాజధానిగా నేడు ఢిల్లీ అప్రతిష్ఠకు గురవుతున్నది. ప్రధాని నరేంద్ర మోడీ చెబుతున్నట్లు మరో మూడేళ్లలో భారత్ ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగినా, 2047 నాటికి 'వికసిత్ భారత్'గా అభివృద్ధి చెందినా ఇటువంటి రాజధాని నగరంతో అంతర్జాతీయంగా భారత్ సగర్వంగా నిలబడలేదు. ఒక వంక మురికి కాలువగా మారిపోయిన యమునా నది, ఇంకోవైపు ఎటుచూసినా కనిపించే వ్యర్థపదార్థాలు, ఇవి కాకుండా కాలుష్యానికి కారనం అవుతున్నాయి. ఇవన్నీ కలిసి రాష్ట్ర ప్రభుత్వం అసమర్థత, వైఫల్యాలు ప్రజల ముందు నిలుస్తున్నాయి. అవినీతి వ్యతిరేక ఉద్యమం నుండి ప్రజాజీవనం

## కాలుష్యంపై కానరాని హామీలు!

ప్రారంభించిన కేజీవ్రాల్ స్వయంగా అవినీతి కేసులో జైలుకు వెళ్లిరావడం, ఆయన సహచరులు అనేకమంది వెళ్లడం కూడా ఆ పార్టీని ఆత్మరక్షణలో పడేస్తున్నాయి. ఆ కేసులు అన్ని రాజకీయ కక్షసాధింపుగా నమోదు చేసినవి అని చెబుతున్నా, ఆ కేసులు ఏవీ న్యాయస్థానాల ముందు నిలబడే అవకాశాలు ఉన్న లేకున్నా జరగాల్సిన నష్టం జరిగిపోయింది. అందుకనే తన రాజకీయ జీవనంలో పెనుసవాల్ ను ఇప్పుడు ఆయన ఎదుర్కొంటున్నారు. మరోవంక బలమైన స్థానిక నాయకత్వం లేకపోవడంతో 2014 నుండి వరుసగా మొత్తం 7 లోక్ సభ సీట్లను గెల్చుకుంటున్నప్పటికీ అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ కు పరాజయం తప్పడం లేదు. మీడియాలో సంచలనాలు సృష్టించే నాయకులపై ఆధారపడుతుంది. కానీ ఇతర పార్టీ మాదిరిగా క్షేత్రస్థాయిలో జనం మధ్యలో పనిచేసే నాయకులను ప్రోత్సహించడం లేదు. దానితో మొదటిసారిగా ఢిల్లీ మున్సిపల్ ఎన్నికల్లో సైతం పరాజయం తప్పలేదు. 'శేష్ మహల్' గురించి కొంతమేరకు కేజీవ్రాల్ ను ఇరకాటంలో పడవేసిన బంగారు పూత పూసిన టాయిలెట్ ఫిట్టింగ్ లు, స్విమ్మింగ్ పూల్ వంటి అద్భుతమైన ప్రచారాలు వివరాలు అవాస్తవమని వెల్లడి కావడంతో వెంటనే బిజెపి తమ ప్రచారాన్ని మార్చివేశారు. ఒక్కసారి అధికారం ఇస్తే ఢిల్లీ రూపురేఖల ను తాము మాత్రమే మార్చగలము అని చెప్తున్నారు. ఢిల్లీ తీవ్రమైన నీటి సమస్య ఎదుర్కొంటున్న సమయంలో పొరుగున ఉన్న హర్యానాలోని బిజెపి ప్రభుత్వం సహకరించే విధంగా కేంద్రం ఎటువంటి చొరవ తీసుకోలేక పోయింది. ఢిల్లీలోని దళితుల మద్దతు పొందటం బిజెపికి ఓ సవాల్ గా మారే సూచనలు కనిపిస్తున్నాయి. వాస్తవానికి కేజ్రీవాల్ తో సమానంగా ప్రజాదరణ గల నాయకులు ఎవ్వరూ బిజెపిలో లేరు. అందుకనే ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించేందుకు బిజెపి వెనకాడుతుంది. పైగా పలు రాష్ట్రాల్లో ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించకుండానే గెలుపొంది. ప్రభుత్వాలు ఏర్పాటు చేయడం, ప్రజాదరణతో సంబంధం లేకుండా ముఖ్యమంత్రులను ఎంపిక చేస్తున్న బిజెపి ఢిల్లీలో సైతం కేవలం ప్రధాని మోడీ ప్రజాకర్షణపైననే ఆధారపడుతుంది. అయితే గత ఏడాది లోక్ సభ ఎన్నికల సమయం నుండి ఓటర్లను ఆకర్షించడంతో మోడీకి సైతం పరిమితులున్నాయని స్పష్టం కావడం బిజెపికి ప్రమాద సంకేతాలను సూచిస్తున్నది. అందుకనే ఢిల్లీ ఎన్నికలు బిజెపి నాయకత్వంపై అగ్నిపరీక్షగా మారాయి. ఈ ఎన్నికలలో గెలుపొందితే జాతీయ స్థాయిలో బిజెపికి వ్యతిరేకంగా కాంగ్రెస్ తో సంబంధం లేకుండా కేజీవ్రాల్, అఖిలేష్, మమతా బెనర్జీ వంటి వారు కలిసి బలమైన ప్రత్యామ్నాయం అందించే ప్రయత్నం చేసే అవకాశం ఉంటుంది. బిజెపికి సైతం జాతీయ స్థాయిలో రాహుల్ గాంధీ కాకుండా మరో నాయకుడు మోడీకి పోటీగా ఎదగడం ఇష్టం లేదు. అందుకనే కేజీవ్రాల్ కు ఓడించడం ఆ పార్టీకి చాలా అవసరంగా ఉంది. ఢిల్లీ ఎన్నికలలో కాంగ్రెస్ ఓ రకంగా ఏకాకిగా పోటీ చేస్తున్నది. ప్రతిపక్షాలు ఆప్ పట్ల సానుకూలత వ్యక్తం చేయడం రాబోయే రోజులలో జాతీయ స్థాయిలో ఆ పార్టీ మరింత ఏకాకిగా మారే సంకేతాలను అందిస్తున్నది.

దేశ రాజధాని అసెంబ్లీ ఎన్నికలలో ఏ పార్టీ కూడా కాలుష్యంపై హామీ ఇవ్వకపోవడం ఏ పార్టీ చూసినా కానీ ఉచితలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారు గాని కాలుష్యం లేని ఢిల్లీగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తామని చెప్పడం లేదు.



# బహుజనులని బలి తీసుకున్న కుల గణన సర్వే

■ జాతీయ, ప్రాంతీయ పార్టీల విధి విధానాలన్నీ కులాల వారీగా నే ■ అనివార్య పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ కుల గణన ■ సమగ్ర కుటుంబ సర్వేకి కుల గణన సర్వే కి చాలా వ్యత్యాసం ■ దాదాపుగా రెట్టింపు శాతం అగ్రకుల జనాభా పెరగడం నమ్మశక్యంగా లేదు ■ అణగారిన వర్గాల జనాభా ఎందుకు పెరగదు అనే సహజ ప్రశ్న తథ్యం

డా. యం. సురేష్ బాబు
9989988912

భారతదేశ సామాజిక రాజకీయ ఆర్థిక సాంస్కృతిక అంశాల గురించి చర్చించవలసినప్పుడు ఎవరు అవునన్నా కాదన్నా అనివార్యంగా కులం గురించి ప్రస్తావన తీసుకురాక తప్పదు. ఎందుకంటే భారతదేశమంటేనే వివిధ కులాలతో కూడిన సామాజిక వ్యవస్థ కాబట్టి ప్రభుత్వ పాలన విధానంలో భాగంగా కులాల వారిగానే నేటి ఆధునిక సమాజంలో కూడా పథకాలు ప్రవేశపెట్టడం అనివార్యం అయ్యింది.కానీ అఖండ భారతదేశాన్ని ఒకనాడు జంబూద్వీప గణ రాజ్యం పేరుతో పరిపాలించిన మౌర్య వంశ గొప్ప రాజు ఐన సామ్రాట్ అశోక మహారాజ్ పరిపాలన( క్రీస్తు పూర్వం 268 నుండి 232 వరకు) కాలంలో కుల మత వర్గ తరతమ్య భేదాలు లేవని ఎన్నో ఆధారాలతో చరిత్ర నిరూపిస్తున్నది. ఒకనాడు స్వేచ్ఛ సమానత్వం సోదరభావ ప్రజాస్వామ్య గణతంత్ర విలువలతో ఉన్న మన దేశంలో, అగ్రవర్ణాల ఆధిపత్యం కొరకు భారతీయ సామాజిక వ్యవస్థలో కులాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని జగమెరిగిన సత్యం. మరి కులానికి ఉన్న ప్రాముఖ్యత మూలంగానే ఒకనాడు భారతదేశాన్ని పాలించిన బ్రిటిష్ వాళ్లు కూడా భారతీయ కులాల పునాదిగా చేసుకోని విధివిధానాలు అమలు చేయడం జరిగింది. 75 ఏళ్ల స్వాతంత్ర గణతంత్ర ఆధునిక రాజ్యంలో కులానికి ఎనలేని ప్రాముఖ్యత ఉన్నది కాబట్టి నేడు భారతదేశంలో ఉన్న జాతీయ, ప్రాంతీయ పార్టీలు కులాలను బట్టి తమ విధి విధానాలని పార్టీ ఎజెండాలని రూపొందించిస్తున్నాయి. అందులో భాగంగానే మొన్నటి అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే, ఎప్పుడో బ్రిటిష్ హయంలో జరిగిన కుల గణన నేటి వరకు కూడా ఏయే కులాలు ఎంత జనాభా ఉన్నాయో ఆయా కులాల జీవన విధానం ఎలా ఉన్నదో తెలుసుకోవడం కోసం కాంగ్రెస్ పార్టీ కుల గణన చేపడతామని హామీ ఇవ్వడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కొద్ది రోజులకే అనివార్యంగా తప్పని పరిస్థితుల్లో కొల గణన చేయడం కోసం మూడు నెలల క్రితమే ప్రక్రియ మొదలుపెట్టి దాదాపు 150 నుండి 200 కోట్లు ఖర్చుపెట్టి వేల,లక్షల ప్రభుత్వ ఉద్యోగుల చేత తెలంగాణ రాష్ట్రంలో కుల గణన చేయడం జరిగింది. అందులో భాగంగానే తాజాగా కుల గణన వివరాలు బయట పెట్టడం జరిగింది. అయితే కుల గణన తో తెలంగాణ రాష్ట్రంలో నూతన విప్లవం వస్తుందని పాలక పక్షం, ప్రతిపక్షాలు భావించాయి కానీ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వేకి, గత పది ఎడ్ల క్రితం నాడు కెసిఆర్ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేకి చాలా వ్యత్యాసం ఉండటంతో పార్టీలకతీతంగా, కుల మతాలకతీతంగా మేధావులకి, విద్యావంతులని ఆ లెక్కలు ఆశ్చర్యం తెప్పించాయి. నాడు కెసిఆర్ ప్రభుత్వం చేసిన సమగ్ర కుటుంబ సర్వేలో ఎస్సీ జనాభా 63,60,158 తో 18% ఉండగా, ఎస్టీ జనాభా 36,02,288 తో 10% ఉండగా, బీసీ జనాభా 1,85,61,856 తో 51% ఉండగా, ముస్లిం జనాభా 46,25,062 తో 13% ఉండగా, అగ్రకుల ఫార్వర్డ్ క్యాస్ట్ 31,29,160 తో 8% ఉండగా, హిందు బీసీ 51%, ముస్లిం బిసి 10%, ఓసి హిందువులు 8%, ఓసి ముస్లింలు 3% ఉన్నారు. కానీ తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కుల గణన వివరాలు పరిశీలిస్తే బీసీ జనాభా 1,64,09,179 తో 46.25%, ఎస్సీ జనాభా 61,84,318 తో 17.43%, ఎస్టీ జనాభా 37,05,928 తో 10.45%, ఓసి జనాభా 47,21,115 తో 13.31%, ముస్లిం బీసీ లు 35,76,588 తో 10.08%, ముస్లిం ఓసి లు 8,80,424 తో 2.48%, మొత్తంగా ఓసి జనాభా 56,01,539 తో 15.79% ఉన్నారు. అంటే గత పది సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రంలో ఓసిల జనాభా పెరిగింది కానీ బీసీ ఎస్సీ ఎస్టీ జనాభా తగ్గడంతో ప్రతిపక్ష పార్టీ నాయకులు, దళిత బహుజన మేధావులకు, విద్యావంతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గత కెసిఆర్ హయంలో సమగ్ర కుటుంబ సర్వేలో 8% అగ్రకులాలు ఉండగా,నేడు తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వేలో దాదాపుగా రెట్టింపు శాతం అగ్రకుల జనాభా పెరగడం నమ్మశక్యంగా లేదు. అగ్రకుల జనాభా పెరిగినప్పుడు అణగారిన వర్గాల జనాభా ఎందుకు పెరగదు అనే సహజ ప్రశ్న ప్రతిపక్ష పార్టీ నాయకులు, దళిత బహుజన నాయకులు లేవనెత్తుతున్న అంశం.అయితే కుల గణన కూడా 100% పూర్తి కాలేదు 96% జరిగిందని ప్రభుత్వం నాయకులు చెప్పారు.దాదాపు 16 లక్షల వరకు సర్వేకు సహకరించలేదని చెప్పారు. అయితే ఆ సహకరించిన వారు కూడా అగ్రకులాల వారని దళిత బహుజన నాయకుల వాదన ఎందుకంటే ఐటి పన్ను చెల్లించకుండా కుల గణనకి సహకరించ లేదని మేధావులు భావిస్తున్నారు.వాస్తవంగా గ్రామస్థాయిలో పరిశీలిస్తే నేడు అగ్రకుల యువకులకు వివాహం చేసుకోవడానికి సొంత కుల యువతులు దొరకక సజాతి సాంస్కృతిక నేపథ్యం ఉన్న ఇతర కులాల యువతులని వివాహమాడుతున్న పరిస్థితి నెలకొన్నది. ఎందుకంటే అగ్రకులాలకు ఉన్న చైతన్యం మూలంగా ఒకరు లేదా ఇద్దరినే కనడం జరుగుతున్నది. స్వాతంత్రానంతరం పాలకులు మెజార్టీగా అగ్రకులాలే కావడం మూలంగా వారి పిల్లలని ఉన్నతంగా చదివించుకుని ఎక్కువగా విదేశాలకి పంపించడం జరిగింది. స్థానికంగా ఉన్న అగ్రకులాలు వ్యాపార, రాజకీయ రంగాల్లో అధిపత్యాన్ని చేలయిస్తున్నారు.ఇక్కడ ఏమీ అర్థం అవుమతున్నది అంటే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వేలో ఉద్దేశపూర్వకంగానే అగ్రకుల జనాభా శాతాన్ని పెంచి, బీసీఎస్సీ ఎస్టీల జనాభా తగ్గించినట్టుగా నిరూపణ కాబడుతున్నది.ఎందుకు మరి కాంగ్రెస్ ప్రభుత్వం అణగారిన వర్గాల జనాభాను తగ్గించి చూపిస్తున్నదంటే అత్యల్ప శాతం ఉన్న అగ్రకులాలు తెలంగాణ రాష్ట్రంలో సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా పెత్తనం చేలాయిస్తున్నారని నిరూపణ కాబడుతుంది. కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే అగ్రకుల జనాభా శాతం పెంచినట్టుగా నిరూపణ కాబడుతుంది. కానీ తాజా లెక్కల మూలంగా జరిగే నష్టం ఎవరికి అనగా మెజారిటీగా ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ లకె అని నిరూపణ కాబడుతున్నది. కానీ ఒకపక్క అంబేద్కర్ భారత రాజ్యాంగం ప్రతి తలని లెక్కించి రాజ్యంలోని సమస్త సంపదలో వాటాలు ఇవ్వాలని చెప్తుంటే, తెలంగాణ ప్రభుత్వం దాదాపుగా 35 నుండి 40 లక్షల బీసీ ఎస్సీ ఎస్టీల జనాభా తగ్గించి చూపిస్తున్నారు. ఇట్టి చర్యని ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు డా. విశారదన్ మహారాజ్ తీవ్రంగా ఖండించారు. ఎందుకనగా ఇన్ని లక్షల మంది బీసీ ఎస్సీ ఎస్టీల తలలని లెక్కించకపోవడం అంటే ఒక విధంగా వారిని నరికి చంపడంతో సమానం అంటూన్నారు ఎందుకు అనగా ప్రాణంతో ఉన్న వారిని లెక్కించి రాజ్య సంపదలో వాళ్లకు వాటా ఇవ్వడం లేదంటే, జనాభా లెక్కలో లేకపోవడం అంటే ప్రాణం ఉన్న మరణించిన వారితో సమానమే కాబట్టి, అగ్రకులాల నాయకులు పార్టీలకతీతంగా ఒక్కటై ఉద్దేశపూర్వకంగానే బీసీ ఎస్సీ ఎస్టీల జనాభాని తగ్గించారని విశారదన్ మహారాజ్ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ విధానాన్ని తప్పుబడుతూ దోషిగా చూపించడం జరిగింది.

కానీ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పార్లమెంట్ లోక్ సభ వేదికగా తెలంగాణలో 90% బీసీ ఎస్సీ ఎస్టీలే ఉన్నారని చెప్పడం జరిగింది. కానీ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం వెల్లడించిన తాజా కుల గణన సర్వే అంశాలని పరిశీలిస్తే 75% వరకు బీసీ ఎస్సీ ఎస్టీలను చూపించడం జరిగింది అంటే 15% అణగారిన వర్గాలని బలి చేసినట్టుగా నిరూపణ కాబడుతున్నది. మరి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా బీసీ ఎస్సి ఎస్టీ ల జనాభాని తగ్గించి చూపించడంలో ఉన్న అంతర్యం ఏంటనే విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తే, తెలంగాణ సమాజంలో మెజార్టీగా అణగారిన వర్గాలే ఉన్నారనే సత్యం వ్యాప్తి అయితే రాష్ట్ర ప్రభుత్వంలో బీసీ ఎస్సీ ఎస్టీ లకు సామాజిక రాజకీయ ఆర్థిక రంగాల్లో అత్యంత ప్రాముఖ్యత ఇవ్వాల్సి పరిస్థితి వస్తుంది. కాబట్టి ఒక విధంగా చెప్పాలంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని 90 ఉన్న బీసీ ఎస్సి ఎస్టీ ల చేతుల్లో పెట్టక తప్పదు. ఇది గ్రహించిన కాంగ్రెస్ లో తరతరాలుగా ఆధిపత్యం చెలాయిస్తున్న రెడ్డి నాయకులు తమ రాజకీయం మనుగడ కాపాడుకోవడానికి వారి జనాభా వాటాను పెంచుకొని బీసీ ఎస్సి ఎస్టీ ల శాతాన్ని తగ్గించినట్టుగా నిరూపణ కాబడుతున్నది. అదేవిధంగా ప్రజల నుండి భారీ స్థాయిలో ఏలాంటి పోరాటం జరగకుండా బిజెపి ఆధ్వర్యంలోని ఎన్డీఏ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ మూలంగా ఎక్కువగా బీసీ లకే విద్యా, ఉద్యోగ రంగాల్లో నష్టం జరుగుతున్నది.

తెలంగాణ రాష్ట్రంలో అగ్రకుల నిరుపేదలు 1బి3% లోపు ఉంటారు. దేశ వ్యాప్తంగా అయితే 5% లోపు అగ్రకుల నిరుపేదలు ఉంటారు.ఈ డబ్ల్యూఎస్ రిజర్వేషన్లతో మరియు జనరల్ విభాగంలో అగ్రకుల అభ్యర్థులే విద్య, ఉద్యోగ రంగల్లో లాభం పొందుతున్నారు. కాబట్టి ఈఏడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను తెలంగాణ అగ్రకులాలు కాపాడుకోవడానికి కుల గణన సర్వేలో అగ్రకులాల జనాభాను లేనిది ఉన్నట్టుగా ఎక్కువ శాతం చూపిస్తున్నారని ప్రతిపక్షాలు, దళిత బహుజన నాయకులు రాష్ట్ర ప్రభుత్వంపై ప్రశ్నల బాణాలు కురిపిస్తున్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో సామాజిక న్యాయం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే సామాజిక న్యాయం చేస్తామని మార్పు కోసమే ఓట్లు వేయండని అడిగిన నాటి టిపిసిసి నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గెలిచాక సామాజిక న్యాయాన్ని విస్మరించాలని మేధావులు, విద్యావంతులు విమర్శిస్తున్నారు.

ఒక్కసారి పార్టీలకతీతంగా క్షుణ్ణంగా గమనిస్తే తెలంగాణ అసెంబ్లీలో జనాభా దామాషా శాతానికి మించి 40బి43 రెడ్డి ఎమ్మెల్యేలు ఉండటం గమనర్హం.ఇక భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ కి చట్టబద్ధత చేస్తామని చెప్తున్నా కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధి నిబద్ధత ఉంటే పార్లమెంటులో బీసీ లకి జనాభా దామాషా ప్రకారం సీట్లు ఉండేలా ప్రతిపక్ష పార్టీలను ఐక్యం చేసి కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ బీసీ లకు పార్లమెంటులో వారి జనాభా దామాషా ప్రకారం సీట్లు కేటాయించాలని ఎన్డీఏ ప్రభుత్వం పై ఒత్తిడి చేయాల్సిన అవసరత ఉన్నది. ఎందుకంటే దేశ జనాభాలో దాదాపు 60% వరకు ఉన్న బీసీ లకు పార్లమెంటులో తగిన సీట్లు లేకపోవడం ప్రజాస్వామ్య గణతంత్ర మరియు సహజ మానవ హక్కులకి విరుద్ధమైన అంశం.

కాబట్టి బీసీ ఎస్సీ ఎస్టీ మేధావులు, విద్యావంతులు అంతిమంగా గ్రహించాల్సిన సత్యం ఏంటంటే రాజ్యాధికారంలో ఏ కులాలు ఉంటే ఆయా కులాలకు అనుకూలంగా విధానాలు ఉంటాయి కాబట్టి అణగారిన వర్గాలు రాజ్యాధికారానికి వచ్చినప్పుడే సామాజిక రాజకీయ ఆర్థిక సాంస్కృతిక పరివర్తన సాధ్యమవుతుందనే చారిత్రక సత్యాన్ని గ్రహించాలి. అదేవిధంగా పార్టీలకతీతంగా తరతరాలుగా తెలంగాణ రాష్ట్రంలో రాజకీయపరంగా తమ ఆధిపత్యం చూపిస్తున్న రెడ్డి,రావులు ఇకనైనా పరివర్తన చెంది సామాజిక పరివర్తన దిశగా ప్రయాణిస్తూ మెజారిటీగా ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ లకు తెలంగాణ సామాజిక రాజకీయ ఆర్థిక సాంస్కృతిక రంగాల్లో ఎనలేని ప్రాముఖ్యతని ఇవ్వాల్సిన చారిత్రక అత్యవసరత దాగి ఉన్నది. అదే నేడు పార్టీలకతీతంగా అగ్రకుల నాయకులు చేయాల్సిన ధర్మం.అదే నేటి ఆధునిక మానవులుగా నైతిక విలువలు, మానవత్వం ఉన్న వ్యక్తులుగా సమాజాన్ని ఉన్నతంగా పరివర్తన చేసుకోవలసిన చారిత్రక అత్యవసరత మన ముందు ఉన్నది.



# ట్రంప్ దూకుడు భారత్‌కి మేలు చేస్తుందా?

■ అమెరికా ఫస్ట్ పేరుతో అధ్యక్షుడు దుందుడుకు ■ ప్రపంచదేశాలలో అమెరికా ఎందరికో భూతల స్వర్గం, ■ గతంలో వచ్చిన మార్పులు, నిబంధనల్లో సడలింపులతో అగ్రరాజ్యానికి ■ జీవితంలో స్థిరపడేందుకు ఎక్కువ మంది భారతీయ విద్యార్థుల ఎంపిక ఆ దేశమే ■ అమెరికన్ డిపార్ట్మెంట్ ఆఫ్ స్టేట్ ఓపెన్ డోర్స్ 2024 నివేదిక ప్రకారం భారతీయులే ఎక్కువ

తేజస్వి
హైదరాబాద్

డోనాల్డ్ ట్రంప్ ...ఇప్పుడు అమెరికాలో కన్నా ఇండియాలో ఇతర విదేశాల్లో ఎక్కువగా వినిపిస్తున్న పేరు. అమెరికా ఫస్ట్ పేరుతో ఈ అధ్యక్షుడు చేస్తున్న దుందుడుకు చర్యల వల్ల నిజంగా అమెరికాకు మేలు జరగనుందా? లేక అసలుకే మోసం వచ్చి వలసల దేశంగా పేరు పొంది ఇతర దేశాల శ్రమ,మేధతో సూపర్ పవర్ గా ఎదిగిన అమెరికా ఉనికే కష్టమైపోబోతుందా? బైడెన్ కాలంలో కూడా డిపోర్ట్ చేయడం కొత్తేమి కాదు, నిజానికి అది చట్టాన్ని అనుసరించే ఉంది. కానీ ట్రంప్ దాన్ని అమానవీయంగా చేస్తున్న తీరు మాత్రం ఒక సందేశాన్ని పంపించే ప్రక్రియే. తను ఉండగా భారతీయులకు, ఇతర దేశాలకు ఎంత కష్టంగా ఉండబోతుందో అన్న విషయాన్నీ గట్టిగా హెచ్చరించడానికే ఇదంతా కూడా! నిజానికి ఇది ఓ రకంగా ఇండియన్స్ ను మరి ముఖ్యంగా అమెరికాకు వెళ్ళే భారతీయుల్లో ఎక్కువ శాతం మంది తెలుగు వాళ్ళే ఉండటం వల్ల ఇది ఇంకా మన వాళ్ళను కలవరపెడుతున్న విషయం అయ్యింది!

అమెరికా ఎందరికో భూతల స్వర్గం, జీవితంలో స్థిరపడేందుకు ఎక్కువ మంది భారతీయ విద్యార్థులు ఎన్నుకునే మార్గం. నాణ్యమైన విద్యా, ఉద్యోగావకాశాలు ఇక్కడ లభిస్తాయన్న ఆశలు భారతీయులలో డాలర్ డ్రీమ్స్ పెరిగేలా చేశాయి. అమెరికాకు తమ పిల్లలని పంపించడానికితల్లిదండ్రులు కూడా కొట్లలో ఖర్చు పెట్టడానికి కూడా వెనుకాడకపోవడం,అమెరికాలో స్థిరపడితే లక్షలు కూడపెట్టవచ్చనే దృక్పథం ఎప్పటి నుండో బలపడింది . గత దశాబ్దం నుండి అమెరికాకు తమ పిల్లలను పంపించే తల్లిదండ్రుల సంఖ్య గణనీయంగా పెరిగింది. అమెరికా విద్యార్థి వీసాల జారీలో గతంలో వచ్చిన మార్పులు, నిబంధనల్లో సడలింపులుబీ బ్యాంకులు విద్యార్థుల విదేశి చదువులకు విరివిగా లోన్లు ఇవ్వడం, అమెరికాలో విద్యార్థుల విద్యా ప్రయాణాన్ని సులభతరం చేసిన అనేక కన్సల్టెన్సిలు, అమెరికాలో స్వేచ్చ, తమ భవిష్యత్తుపై భరోసా ఉంటుందన్న నమ్మకం విద్యార్థుల్లో కూడా బలంగా ఉండటం, తమ పిల్లలు అమెరికాలో చదువుకుంటే ఆర్థికంగా బలంగా స్థిరపడతారన్న అభిప్రాయం తల్లిదండ్రుల్లో కూడా బలపడి ఉండటంబీఇవన్ని కూడా ఈ సంఖ్య పెరగడానికి దోహదపడిన కొన్ని కారణాలు అనుకోవచ్చు.

అమెరికాలో దాదాపు నాలుగు వేల విశ్వవిద్యాలయాలు ఉండటం, ప్రపంచంలోని టాప్ వెయ్యి యునివర్సిటిల్లో 60 శాతం అమెరికాలో ఉండటం, ఇవన్ని కూడా నాణ్యమైన విద్యావకాశాల గురించి భారతీయుల్లో అంచనాలు పెరిగేలా చేసాయి. ముఖ్యంగా చైనా, భారత దేశం నుండి అమెరికాకు విద్యా, ఉద్యోగాల కోసం వెళ్ళే వారే ఎక్కువ. 2023-24 లో అమెరికాకు విదేశి విద్య కోసం వెళ్ళిన వారిలో భారతీయులు 29 శాతం ఉన్నట్టు అమెరికన్ డిపార్ట్మెంట్ ఆఫ్ స్టేట్ ఓపెన్ డోర్స్ 2024 నివేదికలో పేర్కొంది. అంతకుముందుతో పోలిస్తే ఇది 23 శాతం ఇది ఎక్కువనే ఇదే నివేదిక చెప్పడం కూడా గమనార్హం. 2022- 22 మధ్య 1.99 లక్షల మంది, 2022-23 మధ్య 2.68 లక్షల మంది, 2023-24 మధ్య 2.68 లక్షల మంది అమెరికాకు వెళ్ళిన భారతీయ విద్యార్థులని నివేదికల సమాచారం. దీనిని బట్టి గమనిస్తే ప్రతి సంవత్సరం ఈ సంఖ్య ఇప్పటివరకు పెరుగుతూనే వచ్చింది తప్ప తగ్గలేదు. అమెరికాకు వెళ్ళిన భారతీయుల్లో తెలుగు వారే 55 శాతం మంది ఉన్నారు. ఇవన్ని కూడా భారతీయుల్లో ముఖ్యంగా తెలుగు వారిలో బలపడిపోయిన డాలర్ డ్రీమ్స్ పరిధి ఎంత విశాలమైనదో స్పష్టం చేసే లెక్కలు ఇవి.

ఇదంతా ఒక వైపు కోణం. అమెరికాలో చదువుకోవడానికి వెళ్ళే విద్యార్థులకు నెలకే 80 వేల నుండి లక్ష రూపాయల వరకు ఖర్చు అయ్యే అవకాశం ఉంటుంది. ఈ సందర్భంలో కొంత మొదటి సంవత్సరం లేదా కొంత పార్ట్ టైం ఉద్యోగాలు చేసే వరకు తల్లిదండ్రులు సహకారం అందిస్తే తర్వాత పిల్లలే స్వయంగా ఆర్థిక భద్రతను ఏర్పాటు చేసుకునే వారు. ఇక్కడ విద్యార్థులకు ఎఫ్ వన్ వీసా ఇస్తుంది ప్రభుత్వం. ఇది విద్యార్థి వీసా. ఇక్కడ విద్యార్థులకు ఉద్యోగాలు చేసుకోవడానికి ఆన్ క్యాంపస్ ,ఆఫ్ క్యాంపస్ ఉద్యోగాలు ఉంటాయి. అమెరికేతర విద్యార్థులు ఆఫ్ క్యాంపస్ ఉద్యోగాలు చేయడం న్యాయబద్ధం కాదు. కానీ ఆన్ క్యాంపస్ ఉద్యోగాలు చేసుకోవచ్చు. ఇంతకుముందు వరకు కొంత మన వాళ్ళు కూడా తప్పని సరి పరిస్థితుల్లో స్టోర్స్ ,పెట్రోలియం బంక్స్ లో పని చేయడం ఇంకెన్నో చేసిన సందర్భాలు ఉన్నాయి. కానీ ఇప్పుడున్నంత కఠినంగా ఈ చట్టాలు అమలు కాలేదు. వలసల దేశంగా పేరు పొందిన అమెరికా ఇతర దేశాల నుండి వచ్చే విద్యార్థుల వల్ల కూడా దేశ సంపద సృష్టి పెంచుకుంటుంది. ఇంకోపక్క ఇప్పుడు అక్రమంగా వలస వచ్చిన వారిపై వేటు వేసే దిశలో నడుస్తున్నా వారి శ్రమదోపిడీతోనే అమెరికా ఆర్థిక పునాదులు బలపడ్డాయన్న విషయం యాదిలో వెనుకబడి ఉండొచ్చు. ఇప్పుడు మాత్రం విద్యార్థులు పని చేసే దగ్గరకు కూడా అధికారులు వచ్చి తనికిలు చేయడం వంటి చర్యలు, ఆన్ క్యాంపస్ లో ఉద్యోగాలు అందరికి దొరకని పరిస్థితులు బీ ఇవన్ని కలిపి భారత దేశంలో ఉంటున్న తల్లిదండ్రులపై ఆర్థిక భారాన్ని పెంచుతాయి. అంతే కాదు ఇది విద్యార్థులను కూడా ఎంతో ఒత్తిడికి గురి చేస్తుంది. ఒక పక్క ఎడ్యుకేషనల్ లోన్స్ చెల్లించలేక, ఇంకో పక్క తమ పోషణ చూసుకోలేక, తల్లిదండ్రులపై భారం వేయలేక నలిగిపోతున్నారు విద్యార్థులు. ఈ నేపథ్యంలోనే కొద్ది రోజుల క్రితం హనుమకొండ జిల్లాకు చెందిన 25 ఏళ్ల బండి వంశీ అనుమానాస్పద స్థితిలో ఆత్మహత్య చేసుకున్నాడు. ఇతను కాంకొర్డియా సెయింట్ పాల్ విశ్వవిద్యాలయంలో చదువుతున్నాడు. ఇంకోపక్క న్యూయార్క్ లో చదువుతున్న తుమ్మేటి సాయి కుమార్ రెడ్డి కూడా తన గదిలోనే బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ హత్యలు దేనికి సంకేతాలు? ఇంకా ఈ మరణాలకు కారణాలు తెలియరాకపోయినా సరే, ఎంతో కొంత ట్రంప్ ఎఫెక్ట్ ఉండొచ్చు కూడా!

ఇప్పుడు దీనిని ఇంకో కోణంలో చూస్తే ఇప్పుడు విద్యా,ఉద్యోగ అవకాశాలు ట్రంప్ వల్ల భారతీయ విద్యార్థులకు తగ్గిపోతే ఇక్కడ ఇంజనీరింగ్ కళాశాలలలో చదివి తర్వాత ఎక్కువ శాతం అమెరికా ఎమ్మెస్ కోసం వెళ్ళే విద్యార్థుల సంఖ్య పడిపోతుంది. ఏ హామీ లేని వాతావరణంలో బ్యాంకులు రుణాలు ఇచ్చే అవకాశాలు కూడా తగ్గొచ్చు. మొత్తం మీద ఇది ఇప్పుడు పుట్టగొడుగుల్లా పెరిగిపోతున్న ఇంజనీరింగ్ విద్యాలయల సంఖ్య తగ్గడానికి కూడా దోహదపడొచ్చు.అలాగే భారత దేశం నుండి అమెరికాకి మేధో వలసలు కూడా తగ్గొచ్చు. దీని వల్ల భారత దేశం అభివృద్ధి చెందే అవకాశం ఉండొచ్చు.అలాగే ఇతర దేశపౌరుల వల్ల ఆదాయం పొందుతున్న అమెరికాకు ఇక ఆర్థిక గండి పడొచ్చు. ఇప్పటికే డాలర్ కాకుండా వేరే స్వతంత్ర కరెన్సీ కోసం ప్రయత్నిస్తున్న బ్రిక్స్ దేశాల ప్రయత్నం సఫలికృతం కావొచ్చు. ఇప్పటికే అమెరికా ప్రవర్తనతో విసుగు చెందిన మిగిలిన దేశాలు కనుక దీనికి మూకుమ్మడిగా బహిష్కరిస్తే అప్పుడు ఈ సుప్రీమ్ పవర్ కాస్త పవర్ లెస్ గా మారిపోవచ్చు. అలాగే విద్యార్థులు భారత దేశంలో విద్య పట్లే ఆసక్తి చూపిస్తే ఇక్కడ ఉపాధి అవకాశాలు పెరగొచ్చు,భారత ఆర్థిక వ్యవస్థ ,మేధో సంపత్తి కూడా బలపడొచ్చు. మొత్తానికి ఈ ట్రంప్ దూకుడు భారతదేశాన్ని తాత్కాలికంగా ఇబ్బంది పెట్టినా శాశ్వతంగా ఒక గొప్ప శక్తిగా ఎదిగేందుకు పరోక్ష కారణమైనా ఆశ్చర్యపోనక్కరలేదు.

ఇది డాలర్ డ్రీమ్స్ కలలు కనే తల్లిదండ్రుల మనస్తత్వంలో మార్పు రావాల్సిన సమయం కూడా. చూద్దాం భవిష్యత్తులో ఈ పరిణామాలు దేనికి దారి తీస్తాయో!

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# మేబె లైన్ న్యూయార్క్ 2-ఇన్-1



కొత్త గ్లో-టు ఎసెన్షియల్ను తీర్చడానికి సిద్ధంగా ఉండండి: మేబెల్లైన్ న్యూయార్క్ యొక్క సన్కిస్సర్ హైలైటర్ %డ% బ్లష్. ఈ వినూత్న 2-ఇన్-1 అద్భుతం హైలైటర్ యొక్క ప్రకాశాన్ని మరియు బ్లష్ యొక్క వెచ్చదనాన్ని కలిపిస్తుంది, ఇది మల్టీ టాస్కింగ్ను సులభంగా చేయడానికి రూపొందించబడింది. 12 గంటల వరకు ఉండే బంగారు, లోపలి నుండి వెలిగే మెరుపును అందించే సామర్థ్యంతో, సన్కిస్సర్ మీ పగలు (లేదా రాత్రి) మిమ్మల్ని ఎక్కడికి తీసుకెళ్లినా, ప్రకాశవంతమైన లుక్కు అంతిమ సహచరుడు. ఒక్క స్వైప్ చేస్తే, మీరు మెరుస్తూ ఉంటారు.ప్రయాణంలో మెరుపు కోసం రూపొందించబడిన సన్కిస్సర్, అతి తక్కువ శ్రమతో అద్భుతమైన వెచ్చని ప్రకాశాన్ని అందిస్తుంది. దీని ఫ్లష్ డాట్ అప్లికేటర్ ఖచ్చితమైన అప్లికేషన్ మరియు దోషరహిత ముగింపును నిర్ధారిస్తుంది, అయితే కాంతిని ప్రతిబింబించే ముత్యాలతో నింపబడిన మెల్ట్-టు-స్కిన్ పిగ్మెంట్లు, రోజంతా ప్రకాశించే ప్రభావం కోసం సజావుగా మిళితం అవుతాయి. విటమిన్ %జు% తో సమృద్ధిగా ఉన్న సన్కిస్సర్, తేలికైన, హైడ్రేటింగ్ అనుభూతిని అందిస్తుంది, ఇది తేమను అందించే సౌకర్యాన్ని అందిస్తుంది. విలాసవంతమైన-ప్రేరేపిత ప్యాకేజింగ్లో ఉంచబడింది, ఇది ప్రభావవంతంగా ఉన్నంత సొగసైనది మరియు ఆచరణాత్మకమైనది.మీ వ్యానిటీ మరియు మీ బ్యాగ్ రెండింటికీ సరైనది..

బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్

# ‘హెర్ఐజన్ కేర్’

పూణే : భారతదేశంలోని ప్రముఖ ప్రైవేట్ జనరల్ ఇన్సూరర్ అయిన బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ ఈరోజు ప్రత్యేకంగా మహిళల ఆరోగ్య సంరక్షణకు సంబంధించి పెరుగుతున్న అవసరాలను తీర్చే ఆలోచనతో రూపొందించబడిన సమగ్ర హెల్త్ ఇన్సూరెన్స్ ప్రోడక్ట్ ‘HERizonకేర్’ ను ప్రారంభించింది. ఈ సమగ్ర పాలసీ తీవ్రమైన అనారోగ్యాలు, ప్రసూతి మరియు పునరుత్పత్తి ఆరోగ్యం, వెల్నెస్ మరియు మరిన్నింటి కోసం ఉపయోగపడుతుంది, మహిళలకు వారి జీవిత దశలలో ఆర్థిక భద్రతను అందిస్తుంది. %ఎజు=అఓశీఅ% కేర్ అనేది భారతదేశంలో ఒకే పాలసీలో అనేక ప్రత్యేక కవర్లను అందించే మొదటి హెల్త్ ఇన్సూరెన్స్ ప్లాన్, ఇది మహిళల ప్రత్యేక అవసరాలకు అనుగుణంగా రూపొందించబడిన సమగ్ర రక్షణను అందిస్తుంది. HERizon కేర్ రెండు సమగ్ర కవర్లను అందిస్తుంది: నిర్దిష్ట ఆరోగ్య సంరక్షణ అవసరాలను తీర్చడానికి ఆప్షనల్ కవర్లతో పాటు వీటా షీల్డ్ మరియు క్రాడిల్ కేర్.వీటా షీల్డ్ - క్రిటికల్ ఇల్నెస్ మరియు హోలిస్టిక్ వెల్నెస్ ప్రొటెక్షన్వీటా షీల్డ్ కింద, క్రిటికల్ ఇల్నెస్ కవర్ సాధారణ మరియు మహిళా-నిర్దిష్ట పరిస్థితులను కలిగి ఉన్న 34 తీవ్రమైన అనారోగ్యాల నుండి రక్షణను అందిస్తుంది.

బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ ఎండి మరియు సిఇఒ తపన్ సింఘేల్ మాట్లాడుతూ “మహిళలు మన కార్యాలయాలు, మన కుటుంబాలు మరియు మన సమాజానికి వెన్నెముక, అయినప్పటికీ వారి ఆరోగ్య అవసరాలు తరచుగా విస్మరించబడతాయి. బజాజ్ అలియంజ్ వద్ద, మేము ప్రతి అంశం-భౌతిక, మానసిక మరియు భావోద్వేగంలో వారి శ్రేయస్సు గురించి ఎక్కువ శ్రద్ధ వహిస్తాము. అందుకే మేము HERizon కేర్ను మరొక ఇన్సూరెన్స్ ప్లాన్ లాగా కాకుండా, వారి ప్రయాణంలో ప్రతి దశలోనూ మహిళలకు నిజంగా మద్దతు ఇవ్వాలనే నిబద్ధతగా రూపొందించాము. తీవ్రమైన అనారోగ్యాల నుండి దత్తత ఖర్చులు, సరోగేట్ కేర్ మరియు వంధ్యత్వ చికిత్స వరకు, మహిళలు ఎదుర్కొనే నిజమైన సవాళ్లను పరిష్కరించడానికి మేము ఈ పాలసీని ఆలోచనాత్మకంగా రూపొందించాము. %ఎజు=అఓశీఅ% కేర్ అనేది కేవలం కవరేజ్ మాత్రమే కాదుఇది సంరక్షణ, గౌరవం గురించి మరియు ఏ మహిళకి తన ఆరోగ్యం విషయంలో ఒంటరిగా అనిపించకుండా చూసుకోవడం.” ముఖ్యమని అన్నారు.

## సంతానోత్పత్తి కేంద్రంలో ఏమి చూడాలి

**డాక్టర్ సుశ్రుత, ఐవిఎఫ్ నిపుణులు , కర్నూలు**



కుటుంబంలోకి ఒక బిడ్డను స్వాగతించడం ఎన్నో జంటలకు ఒక అందమైన కల, కానీ అందరూ సహజంగా గర్భం దాల్చలేరు. తల్లిదండ్రులయ్యే ప్రయాణంలో సవాళ్లను ఎదుర్కొంటున్న వారికి, సంతానోత్పత్తి నిపుణుడిని సంప్రదించి చికిత్స ఎంపికలను అన్వేషించడం తదుపరి తార్కిక దశ అవుతుంది. అయితే, అందుబాటులో ఉన్న అనేక అవకాశాలు మరియు ప్రతి ఒక్కరూ ఇచ్చిన ఇలాంటి వాగ్దానాలను బట్టి, సరైన సంతానోత్పత్తి క్లినిక్ను ఎంచుకునే ప్రక్రియ చాలా కష్టంగా అనిపించవచ్చు. తగిన సమాచారంతో కూడిన ఎంపిక చేసుకోవడం మీ అవసరాలు మరియు అంచనాలకు అనుగుణంగా ఉండే క్లినిక్ను కనుగొనడానికి జాగ్రత్తగా పరిశీలించడం మరియు సమగ్ర పరిశోధన అవసరం.

**ప్ర: సంతానోత్పత్తి కేంద్రాన్ని ఎన్నుకునేటప్పుడు విజయ శాతం ఎంత ముఖ్యమైనది**

జ: చాలా మంది రోగులకు విజయ శాతం కీలకమైన అంశం. ఏ కేంద్రమూ ఫలితాలకు స్పష్టమైన హామీ ఇవ్వలేనప్పటికీ, అధిక విజయ శాతం తరచుగా క్లినిక్ యొక్క నైపుణ్యాన్ని మరియు అందించిన సంరక్షణ నాణ్యతను సూచిస్తాయి. మీ వయస్సు లేదా వైద్య పరిస్థితికి ప్రత్యేకమైన విజయ శాతం గురించి అడగడం చాలా అవసరం. అయితే, అవాస్తవ హామీలను ప్రకటించే కేంద్రాల గురించి జాగ్రత్తగా ఉండండి - సంతానోత్పత్తి చికిత్సలలో అనేక రకాలు ఉంటాయి.

ప్ర: సంతానోత్పత్తి కేంద్రంలో నైపుణ్యం మరియు అనుభవం ఎందుకు ముఖ్యమైనవి?

జ: విజయవంతమైన సంతానోత్పత్తి చికిత్సలకు నైపుణ్యం మరియు అనుభవం వెన్నెముక. తగిన అర్హతలు కలిగిన వైద్యులు, పిండ శాస్త్రవేత్తలు మరియు సహాయక సిబ్బందితో కూడిన బృందంతో కూడిన కేంద్రాన్ని వెతకండి. విభిన్న కేసులను నిర్వహించడంలో సంవత్సరాల తరబడిన అనుభవం, సంక్లిష్ట పరిస్థితులలో కూడా బృందం ఉత్తమ సంరక్షణను అందించగలదని నిర్ధారిస్తుంది. బలమైన వైద్య బృందం రోగులకు వారి భావోద్వేగ ప్రయాణంలో విశ్వాసం మరియు నమ్మకాన్ని తెస్తుంది.

ప్ర: అధునాతన సాంకేతికత విజయ శాతం ను ఎలా మెరుగుపరుస్తుంది?

జ: సంతానోత్పత్తి విజయంలో అధునాతన సాంకేతికత కీలక పాత్ర పోషిస్తుంది. క్లీన్రూమ్ ల్యాబ్లు (క్లాస్ 1000), ఎంబ్రియో ట్రాకింగ్ కోసం ఆర్ఐ విట్నెస్ సిస్టమ్లు మరియు ల్యాబ్ పరిస్థితులను పర్యవేక్షించడానికి జిట్రిక్స్ అలారం సిస్టమ్లు వంటి అత్యాధునిక ప్రయోగశాలలతో కూడిన కేంద్రాలు అత్యున్నత భద్రత మరియు నాణ్యతా ప్రమాణాలను నిర్ధారిస్తాయి. సహజ వాతావరణాన్ని అనుకరించే మరియు పిండం యొక్క సాధ్యతను మెరుగుపరిచే కె ఇంక్యుబేటర్ల వంటి సాధనాలు కూడా కీలకమే!

ప్ర: ఖర్చు ఒక ప్రధాన పరిశీలనగా ఉండాలా?

జ: నాణ్యమైన సంరక్షణ ప్రాధాన్యతగా ఉండాలి, కానీ ఖర్చు కూడా చాలా మంది రోగులకు నిస్సందేహంగా కీలకమైన అంశం. రోగిని బట్టి చికిత్సలు మారుతూ ఉంటాయి కాబట్టి, పూర్తి ప్యాకేజీ ధరను మీరు అర్థం చేసుకున్నారని నిర్ధారించుకోండి. సౌకర్యవంతమైన చెల్లింపు ప్లాన్స్ ఉన్న క్లినిక్స్ కోసం చూడండి. అలాగని తక్కువ ఖర్చు కోసం నాణ్యతతో రాజీ పడే క్లినిక్ల కోసం వెదకవద్దు. అధిక ప్రమాణాలతో కూడి, తక్కువ ధరల లో సేవలను అందించే హాస్పిటల్ ను ఎంచుకోండి.

ప్ర: క్లినిక్ను ఎంచుకోవడంలో సౌకర్యం మరియు మద్దతు ఏ పాత్ర పోషిస్తాయి?

జ: సంతానోత్పత్తి చికిత్స యొక్క భావోద్వేగ అంశాన్ని విస్మరించరాదు . స్వాగతించే మరియు సహాయక వాతావరణం అవసరం. కౌన్సెలింగ్ సేవలు, రోగి విద్య సెషన్లు మరియు కరుణాపూర్వక విధానం అందించే కేంద్రాలు ప్రయాణాన్ని తక్కువ భారంగా చేస్తాయి, తద్వారా విజయ రేటును మెరుగుపరచడంలో సహాయపడతాయి.

ప్ర: పురుష మరియు స్త్రీ చికిత్సలను అందించే కేంద్రాన్ని ఎంచుకోవడం మంచిదా?

జ: వంధ్యత్వం అనేది పురుష మరియు స్త్రీ భాగస్వాములిద్దరికీ ఒక సమస్య. అందువల్ల, పురుష మరియు స్త్రీ వంధ్యత్వానికి చికిత్సలను అందించే సమగ్ర సంతానోత్పత్తి కేంద్రం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఒకే చోట అన్ని సేవలను కలిగి ఉండటం లాజిస్టికల్ సవాళ్లను తగ్గిస్తుంది మరియు చికిత్సకు సమన్వయ విధానాన్ని నిర్ధారిస్తుంది. %×జూ×, ఎజుూూ%, జన్యు పరీక్ష మరియు హిస్టెరోస్కోపీ వంటి అధునాతన విధానాల నుండి %×ఖ×% మరియు %×ఎఖీ% వరకు, అన్ని సేవలు కలిగిన కేంద్రం సంతానోత్పత్తి సంరక్షణ యొక్క ప్రతి అంశాన్ని పరిష్కరించగలదు. %×ఎఖీ%, ఒక తృతీయ చికిత్సగా, సాధారణంగా ఇతర, తక్కువ ఇన్వాసివ్ అవకాశాలు విజయవంతం కానప్పుడు, అధునాతన పద్ధతుల ద్వారా ఆశను అందించినప్పుడు సిఫార్సు చేయబడుతుంది.

# ఎయిర్ టెల్ పేమెంట్స్ బ్యాంక్ రియల్ టైమ్ ఏపిఐ ఇంటిగ్రేషన్

ఎయిర్ టెల్ పేమెంట్స్ బ్యాంక్ కస్టమర్ సెక్యూరిటీని బలోపేతం చేయడానికి %×%4 సి రియల్ టైమ్ ఏపిఐ ఇంటిగ్రేషన్ తో ప్రత్యక్ష ప్రసారం చేసిన మొదటి పేమెంట్స్ బ్యాంక్గా అవతరించింది.

కస్టమర్ భద్రతను పెంపొందించడాని కి, ఎయిర్ టెల్ పేమెంట్స్ బ్యాంక్ తన సిస్టమ్లను నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ -సిటిజెన్ ఫైనాన్షియల్ సైబర్ ఫ్రాడ్ రిపోర్టింగ్ అండ్ మేనేజ్మెంట్ సిస్టమ్ తో విజయవంతంగా అనుసంధానించింది. ప్రోగ్రామింగ్ ఇంటర్ఫేస్ ఎయిర్టెల్ పేమెంట్స్ బ్యాంక్ మొదటి నాలుగు బ్యాంకులలో ఒకటి-మరియు భారతదేశంలో మొదటి చెల్లింపుల బ్యాంక్-ఈ ఏకీకరణను అమలులోకి తెచ్చింది, ఆర్థిక మోసాలకు వ్యతిరేకంగా పోరాడటానికి మరియు కస్టమర్ ప్రయోజనాలను కాపాడటానికి దాని నిబద్ధతను బలోపేతం చేస్తుంది. ఈ అధునాతన ఏపిఐ ఇంటిగ్రేషన్ 1930 హెల్ప్లైన్తో సహా %×%4 సి , నేషనల్ సైబర్క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ ద్వారా చేసిన ఫిర్యాదులకు ప్రతిస్పందనగా బ్యాంక్ గతంలో చేపట్టిన మాన్యువల్ చర్యలను ఆటోమేట్ చేస్తుంది ఎయిర్ టెల్ పేమెంట్స్ బ్యాంక్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ గణేష్ అనంతనారాయణన్ మాట్లాడు తూ: “ఎయిర్టెల్ పేమెంట్స్ బ్యాంక్ లో, మేము చేసే ప్రతి పనిలో కస్టమర్ భద్రత ఉంటుంది. %×%4 సి , హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖతో మా ఏకీకరణ ఆర్థిక మోసాలకు వ్యతిరేకంగా పోరాటంలో ముందుకు సాగడానికి మా నిబద్ధతను ప్రదర్శించడమే కాకుండా, మోసపూరితమైన %జజ=% నివేదికపై నిజ-సమయ రిపోర్ట్ నేరాల పరిష్కారానికి హామీ ఇస్తుంది. ఇంటిగ్రేషన్ మా కస్టమర్లను రక్షించడానికి రూపొందించిన మా భద్రతా పరిష్కారాల సూట్ను మరింత బలపరు-స్తుందన్నారు.

# సామ్సంగ్ గెలాక్సీ ఎస్ 25 కోసం కస్టమర్ల క్యూ



గురు గ్రామ్ : భారతదేశంలోని అతిపెద్ద ఎలక్ట్రానిక్స్ కంపెనీ అయిన సామ్ సంగ్, భారతదేశంలో తమ ప్రతిష్టాత్మక గెలాక్సీ ఎస్ 25 సిరీస్కు రికార్డు స్పందనను పొందిందని, ఫలితంగా 430,000 కంటే ఎక్కువ ప్రీ-ఆర్డర్లు వచ్చాయని తెలిపింది. భారతదేశంలో గెలాక్సీ ఎస్ 24 సిరీస్తో పోలిస్తే గెలాక్సీ ఎస్ 25 సిరీస్ కోసం ప్రీ-ఆర్డర్లు 20% ఎక్కువ గా వచ్చాయి.

“గెలాక్సీ ఎస్ 25 అల్ట్రా, గెలాక్సీ ఎస్ 25o మరియు గెలాక్సీ ఎస్ 25 స్మార్ట్ఫోన్లు సామ్సంగ్ ఇప్పటివరకు సృష్టించిన అత్యంత సహజమైన మరియు సందర్భోచిత మొబైల్ అనుభవాలతో నిజమైన ఏఐ సహచరులుగా కొత్త ప్రమాణాన్ని నిర్దేశించాయి. గెలాక్సీ ఏఐ వినియోగంలో ముందంజలో ఉన్న యువ, సాంకేతిక పరిజ్ఞానం ఉన్న వినియోగదారులలో గెలాక్సీ ఎస్ 25 సిరీస్కు అధిక డిమాండ్ ఉంది. ఈ సంవత్సరం, మేము మా ఫ్లాగ్షిప్ డిస్ట్రిబ్యూషన్ నెట్వర్క్ను 17,000 అవుట్లెట్లకు విస్తరించాము, ఇది చిన్న నగరాల్లో డిమాండ్ను పెంచుకోవడానికి మాకు సహాయపడింది ”అని సామ్సంగ్ ఇండియా %MX% డివిజన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రాజు పుల్లన్ అన్నారు

# బాలు ఫార్జ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ మూడో త్రైమాసిక ఆర్థిక ఫలితాలు



ముంబై, : బాలు ఫార్జ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఒక ప్రముఖ ప్రెసిషన్ ఇంజినీరింగ్ మరియు తయారీ కంపెనీ, తన అన్-ఆడిటెడ్ కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలను 7 ఫిబ్రవరి 2025 న జరిగిన బోర్డు సమావేశంలో 31 డిసెంబర్ 2024 న ముగిసిన త్రైమాసికానికి ఆమోదించింది.

73.91% వృద్ధి సాధించి, ఆపరేషన్ల నుండి ఆదాయం 2,557.83 మిలియన్ రూపాయలకు చేరింది, ఇది 1,470.75 మిలియన్ రూపాయల నుండి పెరిగింది ప్రత్యేక ఇంజినీరింగ్ ఉత్పత్తుల కొరకు నిరంతర అభ్యాసం మరియు డిమాండ్ పెరుగుదల కారణంగా.

బాలు ఫార్జ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ త్రిమాన్ చందోక్ మాట్లాడుతూ “మేము 25 మూడో త్రైమాసికంలో 73.91% వృద్ధి సాధించి, ఆదాయంరూ 2,557.83 మిలియన్గా చేరుకున్నామని, ఇది ప్రత్యేక ఇంజినీరింగ్ ఉత్పత్తుల కోసం బలమైన డిమాండ్ కారణంగా సాధించబడింది. ఈబిటిడిఏ 106.95% పెరిగి రూ 677.00 మిలియన్గా నిలిచింది, ఇది INR 327.14 మిలియన్కు పోలిస్తే, మార్జిన్లు 422 బీపీఎస్ పెరిగి 22.24% నుండి 26.47%కి పెరిగాయి, ఇది ఆపరేషనల్ సామర్థ్యాలు మరియు అధిక మార్జిన్ గల ఉత్పత్తులపై దృష్టి పెడుతున్నందున సాధించబడింది. పాట్ 134.09% పెరిగి రూ 252.07 మిలియన్ నుండి INR 590.06 మిలియన్కు చేరింది, పాట్ మార్జిన్లు 528 బీపీఎస్ పెరిగి 16.95% నుండి 22.24%కి పెరిగాయి.” ఈ ఫలితాలు మా మన్నికైన వ్యాపార మోడల్ బలమైన మార్కెట్ స్థాయి ప్రతిష్టను ప్రతిబింబిస్తాయి, ఇది కొనసాగించిన వృద్ధికి దారి తీస్తుంది. మా విజయం పోర్ట్ఫోలియో విస్తరణ, క్లయింట్ వైవిధ్యం మరియు కీలక రంగాలలో పరిష్కారాలను అందించడం వంటి వ్యూహాల వల్ల సాధ్యమైంది. భారత ఫార్జింగ్ పరిశ్రమ చైనాం1 మరియు యూరప్ం1 లాభాలను పొందుతున్నం దున, బాలు ఫార్జ్ నవీనత మరియు భాగస్వా మ్యాలై పై పెట్టుబడులు పెట్టి స్థిరమైన వృద్ధి మరియు గ్లోబల్ విస్తరణకు కట్టుబడి ఉంది.” అన్నారు.

# ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీసులకు 60 మారుతీ సుజుకీ జిమ్నీ వాహనాలు




న్యూఢిల్లీ,: మారుతీ సుజుకి ఇండియా లిమిటెడ్ ఈ ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ కి 60 జిమ్నీ వాహనాలను అందజేస్తున్నట్లు ప్రకటించింది, ఇది జిమ్నీని సెంట్రల్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్స్ లోకి మొదటిసారిగా చేర్చడం గుర్తుగా ఉంది. ఈ వాహనాలు లేహ్-లడఖ్ మరియు అరుణాచల్ ప్రదేశ్ సరిహద్దు ప్రాంతాలలో మోహరించబడతాయి. ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ అడిషనల్ డైరెక్టర్ జనరల్ (హెచ్క్యూ) శ్రీ అబ్దుల్ ఘనీ మీర్ ( , మారుతీ సుజుకీ మార్కెటింగ్ %డ% సేల్స్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మిస్టర్ పార్థో బెనర్జీ సమక్షంలో న్యూ ఢిల్లీలోని ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఈ అప్పగింత కార్యక్రమం జరిగింది.

భారతదేశంలోని కొన్ని అత్యంత సవాలుగా ఉన్న భూభాగాలలో పనిచేస్తుంది, అధిక-ఎత్తులో ఉన్న హిమాలయ ప్రాంతాలలో తీవ్రమైన వాతావరణ పరిస్థితులు మరియు చలికాలంలో ఉష్ణోగ్రతలు -45 డిగ్రీల సెల్సియస్ వరకు పడిపోతాయి. వారి కార్యకలాపాలు హిమానీనదాలు, మంచుతో కప్పబడిన పర్వతాలు మరియు కఠినమైన ప్రకృతి దృశ్యాలను కలిగి ఉంటాయి. ఇటువంటి రిమోట్ మరియు తరచుగా యాక్సెస్ చేయలేని ప్రదేశాలకు ధృడమైన వాహనాలు అవసరం.నిరూపితమైన ఆఫ్-రోడ్ సామర్థ్యాలతో, జిమ్నీ అటువంటి విపరీతమైన పరిస్థితులకు బాగా సరిపోతుంది. ఈ వాహనాలు ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ సిబ్బందికి పెట్రోలింగ్, సరిహద్దు కాపలా మరియు అధికారులు మరియు దళాల కదలికలో మద్దతు ఇస్తాయి.

మారుతీ సుజుకి ఇండియా లిమిటెడ్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (మార్కెటింగ్ %డ% సేల్స్) మిస్టర్ పార్థో బెనర్జీ మాట్లాడుతూ, “ఈ రోజు మనం జిమ్నీని ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ కి డెలివరీ చేస్తున్నందుకు మారుతి సుజుకికి గర్వకారణం. ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ సిబ్బంది మన దేశాన్ని అంకితభావంతో రక్షించే కఠినమైన సరిహద్దు భూభాగాలను నావిగేట్ చేయడానికి జిమ్నీ అనువైన వాహనం. జిమ్నీ, ‘నెవర్ టర్న్ బ్యాక్’ అనే ట్యాగ్లైన్తో యూనిఫాంలో ఉన్న మన వీర సైనికుల సంకల్పం మరియు పరాక్రమాన్ని కూడా ప్రతిధ్వనిస్తుంది. మారుతి సుజుకి సాయుధ దళాలతో దీర్ఘకాల అనుబంధాన్ని కలిగి ఉంది, వారికి వారు విశ్వసించగలిగే వాహనాలను అందజేస్తుంది. మారుతీ సుజుకి జిప్సీ దశాబ్దాలుగా సాయుధ దళాలకు విశ్వసనీయ సహచరుడిగా ఉంది మరియు ఇప్పుడు జిమ్నీతో, సరిహద్దుల్లోని మా సైనికులకు మద్దతుగా మేము ఈ వారసత్వాన్ని ముందుకు తీసుకువెళుతున్నాము. అంతర్జాతీయంగా ప్రశంసలు పొందిన ఆల్-టెరైన్ సామర్థ్యంతో, మారుతి సుజుకి జిమ్నీ, మన గొప్ప దేశాన్ని రక్షించే హీరోలకు సహాయం చేయడానికి పైన మరియు దాటి వెళ్లడానికి మా నిబద్ధతను సూచిస్తుంది. అన్నారు.

# అమెజాన్.ఇన్లో వాలెంటైన్స్ డే స్టోర్



బెంగళూరు , 2025: అమెజాన్.ఇన్ లో ప్రత్యేకంగా క్యూరేటెడ్ వాలెంటైన్స్ డే స్టోర్తో ప్రేమను అన్ని రూపాల్లో జరుపుకోండి. విభిన్నమైన తాజా పువ్వుల కలగలుపు నుండి టైంలెస్ చాక్లెట్లు, స్టైలిష్ యాక్సెసరీలు, విలాసవంతమైన ట్రీట్లు మరియు ప్రత్యేక క్షణాలను స్మరించుకోవడానికి హృదయపూర్వకమైన జ్ఞాపకాల వరకు విస్తృత ఎంపికలు ఉన్నాయి. ఇవన్నీ మీ ప్రియమైనవారి డోర్ స్టెప్కు పంపిణీ చేయబడతాయ.

## సీనియర్ సిటిజన్ల కోసం ఐడిఎఫ్సి ఫస్ట్ బ్యాంక్ ప్రత్యేక ప్యాకేజీ

ముంబై -సమాజంలోని వయోధికుల వినూత్న ఆర్థిక అవసరాలను తీర్చడానికి ప్రత్యేకంగా రూపొందించబడిన ప్రత్యేకమైన బ్యాంకింగ్ ఉత్పత్తులు మరియు సేవలను ఐడిఎఫ్సి ఫస్ట్ బ్యాంక్ ఆవిష్కరించింది.ఈ ఆఫర్లలో సీనియర్ సిటిజన్ సేవింగ్స్ ఖాతా మరియు సీనియర్ సిటిజన్ ఫిక్స్డ్ డిపాజిట్లు ఉన్నాయి. ఈ ముఖ్యమైన కస్టమర్ విభాగానికి ఉన్నతమైన, సురక్షితమైన మరియు అనుకూలీకరించిన ఆర్థిక పరిష్కారాలను అందించడానికి బ్యాంక్ నిబద్ధతను ఇది పునరుద్ఘాటిస్తుంది.

ఈ కార్యక్రమం కింద, బ్యాంక్ తమ మొబైల్ బ్యాంకింగ్ యాప్లో ‘సీనియర్ సిటిజన్ స్పెషల్స్’ అనే ప్రత్యేక ఫీచర్ను ప్రవేశపెట్టింది. ఈ ఫీచర్ సీనియర్ సిటిజన్లకు ఈ దిగువ ప్రయోజనాలను అందిస్తుంది

సీనియర్ సిటిజన్ల కోసం బ్యాంక్ ఆఫర్లపై రిటైల్ లయబిలిటీస్ %డ% బ్రాంచ్ బ్యాంకింగ్ కంట్రీ హెడ్ - చిన్మయ్ ధోబ్లే మాట్లాడుతూ, “మేము మా సీనియర్ సిటిజన్లను ప్రత్యేకంగా పరిగణించాలనుకుంటున్నాము మరియు సీనియర్ సిటిజన్ల కోసం ప్రత్యేకమైన మరియు వినూత్నమైన ఆఫర్లను ప్రకటించడానికి మేము సంతోషిస్తున్నామన్నారు.

## సిగ్నిఫై బ్రాండ్ అంబాసిడర్గా రష్మిక మందన్న




లైటింగ్లో ప్రపంచ అగ్రగామి సిగ్నిఫై , డైనమిక్ సూపర్స్టార్, నేషనల్ క్రష్ రష్మిక మందన్నను బ్రాండ్ అంబాసిడర్గా నియమించుకుని, తన అనుబంధాన్ని ప్రకటించింది. వేసవి కాలానికి ముందస్తుగా చేసుకున్న ఈ భాగస్వామ్యం, సిగ్నిఫై ఆవిష్కరణ, ఇంధన సామర్థ్యం మరియు వినియోగదారు కేంద్రీకృత నిబద్ధతను బలోపేతం చేస్తుంది. తన అద్భుతమైన ప్రదర్శన లు, శైలి, పాన్-ఇండియా ఆకర్షణతో గుర్తింపు దక్కించుకున్న రష్మిక మందన్నతో, సిగ్నిఫై దేశ వినియోగ కథలో ప్రముఖ పాత్ర పోషిస్తూ, యువతను ఆకట్టుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ భాగస్వామ్యం ఒక కొత్త అధ్యాయాన్ని సూచిస్తుంది. ఇది భారతదేశంలోని వినియోగదారులను ప్రేరేపించేందుకు, వేడుక చేసుకునేందుకు మరియు వారితో నిమగ్నమయ్యేదుకు బ్రాండ్ నిబద్ధతను బలపరుస్తుంది.

ఈ భాగస్వామ్యం గురించి సిగ్నిఫై గ్రేటర్ ఇండియా సీఈఓ మరియు మేనేజింగ్ డైరెక్టర్ సుమిత్ జోషి మాట్లాడుతూ, “సిగ్నిఫైలో, మా Brighter-LivesBetterWorld దృష్టికి అనుగుణంగా మా వినియోగదారులకు అత్యుత్తమ ఆవిష్కరణలను తీసుకురావడంలో పట్ల మేము విశ్వాసాన్ని కలిగి ఉన్నాము. మా ఎకోలింక్, ఫిలిప్స్ బ్రాండ్లకు బ్రాండ్ అంబాసిడర్గా రష్మిక మందన్నను సిగ్నిఫై కుటుంబానికి స్వాగతిస్తున్నందుకు మేము సంతోషిస్తున్నాము. ఆమె శక్తివంతమైన వ్యక్తిత్వం, ఆమె చేస్తున్న పని పట్ల నిబద్ధతకు మా ఆవిష్కరణ, అత్యున్నత నాణ్యత, తరతరాలుగా కొనసాగడం అనే సూత్రాలతో కచ్చితంగా సరిపోతాయి. ఆమెతో మా కొనసాగనున్న అనుబంధాన్ని దేశవ్యాప్తంగా ఉన్న వినియోగదారులు ఇష్టపడతారని మేము ధీమాతో ఉన్నాము” అని పేర్కొన్నారు.

సిగ్నిఫై గ్రేటర్ ఇండియాలో ప్రభుత్వ మార్కెటింగ్, వ్యూహం, ప్రభుత్వ వ్యవహారాలు మరియు సీఎస్ఆర్- హెడ్ నిఖిల్ గుప్తా తమ వ్యూహాలను వివరిస్తూ, “రష్మిక మందన్న, తన డైనమిక్ ఉనికి మరియు సమగ్రతతో, సిగ్నిఫై సమర్థించే విలువలను నిజంగా ప్రతిబింబిస్తుంది. ఈ భాగస్వామ్యం యువతను ఆకట్టుకునేందుకు సిగ్నిఫై ప్రయాణంలో ఒక కొత్త మైలురాయిని సూచిస్తుంది. రష్మిక భాగస్వామ్యం ఉండడంతో, భారతీయ వినియోగదారులతో మా ఎంగేజ్మెంట్ను మరింత మెరుగుపరచేందుకు, మా కొత్త హై ఎనర్జీ వేసవి ప్రచారంతో సీజన్ను ప్రారంభించాలని మేము ఎదురుచూస్తున్నాము” అని వివరించారు.

# ఇన్ఫ్లుయెన్సర్ డిస్ క్లోజర్ మార్గదర్శకాలను ఉల్లంఘిస్తున్న డిజిటల్ స్టార్లు

ముంబై, : అడ్వర్టైజింగ్ స్టాండర్డ్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా టాప్ ఇన్ఫ్లుయెన్సర్ కంప్లయన్స్ స్కోర్కార్డ్ను విడుదల చేసింది, భారతదేశంలోని టాప్ 100 డిజిటల్ స్టార్లలో 69% సోషల్ మీడియాలో ప్రభావశీలుల కోసం మార్గదర్శకాలను పాటించడంలో విఫలమయ్యారని వెల్లడించింది. డిజిటల్ మీడియాలో ఇన్ఫ్లుయెన్సర్ల ప్రకటనల కోసం %ూాజ×% మార్గదర్శకాల ప్రకారం మాత్రమే కాకుండా సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ ( మార్గదర్శకాల ప్రకారం కూడా ఏదైనా మెటీరియల్ కనెక్షన్ విషయంలో ప్రముఖమైన మరియు మిస్-మిస్ బహిర్గతం తప్పనిసరి.

సెప్టెంబర్ మరియు నవంబర్ 2024 మధ్య ఇన్స్టాగ్రామ్ మరియు యూట్యూబ్లో ఫోర్బ్స్ ఇండియా యొక్క టాప్ 100 డిజిటల్ స్టార్స్ 2024లో ఉన్న ఇన్ఫ్లుయెన్సర్ల బ్రాండ్-ప్రమోషన్ పోస్ట్లను అధ్యయనం విశ్లేషించింది. ఈ ఇన్ఫ్లుయెన్సర్లు 110 మిలియన్లకు పైగా చేరుకోవడంతో ఇండస్ట్రీ ట్రెండ్లను సెట్ చేసి ఇతర ఇన్ఫ్లుయెన్సర్లకు రోల్ మోడల్లుగా నిలిచారు. అయితే, అన్వేషణలు ప్రకటనల పారదర్శకతలో ఆందోళన కలిగించే అంతరాలను హైలైట్ చేస్తాయి, ఇన్ఫ్లుయెన్సర్ క్యాంపెయిన్లలో నాన్-కంప్లైంట్ ప్రాక్టీసుల గురించి ఆందోళనలను లేవనెత్తుతున్నాయి. రెగ్యులేటరీ పర్యవసానాలను నివారించడానికి సమ్మతి అవసరాలకు అనుగుణంగా ప్రకటనకర్తలు, ఏజెన్సీలు మరియు ఇన్ఫ్లుయెన్సర్ల నుండి తక్షణ చర్య తీసుకోవాలని ఫలితాలు కోరుతున్నాయి. %జజూూ% మార్గదర్శకాలు నిర్దేశించిన పద్ధతిలో మెటీరియల్ కనెక్షన్ను బహిర్గతం చేయడంలో విఫలమైతే చట్టం ప్రకారం కఠినమైన జరిమానాలు విధించవచ్చని ప్రత్యేకంగా పేర్కొనడం గమనించదగ్గ విషయం.

పరిశీలించిన 100 పోస్టులలో, 29% తగిన ప్రకటనలను కలిగి ఉన్నాయిబీ ఇన్ఫ్లుయెన్సర్లు మెటీరియల్ కనెక్షన్ లేని సాక్ష్యాలను అందించగలిగినందున 2% కేసులు కొట్టివేయబడ్డాయి. 69% కేసులలో, బహిర్గతం కాని ఉల్లంఘనలు నిర్ధారించబడ్డాయి.

56.8% ఉల్లంఘనలు బహిర్గతం లేబుల్ లేకపోవడానికి సంబంధించినవి మరియు 43.2% కేసులు బహిర్గతం హ్యాష్ట్యాగ్లలో పూడ్చివేయబడినవి 69 కేసులలో 59 కేసులలో, నాన్-కంప్లైంట్ ఇన్ఫ్లుయెన్సర్లు పోటీ లేకుండా తమ పోస్ట్లను సరిదిద్దడానికి అంగీకరించారు, 4 కేసులు జ్యూరీ సిఫార్సుల తర్వాత సరిదిద్దడానికి అంగీకరించాయి మరియు 5 (7%) కేసులు పాటించని కారణంగా సమాచార %డ% ప్రసార మంత్రిత్వ శాఖ కి నివేదించబడ్డాయి. ఒక సందర్భంలో, సమ్మతి నిర్ధారణ కోసం వేచి ఉంది.

ఫ్యాషన్ %డ% లైఫ్ స్టైల్ (27.5%), టెలికాం ఉత్పత్తులు (21.7%), మరియు పర్సనల్ కేర్ (13%) రంగాలు మొదటి మూడు ఉల్లంఘించేవారిగా నిలిచాయి మరియు 62% ఉల్లంఘనలకు కారణమయ్యాయి.

# ట్రంప్ కు ఫెడరల్ కోర్టు షాక్..

వాషింగ్టన్ : ప్రపంచంలోని అతిపెద్ద సహాయ సంస్థ అయిన 'అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ'లోని ఉద్యోగులను సెలవుపై పంపిస్తూ అధ్యక్షుడు ట్రంప్ ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. తాజాగా వీటికి బ్రేక్ పడింది. అమెరికాలోని ఫెడరల్ న్యాయమూర్తి కార్ల్ నికోల్స్ ట్రంప్ ఆదేశాలను తాత్కాలికంగా నిలిపివేశారు.

ట్రంప్ నిర్ణయంతో విదేశాలలోని యూఎస్ఏఐడీ ఉద్యోగులు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని అసోసియేషన్, అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్ గవర్నమెంట్ ఉద్యోగులు వాదించారు. ఈ వాదనలతో కోర్టు ఏకీభవించింది. దీంతో ట్రంప్ ఆదేశాలను తాత్కాలికంగా నిలిపివేస్తునట్లు జడ్జి పేర్కొన్నారు. అంతేకాక.. ఇప్పటికే సెలవులో ఉన్న యూఎస్ఏఐడీ సిబ్బందిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఆదేశించారు. అంతకుముందు 'యూఎస్ఏఐడీని మూసివేయాలి' అంటూ ట్రంప్ ట్రూత్ సోషల్ వేదికగా రాసుకొచ్చారు.యూఎస్ఏఐడీలో 10 వేల మందికి పైగా ఉద్యోగులు ఉన్నారు. ఈ సంఖ్యను 300 దిగువకు తీసుకురావాలని సూచిస్తున్నారు. కేవలం 294 మంది మాత్రమే ఏజెన్సీలో పనిచేసేలా ట్రంప్ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. అందులోభాగంగా 30 రోజుల్లోగా వారంతా ఇళ్లకు తిరిగి వెళ్లాలని ఆదేశించారు. ఆదేశాలకు ముందు ఈ సహాయ సంస్థను తీవ్రవాద ఉన్మాదులు నడుపుతున్నారని, వాళ్లందరినీ వెళ్లగొట్టేస్తానని ట్రంప్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అటు డోజ్ విభాగ సారథి, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ కూడా దీనిపై మాట్లాడుతూ.. యూఎస్ఏఐడీ నేరగాళ్ల సంస్థ అని ఆరోపించారు. దాదాపు 120 దేశాలకు మానవతా దృక్పథంతో సహాయం చేయడానికీ, ఆ దేశాల అభివృద్ధికీ, భద్రతకూ నిధులు సమకూర్చడానికీ యూఎస్ఏఐడీను నెలకొల్పారు. ఈ సంస్థ వందల కోట్ల డాలర్లను సహాయంగా అందిస్తోంది.



# మొన్న హర్యానా, నిన్న మహారాష్ట్ర, నేడు ఢిల్లీ - బిజేపి హేట్రిక్

- 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ కోటపై ఎగిరిన కాషాయజెండా
- ఓటమి పాలైన పలువురు ఆప్ అగ్రనేతలు
- ఆప్ కంచుకోటలను బద్దలుకొట్టిన బీజేపీ అభ్యర్థులు
- ఎగ్జిట్పోల్స్ అనుగుణంగానే ఎన్నికల ఫలితాలు

ఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో కమలం వికసించింది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ భారీ విజయాన్ని దక్కించుకుంది. పార్టీ కార్యకర్తలు, నేతలు ఆయా ప్రాంతాల్లో సంబురాలు చేసుకుంటున్నారు. పార్టీ ఆఫీస్ వద్ద నేతలు బాణాసంచా కాల్చి, పార్టీ జెండాలు, మోదీ ఫొటోలు పట్టుకుని, డ్యాన్సులు చేస్తూ సంబరాల్లో మునిగిపోయారు. ఇక దాదాపు 27ఏళ్ల తర్వాత మళ్లీ బీజేపీ అధికారంలోకి రానుండడంతో పార్టీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి. హోరాహోరీగా సాగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో (%ణవశ్రీష్త్రఉ ాాంంవఎశ్రీఎ జుశ్రీవషఱశీఅం%) బీజేపీ (%దీజూ%) ఘనవిజయం సాధించింది. 70 అసెంబ్లీ స్థానాల్లో అధికారానికి అవసరమైన మెజారిటీ మార్క్ 36 స్థానాలను సునాయాసంగా దాటేసి 48 స్థానాలను గెలుచుకుంది. 22 స్థానాలతో ఆమ్ ఆద్మీ పార్టీ (%ూూూ%) రెండో స్థానంలో నిలిచింది. కాంగ్రెస్ (%జశీఅస్త్రతీవంం%) పార్టీ వరుసగా మూడోసారి కూడా ఒక్కసీటు కూడా గెలుచు కోకుండా హ్యాట్రిక్ 'జీరో'లతో చతికిలపడింది. బీజేపీ ఘనవిజయంతో 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో అధికార పగ్గాలు చేపట్టబోతోంది.

సామాన్యుడినంటూ రాజకీయాల్లోకి వచ్చిన అరవింద్ కేజ్రీవాల్ 2015, 2026లో భారీ అధిక్యతతో అధికారం కొనసాగించగా, ఈసారి ముందస్తు ఎన్నికల ప్రచారం, అభ్యర్థుల జాబితాల విడుదల, మరిన్ని ఉచిత హామీ పథకాలు ప్రకటించినప్పటికీ బీజేపీ వ్యూహాత్మక ప్రచారంతో కోలుకోలేని దెబ్బకొట్టింది. 2025లో టార్గెట్ ఫిక్స్ చేసుకుని మరీ మోదీ, అమిత్షా టీమ్ అనుకున్న లక్ష్యం సాధించింది. ఢిల్లీ ఎన్నికలకు ముందే బడ్జెట్ను (ఫిబ్రవరి 1)న బడ్జెట్ ప్రవేశపెట్టడం, మధ్యతరగతి వర్గానికి ఊరట కలిగించడం సహా అందుబాటులో ఉన్న అవకాశాలన్నింటినీ బీజేపీ ఉపయోగించుకుంది. దేశంలోనే కేజ్రీవాల్ అంత అవినీతిపరుడు, అబద్ధాలకోరును చూడలేదంటూ లిక్కర్ స్కామ్, శీష్ మహల్ వివాదాన్ని సమర్థవంతంగా ప్రచారం చేసింది. బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటికీ ఢిల్లీలో అమల్లో ఉన్న పథకాలను కొనసాగిస్తామని భరోసా ఇచ్చింది. యమునా జలాల్లో బీజేపీ విషం కలిగిందంటూ కేజ్రీవాల్ చివరి నిమిషంలో చేసిన ఆరోపణలను సైతం అంతే ధీటుగా తిప్పికొట్టింది. అవినీతికి చరమగీతం పాడతామని, అభివృద్ధికి పట్టం కడతామని ప్రజలను భరోసా ఇవ్వగలిగింది. బీజేపీ 'వికసిత్ ఢిల్లీ సంకల్ప్ పత్ర' మేనిఫెస్టో మంత్రం ఢిల్లీ ఓటర్లపై పనిచేయగా, అవినీతి మరకలు, కుంభకోణాలు ఆప్ పార్టీ పాలిట శాపంగా మారాయి. ఎగ్జిట్ పోల్స్ చెప్పినట్టుగానే భారతీయ జనతా పార్టీకి ఢిల్లీ ప్రజలు పట్టంకట్టారు.

### టాప్-3 ఔట్

అసెంబ్లీ ఎన్నికల్లో వెలివడిన ఫలితాలు ఆప్కు ఘోరంగా దెబ్బతీశాయి. టాప్-3లో ఉన్న అరవింద్ కేజ్రీవాల్, మనీశ్ సిసోడియా, సత్యేంద్ర జైన్ ఓటమి చవిచూశారు. కేజ్రీవాల్ న్యూఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గంలో 3 వేల పైచిలుకు ఓట్లతో బీజేపీ అభ్యర్థి పర్వేష్ సాహిబ్ సింగ్ వర్మ చేతిలో ఓడిపోయారు. మనీష్ సిసోడియా జంగ్పురలో బీజేపీ అభ్యర్థి తర్వీందర్ సింగ్ చేతిలో 600 ఓట్ల స్వల్ప తేడాతో ఓడిపోయారు. షాకుర్ బస్తీలో బీజేపీ అభ్యర్థి కర్నాల్ సింగ్ చేతిలో 19,000 కు పైగా ఓట్ల తేడాతో సత్యేందర్ జైన్ ఓడిపోయారు. ఢిల్లీ సీఎం అతిషి మాత్రం తన సమీప బీజేపీ అభ్యర్థి రమష్ బిధూరిపై 3,521 ఓట్ల ఆధిక్యంతో గెలిచారు.

ఎగ్జిట్ పోల్స్ ఫలితాలను నిజం చేస్తూ

ఆప్ కలలకు అడ్డుకట్ట వేస్తూ, ఎగ్జిట్ పోల్స్ ఫలితాలను నిజం చేస్తూ భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించింది. ఈ నేపథ్యంలో ఈ రోజు సాయంత్రం 7గంటలకు ఢిల్లీలోని బీజేపీ కార్యాలయం )లో పార్టీ అగ్ర నేతలతో ప్రధాని మోదీ సమావేశం కానున్నారు. ఎన్నికల్లో పార్టీ విజయంపై పార్టీ శ్రేణులనుద్దేశించి మోదీ ప్రసంగించారు

### ఆప్ నేతలపై కీలక వ్యాఖ్యలు

మరోపక్క ఎన్నికల్లో ఆప్ ( వెనుకంజపై బీజేపీ నేతలు ఘాటుగా స్పందిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై మాట్లాడిన ఢిల్లీ బీజేపీ చీఫ్ వీరేంద్ర సచ్ దేవా .. ఢిల్లీ ప్రజల నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని, పూర్తి ఫలితాల కోసం వేచి చూస్తున్నామని చెప్పారు. విజయం కోసం పార్టీ కార్యకర్తలు ఎంతో శ్రమించారని, ఢిల్లీలో సమస్యల నివారణ కోసమే తాము ఎన్నికల్లో పోరాడమన్నారు.

కానీ సమస్యల నుంచి దృష్టిని మరల్చే ప్రయత్నం చేసిన అరవింద్ కేజ్రీవాల్ కి, అవినీతికి వ్యతిరేకంగా ఓటు చేశారని వీరేంద్ర విరుచుకుపడ్డారు. ఈ కారణంగానే ఎన్నికల్లో కేజ్రీవాల్, సిసోడియా, అతిషి ఓటమిని చూడపోతున్నారంటూ ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు.

ఇక ఢిల్లీ సీఎం పోస్టుపై అగ్ర నాయకత్వమే నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. అయినా అది తమకు పెద్ద సమస్య కాదని, ఢిల్లీకి సీఎం ఎవరుంటారన్న విషయంపై హైకమాండ్ నిర్ణయమే ఫైనల్ అని వ్యాఖ్యానించారు.



### అధికార దాహంతోనే కేజ్రీవాల్ కు ఓటమి

ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై స్పందించిన సామాజిక కార్యకర్త అన్నా హజారే( . అధికార దాహంతోనే కేజ్రీవాల్ ఓడిపోయారని చెప్పారు. ఆయనపై అనేక అవినీతి ఆరోపణలు రావడమే కాకుండా, డబ్బు, అధికారాన్ని సైతం దుర్వినియోగం చేశారని, అందుకే ప్రజలకు కేజ్రీవాల్ ను ఓడించారన్నారు.

# ఢిల్లీ ప్రజలకు విముక్తి లభించింది

**ప్రజలు చూపించిన విశ్వాసాన్ని అభివృద్ధి రూపంలో చూపిస్తాం**

**ఢిల్లీ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించిన ప్రధాని మోదీ**



ఢిల్లీ ప్రజలకు ఆప్ నుంచి విముక్తి లభించిదని ప్రధాని మోదీ అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించింది. దీన్ని పురస్కరించుకుని ఢిల్లీ బీజేపీ ప్రధాన కార్యాలయంలో విజయోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మోదీ మాట్లాడారు. ఢిల్లీ ప్రజలు చూపించిన విశ్వాసాన్ని అభివృద్ధి రూపంలో చూపిస్తామని పేర్కొన్నారు. బీజేపీపై ఉంచిన విశ్వాసానికి ఢిల్లీ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఇకపై ఢిల్లీ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామని హామీ ఇచ్చారు. ఈ విజయం కోసం ప్రతి బీజేపీ కార్యకర్త కృషి చేశారని కొనియాడారు. ఈ ఎన్నికల్లో నిజమైన విజేతలు ఢిల్లీ ప్రజలేనని.. ఢిల్లీ ప్రజలు చూపించిన ప్రేమను తిరిగి చూపిస్తామని హామీ ఇచ్చారు. ఢిల్లీ ప్రజలు బీజేపీ ప్రభుత్వాన్ని కోరుకున్నారని.. డబుల్ ఇంజిన్ సర్కార్తో ఢిల్లీని అభివృద్ధిలో నడిపిస్తామని పేర్కొన్నారు. ఢిల్లీని వికసిత్ రాజధానిగా మారుస్తామని తెలిపారు. 10 ఏళ్లు అహంకారంతో పాలించారని ఆప్పై మోదీ మండిపడ్డారు.ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో 70 స్థానాలకు గాను 48 స్థానాలు బీజేపీ కైవసం చేసుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతుంది. దాదాపు 27 ఏళ్ల తర్వాత హస్తినలో కమలం పార్టీ సర్కార్ను ఏర్పాటు చేయనుంది. ఇక ఆప్ 22 స్థానాలతో సరిపెట్టుకుంది. ఇక ఓటమిని కేజ్రీవాల్ స్వాగతించారు. నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్రను పోషిస్తామని కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఇక ఈ ఎన్నికల్లో కేజ్రీవాల్, మనీష్ సిసోడియా ఘోర పరాజయం పాలయ్యారు.









# ఓటర్లకు సెల్యూట్

- అభివృద్ధి, సుపరిపాలన గెలిపించాయి
- ఢిల్లీ సమగ్ర అభివృద్ధి బాధ్యత నాదే
- ఎన్నికలలో విజయంపై ప్రధాని మోదీ స్పందన
- చారిత్రక విజయాన్ని కట్టబెట్టిన సోదరీమణులకు పాదాభివందనాలు
- ఎక్స్ వేదికలో ప్రధాని నరేంద్ర మోడీ



ఢిల్లీ : దిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై పార్టీల నేతలు స్పందించారు. చారిత్రక విజయాన్నందించిన దిల్లీ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ కృతజ్ఞతలు తెలిపారు. మరోవైపు ఎన్నికల్లో ప్రజాతీర్పును శిరసా వహిస్తామంటూ ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ఓటమిని అంగీకరించారు. ఈ ఫలితాలపై కాంగ్రెస్ సైతం స్పందించింది.

దిల్లీలో అభివృద్ధి, సుపరిపాలన గెలిచాయని ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్లో పోస్టు చేశారు. 'దిల్లీ ప్రజలు అందించిన అపారమైన ఆశీస్సులు, ప్రేమకు హృదయపూర్వక కృతజ్ఞతలు. బీజేపీకి చారిత్రక విజయాన్ని కట్టబెట్టిన దిల్లీ సోదరీమణులకు తల వంచి నమస్కరిస్తున్నా. దిల్లీని సమగ్రంగా అభివృద్ధిని చేయడానికి, ప్రజల జీవిత ప్రమాణాలను మెరుగుపరచడానికి మేము ఏ అవకాశాన్నీ వదులుకోమని హామీ ఇస్తున్నాం. దిల్లీ అభివృద్ధి మా గ్యారంటీ. దిల్లీవాసుల జీవన ప్రమాణాలు పెంచుతాం. వికసిత్ భారత్ నిర్మాణంలో దిల్లీ కీలక పాత్ర పోషిస్తుంది. ఇప్పుడు దిల్లీ ప్రజలకు సేవ చేయడానికి మరింత బలంగా అంకితభావంతో ముందుకు సాగుతాం' అని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. మీరు అందించిన అపారమైన ఆశీర్వాదం, ప్రేమకు హృదయ పూర్వక కృతజ్ఞతలు అని ట్వీట్లో పేర్కొన్నారు. ఢిల్లీలో సమగ్ర అభివృద్ధి సాధించేందుకు, ఇక్కడి ప్రజల జీవన విధానంలో ఎలాంటి లోటు లేకుండా పనిచేస్తాం.. ఇది మా హామీ అన్నారు. అదేవిధంగా.. అభివృద్ధి చెందిన భారత్ నిర్మాణంలో ఢిల్లీ కీలక పాత్ర పోషించేందుకు నిరంతరం కృషి చేస్తామన్నారు.

**'దిల్లీ ప్రజలు ఓటుతో బదులిచ్చారు' :** దిల్లీలో అబద్ధాల పాలన ముగిసిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యాఖ్యానించారు. అబద్ధాలు, మోసం, అవినీతి, శీష్మహల్ను నాశనం చేయడం ద్వారా దిల్లీని ప్రజలు ఆప్ రహితంగా మార్చారని వ్యాఖ్యానించారు. పదేపదే తప్పుడు వాగ్దానాలతో ప్రజలను తప్పుదారి పట్టించలేరని దిల్లీ వాసులు నిరూపించారని అమిత్షా అభిప్రాయపడ్డారు. యమునా నది కాలుష్యం, అపరిశుభ్ర తాగునీరు, దెబ్బతిన్న రోడ్లు, పొంగిపొర్లుతున్న డ్రైనేజీలు, నిత్యం తెరిచే ఉంచే మద్యం షాపులపై దిల్లీ ప్రజలు తమ ఓటుతో స్పందించారని షా ఎక్స్లో పోస్టు చేశారు.




ఢిల్లీ : ఢిల్లీ ఎన్నికల ఫలితాలు రాగానే లెఫ్టినెంట్ గవర్నర్ కీలక ఆదేశాలు జారీ చేశారు. సెక్రటేరియట్ నుంచి ఒక్క ఫైల్ కూడాబయటకు వెళ్లకుండా చూడాలన్నారు. ఈ మేరకు లెఫ్టినెంట్ గవర్నర్ ఆదేశాలతో జీఏడీ సెక్రటరీ ఉత్తర్వులు ఇచ్చారు. సెక్రటేరియట్ ను సీజ్ చేశారు. పలు రాష్ట్రాల్లో అధికారం చేతులు మారినపుడు ఫైళ్లు చోరీకి గురవుతూ ఉంటాయి. ఢిల్లీలో అలా జరగకూడదని బీజేపీ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని చెబుతున్నారు.

కేజ్రీవాల్ సీఎంగా ఉన్నపదేళ్ల కాలంలో భారీగా అవినీతికి పాల్పడ్డారని బీజేపీ విమర్శిస్తోంది. ఎన్నికల సమయంలో ఢిల్లీలో తాము అధికారంలోకి వస్తే.. కేజ్రీవాల్ ప్రభుత్వం అవినీతిపై విచారణ జరిపిస్తామని ప్రజలకు హామీ ఇచ్చింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడుతుండగానే.. ఆప్ ప్రభుత్వం ఓడిపోతుందని క్లారిటీ రాగానే ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనా సెక్రటేరియట్ సీజ్ ఆదేశాలు ఇచ్చారు. సెక్రటేరియట్లోని ఫైల్స్, రికార్డ్స్ జాగ్రత్త చేయాలని ఒక్కటి కూడా మిస్ కాకూడదన్నారు. ఒక్క ఫైల్ కూడా బయటకు వెళ్లడానికి వీలు లేదన్నారు.

# ఢిల్లీ సెక్రటేరియట్ సీజ్

- కేజ్రీవాల్ అవినీతిపై సిట్ వేస్తామన్న బీజేపీ
- ఒక్క ఫైల్ కూడా బయటకు పోకూడదని
- లెఫ్టినెంట్ గవర్నర్ ఆదేశాలు

భద్రతా కారణాలు, రికార్డ్స్ రక్షణ కోసం.. ఢిల్లీ సచివాలయం కాంప్లెక్స్ నుంచి జీఏడీ అనుమతి లేకుండా ఒక్క ఫైల్ గానీ, డాక్యుమెంట్ గానీ, కంప్యూటర్ హార్డ్వేర్ సహా ఏది బయటికి వెళ్లకూడదని జీఏడీ సెక్రటరీ ఆదేశాలు జారీ చేశారు. సెక్రటేరియట్ను మూసివేసి.. అక్కడ భారీ భద్రతను ఏర్పాటు చేశారు. ఢిల్లీ సెక్రటేరియట్లోని పలు డిపార్ట్మెంట్ల పరిధిలోని రికార్డులు, ఫైల్లు, డాక్యుమెంట్లు, ఎలక్ట్రానిక్ ఫైల్లను భద్రపరుచుకోవడానికి అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని ఇంఛార్జ్కు సూచనలు చేసింది. సచివాలయ కార్యాలయాలకే కాకుండా మంత్రుల మండలి క్యాంప్ కార్యాలయాలకు ఈ రూల్స్ వర్తిస్తాయి. సీఎం అతిశీ చాంబర్ ను కూడా సీజ్ చేయనున్నారు.

ఏళ్ల తరబడి ఢిల్లీలో విజయం కోసం చూస్తున్న బీజేపీ చివరికి అనుకున్నది సాధించింది. 1993లో ఒక సారి మినహా బీజేపీ దేశరాజధానిలో ఎప్పుడూ వెనకంజలోనే ఉంది. అప్పట్లో 49 స్థానాలు కైవసం చేసుకుంది. కాంగ్రెస్ కేవలం 14 సీట్లకు పరిమితమైంది. కానీ 1998 తరువాత మాత్రం బీజేపీ ట్రాక్ రికార్డు చెదిరిపోయింది. 1998 నాటి ఎన్నికల్లో బీజేపీ 15 సీట్లకు పరిమితం కాగా కాంగ్రెస్ మాత్రం 52 సీట్లల్లో జయకేతనం ఎగురవేసింది. 2003 ఎన్నికల్లో బీజేపీ కొద్దిగా పుంజుకుని 20 సీట్లు దక్కించుకుంది. ఆ తరువాత జరిగిన సాధారణ ఎన్నికల్లో బీజేపీ సీట్ల సంఖ్య 23కు చేరింది. ఆప్ ఆవిర్భవించిన తర్వాత ఆ పార్టీదే విజయం అయింది.

# ఆప్తో విసిగిపోయిన ఢిల్లీ ప్రజలు

## ఫలితాలపై అధికార, ప్రతిపక్ష నేతలు స్పందనలు

న్యూఢిల్లీ : దేశ రాజధాని దిల్లీ లో భాజపా విజయంతో పార్టీ నేతలంతా సంబరాల్లో మునిగితేలుతున్నారు. గత 27 ఏళ్లుగా కాంగ్రెస్, ఆప్లకు అధికారమిచ్చిన ప్రజలు ఈ సారి కాషాయ పార్టీకి పట్టం కట్టారు. ఫలితాలపై భాజపా నేతలతో పాటు ప్రతిపక్ష నేతలు కూడా స్పందించారు.



"తప్పుడు వాగ్దానాలతో తమను మోసం చేయలేరని దిల్లీ ప్రజలు ఈనాడు నిరూపించారు. కలుషితమైన యమునా, తాగునీటి సమస్య, అస్తవ్యస్తంగా మారిన రోడ్లు, మురుగు కాలువలు, మద్యం దుకాణాలు ఇలా ప్రతి దానికి సమాధానం ఇచ్చారు. దిల్లీలో భాజపా విజయం కోసం అహర్నిశలు కృషి చేసిన కార్యకర్తలకు నా అభినందనలు. మహిళల పట్ల గౌరవం, స్వయం ఉపాధికి అవకాశాలు ఇలా ఎన్నో భాజపా ప్రభుత్వంలోనే సాధ్యం. ప్రధాని మోదీ నేతృత్వంలో ఇప్పుడు ఆదర్శవంతమైన రాజధానిగా రూపుదిద్దుకుంటుంది" -కేంద్రమంత్రి అమిత్ షా

"దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఊహించినదానికన్నా భాజపా భారీ విజయం సాధించింది. ప్రజలు మాపై విశ్వాసం ఉంచారు. దేశ రాజధానికి కాలుష్యం నుంచి విముక్తి కల్పిస్తాం. సుందరమైన నగరంగా తీర్చిదిద్దుతాం" -కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ

"దిల్లీ ప్రజలకు నా ధన్యవాదాలు. ఇది ప్రధాని మోదీ విజయం. ఇప్పుడున్న ఆప్.. 2015 నాటిది కాదని నేను ఆ పార్టీకి రాజీనామా చేసిన సమయంలోనే చెప్పాను. ఇప్పుడు దానికి ప్రజలు సమాధానం ఇచ్చారు" -భాజపా నేత కైలాశ్ గహ్లోత్

"అవినీతి, కుంభకోణాల పార్టీలను దిల్లీ ప్రజలు తిప్పికొట్టారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ద్వారా అభివృద్ధిని కోరుకున్నారు" -యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్

"ఇది ఆమ్ఆద్మీకి ఎదురుదెబ్బే. కానీ, ప్రజల తీర్పును అంగీకరిస్తున్నాం. వారి అభిప్రాయాన్ని గౌరవిస్తున్నాం. భాజపా నియంతృత్వానికి వ్యతిరేకంగా తమ పోరాటం కొనసాగిస్తాం" -సీఎం ఆతిశీ


"ప్రధాని మోదీ విధానాలకు సమర్థన కన్నా.. కేజ్రీవాల్ మోసపూరిత రాజకీయాలకు తిరస్కరణను ఈ ఫలితాలు చాటిచెప్పాయి. కేజ్రీవాల్ హయాంలో జరిగిన వివిధ కుంభకోణాలను కాంగ్రెస్ కూడా ఎత్తిచూపింది" -కాంగ్రెస్ నేత జైరాం రమేశ్

"ప్రస్తుత పాలనతో దిల్లీ ప్రజలు విసిగిపోయారు. వారు మార్పు కోరుకున్నారు" -ప్రియాంక గాంధీ

"మహిళల గౌరవానికి భంగం కలిగించి.. వారిని ఇబ్బందులకు గురి చేసే వాళ్లని భగవంతుడు శిక్షిస్తాడు" -ఆప్ ఎంపీ స్వాతి మాలీవాల్

# కేజ్రీవాల్, సిసోడియా ఓటమి

- ఆప్ పరాజయానికి పలు కారణాలు
- అగ్రనేతలపై అవినీతి ఆరోపణలు కొంపముంచాయి
- లిక్కర్ స్కామ్లో కేజ్రీవాల్ , సిసోడియా జైలుకెళ్లటం దబ్బకొట్టింది
- బీజేపీ నేతలు ప్రచారంలో పదేపదే ప్రస్తావించడంతో ఓటర్లు ప్రభావితం



ఢిల్లీ : అసెంబ్లీ ఎన్నికల్లో కమలం వికసించింది. 27 ఏళ్ల గ్యాప్ తర్వాత దేశ రాజధాని ఢిల్లీలో అధికార పగ్గాలు కైవసం చేసుకునే దిశగా దూసుకుపోతోంది. హ్యాట్రిక్ విజయంతో ఢిల్లీలో మళ్లీ అధికార పగ్గాలు చేపట్టాలకున్న ఆమ్ ఆద్మీ పార్టీ ఆశలు అడియాశలయ్యాయి.

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ కన్వీనర్, మాజీ ముఖ్యమంత్రి అర్వింద్ కేజ్రీవాల్, మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియా సహా పలువురు ఆప్ మంత్రులు, ముఖ్యనేతలు ఓటమిపాలయ్యారు. కాగా ఢిల్లీ సీఎం అతిషి విజయం సాధించడం ఆ పార్టీకి కాస్త ఊరట కలిగించే అంశం.

న్యూఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గంలో అప్ అభ్యర్థి అర్వింద్ కేజ్రీవాల్ ఓటమి చెందారు. బీజేపీ అభ్యర్థి పర్వేష్ వర్మ 1,200కు పైగా ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.జంగ్పురా నియోజకవర్గం నుంచి బరిలోకి దిగిన మనీష్ సిసోడియా ఓటమి చవిచూశారు. బీజేపీ అభ్యర్థి తర్వీందర్ సింగ్ 600 ఓట్ల తేడాతో సిసోడియాపై విజయం సాధించారు.ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి విజయం సాధించారు. మర్లెనా కల్కాజీ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి రమేష్ బిధూరిపై 3,500 ఓట్ల తేడాతో అతిషి విజయం సాధించారు. ప్రస్తుతం అతిషి ఈ నియోజకవర్గం నుంచే ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

ఢిల్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఘోర పరాజయాన్ని చవిచూసింది. ఈ ఎన్నికల్లో చాలా మంది ప్రముఖులు ఓడిపోయారు. సోమనాథ్ భారతి మాలవీయ నగర్ స్థానం నుంచి ఓడిపోయారు. దుర్గేష్ పాఠక్ కూడా ఓడిపోయాడు.

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బోణీ కొట్టలేకపోయింది. ఆ పార్టీ ఒక స్థానాన్ని కూడా గెలిచే పరిస్థితిలో లేదు. ఢిల్లీలో ఆ పార్టీ మరోసారి రిక్తహస్తాలతో వెనుతిరిగింది. సున్నా స్థానాలకే పరిమితం కావడం వరుసగా ఇది మూడోసారి.

ఢిల్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీ వైపు దూసుకుపోతున్న భారతీయ జనతా పార్టీ.. 27 ఏళ్ల తర్వాత అక్కడ ప్రభుత్వ ఏర్పాటుకు రంగం సిద్ధం చేసుకుంటోంది. బీజేపీ నుంచి ముగ్గురు నలుగురు నేతలు సీఎం రేసులో ఉన్నట్లు తెలుస్తోంది.

ఢిల్లీ సీఎం రేసులో కేజ్రీవాల్ను ఓడించిన పర్వేష్ వర్మ ముందున్నారు. అర్వింద్ కేజ్రివాల్ను ఆయన న్యూఢిల్లీ నియోజకవర్గంలో ఓడించారు. గెలుపొదిన తర్వాత నేరుగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఇంటికి వెళ్లి భేటీ అయ్యారు.

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం నేపథ్యంలో బీజేపీ శ్రేణులు దేశ వ్యాప్తంగా సంబరాలు చేసుకుంటున్నారు. ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంతో పాటు అన్ని రాష్ట్రాల్లోనూ బీజేపీ కార్యాలయాల దగ్గర సందడి వాతావరణం నెలకొంది.

కేజ్రీవాల్పై అన్నా హజారే సంచలన వ్యాఖ్యలు చేశారు. కేజ్రివాల్ అధికార దాహమే ఆప్ ఓటమికి కారణమని వ్యాఖ్యానించారు.

మనం మనం కొట్టాడుకుంటే ఈ రకమైన ఫలితాలే వస్తాయంటూ ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలపై జమ్ముకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా స్పందించారు.

ఢిల్లీ లిక్కర్ కేసులో నిందితులకు ఈ ఎన్నికల్లో ఓటమి చెవిచూశారు. జైలుకు వెళ్లొచ్చిన ఆప్ నేతలు షాకూర్ బస్తీలో మాజీ మంత్రి సత్యేంద్రజైన్ ఓటమి చెందారు. అలాగే కేజ్రీవాల్, సిసోడియా ఓటమి చెందారు.గ్రేటర్ కైలాష్ అసెంబ్లీ స్థానం నుంచి ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థి సౌరభ్ భరద్వాజ్ ఓడిపోయారు. ఇక్కడి నుంచి బీజేపీకి చెందిన శిఖా రాయ్ 3 వేలకు పైగా ఓట్ల తేడాతో గెలిచారు.



# శాసన మండలి ఎన్నికల బరి నుంచి వైసీపీ ఎందుకు తప్పుకుందో చెప్పాలి

**– ఫైబర్‌నెట్ కార్పొరేషన్ చైర్మన్ జీవీ రెడ్డి**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో జరుగుతున్న శాసన మండలి ఎన్నికల బరి నుంచి వైసీపీ ఎందుకు తప్పుకుందో సమాధానం చెప్పాలని ఏపీ ఫైబర్‌నెట్ కార్పొరేషన్ చైర్మన్ జీవీ రెడ్డి అన్నారు. పల్నాడు జిల్లా గుంటూరు జిల్లా మాచర్ల టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల అనంతరం వైసీపీ ఈవీఎంలపై ఆరోపణలు చేసిందని, ఇప్పుడు శాసనసమండలి ఎన్నికలు బ్యాలట్ పేపర్లో జరుగుతాయని, కనుక వైసీపీ తాను చేసిన ఆరోపణలు నిరూపించుకునేందుకు ఇది చక్కటి అవకాశం కదా అని అన్నారు. కానీ, ఇప్పుడు ఎన్నికల బరి నుంచి తప్పుకోవడంతో వారు చేసిన ఆరోపణలు నిరాధారమైనవిగా రుజువైందని చెప్పారు. రాష్ట్రాన్ని జగన్ ఆర్థికంగా పాతాళానికి తొక్కేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం 9 నెలల కాలంలో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. రాష్ట్రంలోని ఆర్థిక సమస్యల దృష్ట్యా ఇచ్చిన హామీలు అమలులో కాస్త ఆలస్యం కావొచ్చు గానీ అమలు చేయబోమని చెప్పడం లేదని ఆయన స్పష్టం చేశారు. వైసీపీ మూడు రాజధానుల పేరుతో రాష్ట్రానికి రాజధాని ఏదో తెలియని గందరగోళంలో ప్రజలు బతికారని, నేడు సగర్వంగా రాష్ట్ర నడిబొడ్డున ఉన్న అమరావతి రాజధాని అని ప్రజలు తలెత్తుకు తిరిగేలా చేశామని చెప్పారు. రాష్ట్రంలో ప్రాంతాల వారీగా రెచ్చగొట్టేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారని జీవీ రెడ్డి ఆరోపించారు. కూటమి నేతల మధ్య విభేదాలు సృష్టించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని అందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. కృష్ణా, గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను గెలిపించుకోవాలని కోరుతూ కరపత్రాలను విడుదల చేశారు.

## మంత్రివర్గ విస్తరణపై
# కుదరని ఏకాభిప్రాయం

- మంత్రివర్గంలో చోటుకోసం ప్రయత్నిస్తున్నవారి పోటీ ఎక్కువ
- అన్ని అంశాలను పరిశీలించి తామే నిర్ణయిస్తామని కాంగ్రెస్ అధిష్ఠానం
- ఉమ్మడిగా, విడివిడిగా నాయకుల అభిప్రాయాలు సేకరణ

తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: మంత్రివర్గంలో చోటుకోసం ప్రయత్నిస్తున్నవారి సంఖ్య ఎక్కువగా ఉండటం, ముఖ్యనాయకులు తాము సూచించిన వారికి ఇవ్వాలని కోరుతుండటంతో అన్ని అంశాలను పరిశీలించి తామే నిర్ణయిస్తామని కాంగ్రెస్ అధిష్ఠానం రాష్ట్ర నాయకత్వానికి స్పష్టం చేసినట్లు తెలిసింది. నాయకుల అభిప్రాయాలను ఉమ్మడిగా, వేర్వేరుగా విన్న అధిష్ఠానం తుది నిర్ణయానికి వచ్చి పేర్లు ఖరారు చేసిన తర్వాతే మంత్రివర్గ విస్తరణ ఉండే అవకాశం ఉంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సీనియర్ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపా దాస్‌మున్షీలతో గురువారం రాత్రి ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ సమావేశమై చర్చించారు. మొత్తం ఆరు ఖాళీల్లో ఒకటి ముదిరాజ్ సామాజిక వర్గానికి కేటాయించడం ఖాయమైపోయినట్లు చర్చల్లో పాల్గొన్న నాయకులు పేర్కొన్నారు. మిగిలిన స్థానాలపైనే భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మొత్తం ఖాళీలను ఇప్పుడే భర్తీచేయాలా? నాలుగింటిని భర్తీ చేసి రెండు స్థానాలను భవిష్యత్తు అవసరాల కోసం రిజర్వ్ చేసుకోవాలా? అన్నదానిపైనా సందిగ్ధత నెలకొంది. ఈ అంశంపై కేసీ వేణుగోపాల్ చర్చలు జరిపినప్పుడు కొన్ని పేర్లపై నాయకులు పరస్పరం విభేదించుకున్నట్లు తెలిసింది. దాంతో ఆయన శుక్రవారం ప్రతి ఒక్కరితో విడివిడిగా మాట్లాడారు. దీపా దాస్‌మున్షీ, ఉత్తమ్, భట్టి, మహేశ్‌కుమార్‌గౌడ్ తమ అభిప్రాయాలు చెప్పి వచ్చాక సీఎం రేవంత్ ఆయనతో సమావేశమయ్యారు. ఈ చర్చలు గంటన్నరపైగానే జరిగాయి.

**రేసులో ఎవరెవరున్నారంటే...**

ఎస్సీ వర్గీకరణ, కులగణన పూర్తిచేసి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయించినందున.. ఆ తర్వాతే మంత్రివర్గ విస్తరణ ఉండొచ్చని తాజాగా పార్టీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. అధిష్ఠానం నాయకులను దిల్లీకి రమ్మని గురువారం పిలిచినప్పుడు శుక్రవారమే మంత్రివర్గ విస్తరణ ఉండొచ్చన్న ప్రచారం జరిగింది. గురు, శుక్రవారాల్లో చర్చించిన తర్వాత ఎవరిని మంత్రివర్గంలోకి తీసుకోవాలి, ఎప్పుడు చేయాలన్నది చెబుతామని అధిష్ఠానం పేర్కొన్నట్లు సమాచారం. తాను ఎవరి పేర్లు సూచించలేదని, అధిష్ఠానమే నిర్ణయం తీసుకొంటుందని సీఎం స్పష్టం చేశారు.

శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తదితరులు కలిసినపుడు కూడా సీఎం ఇదే విషయాన్ని చెప్పినట్లు తెలిసింది. గతంలో శ్రీహరిముదిరాజ్‌తోపాటు సుదర్శన్‌రెడ్డి పేర్లను సీఎం గట్టిగా బలపరిచారు. లంబాడాల నుంచి ఒకరికి చోటు కల్పించాలనే అభిప్రాయం ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇందులో బాలునాయక్, రామచంద్రునాయక్, మురళీనాయక్‌లలో ఒకరికి అవకాశం ఉండొచ్చని సమాచారం. తిరిగి పార్టీలో చేరేటప్పుడు మంత్రిగా అవకాశం ఇస్తామని అధిష్ఠానం హామీ ఇచ్చిందని కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చెబుతున్నారు. ఆయన సోదరుడు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఇప్పటికే మంత్రివర్గంలో ఉన్నారు. రాజగోపాల్‌రెడ్డికి ఇస్తే ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచి



ముగ్గురూ ఒకే సామాజిక వర్గానికి ఇచ్చినట్లవుతుంది. ఎస్టీల నుంచి బాలునాయక్ పేరును పరిగణనలోకి తీసుకొంటే ఆయనా ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన వారే. బీసీల నుంచి శ్రీహరి ముదిరాజ్‌తోపాటు మరొకరిని పరిగణనలోకి తీసుకోవాలనుకొంటే బీర్ల అయిలయ్య పేరూ వినిపిస్తోంది. ఆయనదీ ఉమ్మడి నల్గొండ జిల్లానే. చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ కూడా తాను పార్టీలో చేరేటప్పుడు మంత్రివర్గంలో అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారంటూ గట్టిగా కోరుతున్నారు. మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు గట్టిగా పోటీపడుతున్నారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు కూడా పోటీలో ఉన్నారు. మైనార్టీల నుంచి ఒకరికి అవకాశం ఇవ్వాలని అధిష్ఠానం భావిస్తోంది. ఇటీవల ఎమ్మెల్సీగా ఎన్నికైన ఆమిర్‌అలీఖాన్ గట్టిగా కోరుతున్నట్లు తెలిసింది. అజారుద్దీన్, షబ్బీర్‌అలీ పేర్లూ పరిశీలనలో ఉన్నట్లు తెలిసింది. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుంచి మల్‌రెడ్డి రంగారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి పేర్లు వినిపిస్తున్నాయి. వీరితోపాటు మరికొందరు కూడా తమ పేర్లను పరిశీలించాలని కోరుతుండటం, రాష్ట్రంలోని ముఖ్యనాయకుల మధ్య ఏకాభిప్రాయం లేకపోవడంతో అధిష్ఠానమే తుది నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. డిప్యూటీ స్పీకర్, చీఫ్‌విప్‌లను సామాజిక సమీకరణాలను పరిగణనలోకి తీసుకొని ఎంపిక చేయనున్నట్లు సమాచారం. ఈ వ్యవహారం కొలిక్కి వచ్చి విస్తరణ చేపట్టడానికి కొంత సమయం పట్టే అవకాశం ఉన్నందున ఆలోపు పీసీసీ కూర్పును పూర్తిచేసి అన్ని సామాజికవర్గాలకు న్యాయం చేయాలని అధిష్ఠానం సూచించినట్లు తెలుస్తోంది.

# టెన్త్‌లో వంద శాతం రిజల్ట్ రావాల్సిందే



- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- తరుచూ హాస్టళ్లను సదర్శించండి
- జిల్లా స్థాయిలో బీసీ సంక్షేమశాఖాధికారులకు మంత్రి ఆదేశం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా రాబోయే పదో తరగతి పరీక్షల్లో బీసీ హాస్టళ్లలో వంద శాతం మేర ఫలితాలు రావాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. ఇందుకోసం విద్యార్థులకు అవసరమైన స్టడీ మెటీరియల్ అందజేయాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి స్పెషల్ క్లాసులు నిర్వహించాలని ఆదేశించారు. శనివారం తిరుపతిలో పద్మావతి గెస్ట్ హౌస్‌లో జిల్లా బీసీ సంక్షేమ శాఖాధికారులతో మంత్రి సవిత సమీక్షా సమావేశం నిర్వహించారు. మరో నెల రోజుల్లో జరగనున్న పదో తరగతి పరీక్షల నేపథ్యంలో బీసీ హాస్టళ్లు, గురుకుల పాఠశాలల విద్యార్థుల ప్రిపరేషన్ గురించి అడిగి తెలుసుకున్నారు. హాస్టళ్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, విద్యార్థులను ఒత్తిడికి గురిచేయకుండా, పరీక్షలకు సిద్ధమయ్యేలా సన్నద్ధం చేయాలన్నారు. పాఠాలపై అవగాహన కలిగేలే బోధించాలన్నారు. మెటీరియల్ అందజేయాలని, వెనుకబడిన విద్యార్థులపై దృష్టి సారించి, ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల నమ్మకం నిలబెట్టుకునేలా కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా పదో తరగతిలో ఫలితాలు వచ్చేలా కృషి చేయాలన్నారు.

**నిధుల సమీకరణలో అలసత్వం వద్దు :** బీసీ హాస్టళ్ల అభివృద్ధికి ప్రభుత్వం అందజేసే నిధులతో పాటు సీఎస్ఆర్ ఫండ్స్, ఎంపీ ల్యాడ్స్ నిధుల సేకరించాలని బీసీ సంక్షేమ శాఖాధికారులను మంత్రి సవిత ఆదేశించారు. సీఎస్ఆర్ ఫండ్స్ కోసం జిల్లా పరిధిలో పరిధిలో ఉన్న పరిశ్రమల యాజమాన్యాలను కలవాలన్నారు. ఇందుకు జిల్లా కలెక్టర్ ను సంప్రదించాలన్నారు. పార్లమెంట్ సభ్యుల నుంచి ఎంపీ ల్యాడ్స్ నిధులు వచ్చేలా కృషి చేయాలన్నారు. ఎంపీలిచ్చే నిధులతో వారి పార్లమెంట్ పరిధిలో ఉన్న బీసీ హాస్టళ్ల అభివృద్ధికి వెచ్చించనున్నట్లు తెలియజేయాలన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో అందరూ ఎంపీలకు ఎంపీ ల్యాడ్స్ నిధుల కోసం లేఖలు రాసినట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే కొందరు ఎంపీలు తమ పార్లమెంట్ పరిధిలో ఉన్న బీసీ హాస్టళ్ల అభివృద్ధి నిధుల కేటాయింపునకు అంగీకారం తెలిపారన్నారు. గత బడ్జెట్ లో కేటాయించిన నిధులు వినియోగించి హాస్టళ్ల మరమ్మతులు పూర్తి చేయాలన్నారు. దాతలను సంప్రదించి, విరాళాలు సేకరించి హాస్టళ్లలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని మంత్రి సవిత సూచించారు.

**ఎప్పటికప్పుడు హాస్టళ్లను సందర్శించండి :** జిల్లా స్థాయి బీసీ సంక్షేమ శాఖాధికారులు ఎప్పటికప్పుడు తమ పరిధిలో ఉన్న హాస్టళ్లను సందర్శించాలని మంత్రి సవిత ఆదేశించారు. తప్పనిసరిగా హాస్టల్ విజిట్స్ చేయాలని, దీనికి సంబంధించిన నివేదిక తనకివ్వాలని స్పష్టంచేశారు. జిల్లాస్థాయి అధికారులు తరుచూ హాస్టళ్లు సందర్శించడం వల్ల వార్డెన్లు, ఇతర సిబ్బంది అప్రమత్తంగా ఉంటారన్నారు. గత ప్రభుత్వం పెట్టిన డైట్ బకాయిలు చెల్లించామన్నారు. విద్యార్థుల భవిష్యత్తు మన చేతిలో ఉందని, అధికారులంతా బాధ్యతాయుతంగా పనిచేయాల్సి ఉందని మంత్రి సవిత స్పష్టంచేశారు. ఈ సమీక్షా సమావేశంలో బీసీ జిల్లా సంక్షేమ శాఖాధికారి చంద్రశేఖర్, ఏబీసీడబ్ల్యూఈవోలు బి.జ్యోస్న, ఐ.కృష్ణయ్య, కె.లక్ష్మీనారాయణ, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

# లిక్కర్ స్కామ్‌పై ఢిల్లీ ప్రజల తీర్పు

- అవినీతికి వ్యతిరేకంగా పోరాడుతామని రాజకీయాల్లోకి వచ్చిన కేజ్రీవాల్
- చివరికి ఆయనే అవినీతికి చిరునామాగా మారిపోయారన్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



హైదరాబాద్: అవినీతికి వ్యతిరేకంగా పోరాడుతామని రాజకీయాల్లోకి వచ్చిన ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్.. చివరికి ఆయనే అవినీతికి చిరునామాగా మారిపోయారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. హైదరాబాద్‌లోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అవినీతిలో కూరుకుపోతే ఏం జరుగుతుందో దిల్లీ ఫలితాలు ఉదాహరణ అని పేర్కొన్నారు. "కేజ్రీవాల్, సిసోదియా లాంటి నేతలను దిల్లీ ప్రజలు ఓడించారు. కాంగ్రెస్ దీనస్థితి చూస్తే అందరికీ జాలి కలుగుతోంది. రాహుల్‌గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్‌కు ఇది ఎన్నో ఓటమో లెక్కపెట్టాలి. దిల్లీలో వరుసగా 3 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ డకౌట్ అయ్యింది. అసలు గెలవాలనే ఆలోచన కాంగ్రెస్‌కు ఎప్పుడూ ఉండదు. మోదీని, భాజపాను ఓడించాలని మాత్రమే రాహుల్‌గాంధీ ఆలోచిస్తారు. రాజ్యాంగం చేతిలో పట్టుకుని తిరగటం కాదు.. రాజ్యాంగ విలువలు పాటించాలి. కేజ్రీవాల్ నాయకత్వంలోనే దిల్లీలో లిక్కర్ స్కామ్ జరిగిందని ప్రజలు నమ్మారు. లిక్కర్ స్కామ్‌పై దిల్లీ ప్రజలు తీర్పు ఇచ్చారు.. ఇక కోర్టు తీర్పు రావాల్సి ఉంది. ఎన్ని ఉచితాలు ఇస్తామన్నా కేజ్రీవాల్‌ను ప్రజలు నమ్మలేదు. జైలు నుంచే పరిపాలన చేసిన కేజ్రీవాల్ డ్రామాలను ప్రజలు తిప్పికొట్టారు. పదేళ్లుగా అభివృద్ధికి నోచుకోని దిల్లీలో ఇకపై అభివృద్ధి జరగనుంది" అని కిషన్‌రెడ్డి అన్నారు. దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపాకు భారీ విజయాన్ని కట్టబెట్టినందుకు అక్కడి ప్రజలకు ఎంపీ ఈటల రాజేందర్ అభినందనలు తెలిపారు. కేజ్రీవాల్ పాలనలో దిల్లీ ప్రజల జీవన ప్రమాణాలు ఏమాత్రం బాగుపడలేదన్నారు. లిక్కర్ స్కామ్‌లో కేజ్రీవాల్ ఇరుక్కుపోయి దిల్లీ ప్రజల పరువు తీశారన్నారు. కేజ్రీవాల్ విధానాలను దిల్లీ ప్రజలు తిరస్కరించారనే దానికి ఈ ఫలితాలే నిదర్శనమన్నారు. కాంగ్రెస్ పార్టీపైన దేశ ప్రజలకు నమ్మకం లేదన్నారు. మోదీ పాలన వల్లే దేశం సమగ్రంగా అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. రాబోయే కాలంలో తెలంగాణలో కాషాయ జెండాను ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

# ఢిల్లీ ఎన్నికలు.. మేధావి వర్గం ఓట్లు బీజేపీకే



తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: ఢిల్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ దూసుకెళ్తుండటంపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్పందించారు. దిల్లీ ప్రజలు చీపురుతో ఆమ్ ఆద్మీ పార్టీని ఊడ్చేశారన్నారు. "ప్రజాస్వామ్య బద్ధమైన పాలనను దిల్లీ ప్రజలు కోరుకున్నారు. అవినీతి, కుంభకోణాలు, జైలు పార్టీలు వద్దు అనుకున్నారు. దిల్లీలో కాషాయ జెండా ఎగురుతుందని ముందు నుంచి ఊహించిందే. మేధావి వర్గం అంతా మా పార్టీకే ఓటు వేశారు. తెలంగాణలో కూడా అధికారంలోకి వస్తాం. రాష్ట్రంలో జరుగుతున్న మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో బీజేపీ విజయం సాధిస్తుంది. రాష్ట్రంలోని మేధావి, ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలు ఆలోచించి ఓటు వేయాలి. శాసనసభలో మీ సమస్యలపై ప్రశ్నించేది బీజేపీ ఒక్కటే" అని బండి సంజయ్ అన్నారు.

# విడదల రజనీపై కేసు నమోదు

- హైకోర్టు ఆదేశాల మేరకు కేసు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మాజీ మంత్రి విడదల రజనీపై కేసు నమోదైంది. ఏపీ కోర్టు ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా పోలీసులను కేసు నమోదు చేశారు. 2019లో సోషల్ మీడియాలో పలు పోస్టులు పెట్టి ప్రశ్నిస్తున్నాడని.. చిలకలూరిపేటకు చెందిన పిల్లి కోటి అనే వ్యక్తిని చిత్రహింసలు పెట్టారంటూ విడుదల రజనిపై ఆరోపణలు నేపథ్యంలో విదదల రజినీపై కేసు నమోదైంది. సోషల్ మీడియా కేసులో విడుదల రజనీ తనను అరెస్ట్ చేసి ఐదు రోజులపాటు స్టేషన్‌లో అక్రమంగా నిర్బంధించి చిత్రహింసలు పెట్టారని పిల్లి కోటి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు స్పందించకపోవడంతో.. పిల్లి కోటి హైకోర్టులో పిటిషన్ వేశారు. ఈ క్రమంలో విచారణ చేపట్టిన హైకోర్టు రెండు వారాల్లోగా విడదల రజినితో పాటు ఆమె పీఏలు రామకృష్ణ, ఫణి.. అప్పటి సీఐ సూర్యనారాయణపై కేసు నమోదుకు ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో పల్నాడు పోలీసులు కేసు నమోదు చేశారు.

## రాబోయే రోజుల్లో కర్ణాటక, తెలంగాణల్లోనూ బీజేపీయే

హైదరాబాద్ : 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో కాషాయ జెండా ఎగురుతోందని, రాబోయే రోజుల్లో కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లోనూ బీజేపీ అధికారంలోకి వస్తుందని బిజెపి ఓబీసీ మోర్చ నేషనల్ సోషల్ మీడియా మెంబర్ పెరిక సురేష్ అన్నారు.ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై సురేష్ స్పందించారు. ఢిల్లీలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం రాబోతుందని ఆయన పేర్కొన్నారు. బీజేపీకి అద్భుతమైన విజయాన్ని అందించిన ఢిల్లీ ప్రజలకు సురేష్ శుభాకాంక్షలు తెలిపారు. దేశ రాజధానిలో సాధించిన ఈ విజయం దక్షిణ భారతదేశంలోనూ బీజేపీకి మంచి ఊపునిచ్చే పరిణామం అని ఆయన అభివర్ణించారు. తెలంగాణలో బీఆర్ఎస్ తరహాలోనే కాంగ్రెస్ పాలన సాగుతోందని ఆయన విమర్శించారు.

# జనాభా దామాషాలో నామినేటెడ్ పోస్టుల భర్తీపై హర్షం..

- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు



పెదకాకాని మేజర్ న్యూస్: గత ప్రభుత్వం నామినేటెడ్ పదవుల్లో బీసీలు మైనారిటీలకు కలిపి 29 శాతం కేటాయించాలని తెచ్చిన చట్టాన్నిరద్దుచేసి బీసీ,ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు వారి జనాభా దామాషాలో నామినేటెడ్ పోస్టులు భర్తీ చేయాలని రాష్ట్ర మంత్రి మండలి తీసుకున్న నిర్ణయాన్ని, ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థలలో 34 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలనుకున్నట్లే, నామినేటెడ్ పదవుల్లో కూడా 34 శాతం రిజర్వేషన్లు ఇచ్చేలా చట్టం చేయాలని,బీసీ కులాలకు వారి వారి జనాభా దామాషా మేరకు పదవులు కేటాయించేలా నిర్ణయం తీసుకోవడం సంతోషదాయకమన్నారు.

నామినేటెడ్ పదవుల్లో బిసి, ఎస్సీ, ఎస్టీ,మైనారిటీ లైన బహుజన వర్గాలకు 50 శాతం ఇవ్వాలని మంత్రిమండలి నిర్ణయం తీసుకుందన్నారు. అలా కాకుండా నామినేటెడ్ పదవుల కేటాయింపు రాష్ట్ర మంత్రి మండలి చేతుల్లో ఉంటుంది కాబట్టి, రాష్ట్ర జనాభాలో 85 శాతం గా ఉన్న బహుజన వర్గాలకు వారి జనాభా దామాషా మేరకు రిజర్వేషన్లు కేటాయించాలని, అందులో బీసీలకు 50 శాతం ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు గైకొనాలని కేసన కోరారు.

ఔత్సాహిక బీసీ పారిశ్రామికవేత్తలను,మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేలా,పరిశ్రమల వ్యవస్థీకృత నిర్మాణం,దాని నిర్వహణలకు సబ్సిడీ రుణాలతో పాటు,నైపుణ్య శిక్షణ ఇచ్చి, చక్కటి మార్కెటింగ్ సదుపాయాలు కల్పించి,లాభాల బాటలో సంస్థలు నడిచేలా, వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు నివ్వాలని ప్రభుత్వాన్ని వారు కోరారు. అన్నా క్యాంటీన్లతో పాటు,డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథక అమలుకు కృషి చేయాలన్నారు.

పాఠశాలల మధ్యాహ్న భోజన పథకానికి, అన్ని బీసీ,ఎస్సీ,ఎస్టీ ప్రభుత్వ వసతి గృహాలలో,నాణ్యమైన పోషక విలువలు కలిగిన సన్నబియ్యంతో, ప్రాంతాలవారీగా పంపిణీ చేయాలనుకోవడం ఎంతగానో దోహదపడుతుందని శంకరరావు ప్రభుత్వాన్ని ప్రశంసించారు.

# కొత్త రేషన్ కార్డులకు ఈసీ నో బ్రేక్

- తెలంగాణలో ఎమ్మెల్సీల స్థానాలకి ఎన్నికలు
- ఇప్పటికే నోటిఫికేషన్ జారీ చేసిన ఎన్నికల సంఘం
- ఎన్నికల కోడ్ ఉన్నందున రేషన్ కార్డులుండవంటూ పుకార్లు
- అలాంటి ఆదేశాలు ఇవ్వలేదన్న ఎన్నికల సంఘం

హైదరాబాద్ : తెలంగాణలో ప్రస్తుతం కొన్ని జిల్లాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉంది. అందుకని రేషన్ కార్డుల్లో మార్పులు చేర్పుల ప్రక్రియకు ఎన్నికల సంగం బ్రేక్ వేసిందని జోరుగా ప్రచారం జరుగుతోంది. దీన్ని ఎన్నికల సంగం ఖండించింది. అలాంటిదేమీ లేదని ప్రభుత్వానికి అలాంటి ఆదేశాలు జారీ చేయలేదని పేర్కొంది. తెలంగాణలో 2 ఉపాధ్యాయ, ఒక పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నిక జరుగుతోంది. వారం రోజుల క్రితమే నోటిఫికేషన్ వచ్చింది. సోమవారంతో నామినేషన్‌ల గడువు ముగియనుంది. ఈ ఎన్నికలు జరుగుతున్న ఉమ్మడి మెదక్, ఉమ్మడి నిజామాబాద్, ఉమ్మడి ఆదిలాబాద్, ఉమ్మడి కరీంనగర్, ఉమ్మడి వరంగల్, ఉమ్మడి ఖమ్మం ఉమ్మడి నల్గొండ జిల్లాల్లో ఎన్నికల కోడ్ అమలులో ఉంది. అందుకే ఎన్నికల సంఘం రేషన్ కార్డుల అప్డేషన్‌పై ఆంక్షలు విధించిందని ప్రచారం జరిగింది. పదేళ్లుగా ఇవ్వకుండా ఉన్న రేషన్ కార్డులు జారీ చేయాలని ప్రభుత్వం ఈ మధ్యే నిర్ణయం తీసుకుంది. గతంలో ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను పరిశీలిస్తోంది. ఇంకా దరఖాస్తు చేసుకోని వాళ్లు ఎవరైనా ఉంటే మీ సేవ కేంద్రాల ద్వారా కొత్త కార్డులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. ఇప్పటికే కార్డులు ఉన్న వారు కూడా మార్పులు చేర్పులు ఉంటే అప్లై చేయాలని సూచించింది. ఇలా ప్రజలకు రేషన్ కార్డులు ఇస్తామని చెప్పడం ప్రలోభం కిందకు వస్తుందని కోడ్ వయలేషన్ అవుతుందని ఈసీ అభ్యంతరం వ్యక్తం చేసినట్టు ప్రచారం జరిగింది. కానీ ఈసీ ఆ ప్రచారాన్ని కొట్టిపారేసింది. కొత్త రేషన్ కార్డులపై ఎలాంటి అభ్యంతరం చెప్పలేదనిపేర్కొంది. సోషల్ మీడియాలో వస్తున్న వార్తల్లో నిజం లేదని పేర్కొంది. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో ఆరు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. ఏపీలో రెండు గ్రాడ్యుయేట్, ఒక ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి తెలంగాణలో ఒక గ్రాడ్యుయేట్, రెండు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నికల సంఘం వారం క్రితం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఫిబ్రవరి 3న నోటిఫికేషన్ విడుదల కాగా... ఈ నెల 27న పోలింగ్ జరగనుంది. ఆరోజు ఎన్నికలు జరిగే జిల్లాల్లోని స్కూళ్లకు కాలేజీలకు సెలవులు




ప్రకటించారు. మార్చి 3వ తేదీన ఓట్ల లెక్కింపు ఉంటుంది. ఆంధ్రప్రదేశ్‌లో ఉమ్మడి ఉభయ గోదావరి, కృష్ణా – గుంటూరు గ్రాడ్యుయేట్ నియోజకవర్గాలకు, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ ఉపాధ్యాయ స్థానానికి ఎన్నికలు జరుగుతున్నాయి. మెదక్ – నిజామాబాద్ – ఆదిలాబాద్ – కరీంనగర్ ఉపాధ్యాయ నియోజకవర్గానికి, వరంగల్ – ఖమ్మం – నల్గొండ ఉపాధ్యాయ స్థానానికి, మెదక్ – నిజామాబాద్ – ఆదిలాబాద్ – కరీంనగర్ పట్టభద్రుల స్థానానికి ఎన్నికలు జరుపుతున్నారు.

**షెడ్యూల్ పూర్తి వివరాలివే :** నోటిఫికేషన్ విడుదల – ఫిబ్రవరి 3, నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ – ఫిబ్రవరి 10. నామినేషన్ల పరిశీలన – ఫిబ్రవరి 11. నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ – ఫిబ్రవరి 13. పోలింగ్ ప్రక్రియ – ఫిబ్రవరి 27వ తేదీ ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకూ.. ఓట్ల లెక్కింపు ప్రక్రియ – మార్చి 3.

# ఎన్ఎస్ఎస్‌కు నారాయణ విద్యార్థుల ప్రాజెక్టులు

- అంతర్జాతీయ స్థాయిలో అద్భుత ప్రతిభ



గుంటూరు, మేజర్‌న్యూస్: నేషనల్ స్పేస్ సొసైటీ (ఎన్ఎస్ఎస్) నిర్వహించిన 'లివింగ్ ఇన్ హెల్త్ స్పేస్ కాంటెస్ట్ 2024–25'లో గుంటూరు నారాయణ విద్యాసంస్థ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి అంతర్జాతీయ స్థాయిలో సత్తాచాటారు. ఆంధ్రప్రదేశ్ సౌత్ కోస్టల్‌లో బయాలజీ విభాగంలో గుంటూరు ఎస్‌వీఎన్‌సి బ్రాంచ్ నుంచి పంపిన రెండు ప్రాజెక్టులు ఎంపిక కావడం గర్వించదగ్గ విషయమని సౌత్ కోస్టల్ ఆర్‌జీఎం పి.శ్రీనివాసులురెడ్డి అన్నారు. ఈనేపథ్యంలో నారాయణ విద్యాసంస్థలో విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ వేడుకలో గుంటూరు ఏజీఎం కె.విజయబాబు, గుంటూరు–2 హైస్కూల్ కోఆర్డినేటర్ ఎం.సీతారామయ్య, ప్రిన్సిపాల్ కె.లవీనారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్‌జీఎం మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనడం ద్వారా వారి ఆలోచనలు విస్తరించేందుకు, విజ్ఞానాన్ని పెంపొందించేందుకు వేదికగా నిలుస్తుందని చెప్పారు. కేవలం విజయమే కాదని, భవిష్యత్తులో మరిన్ని శాస్త్రీయ ఆవిష్కరణలకు మార్గదర్శకంగా నిలుస్తుందని తెలిపారు. గ్రేడ్ టీమ్)లో కె.నేహశ్రీ, పి.హర్షిత, జి.నెహ్న, కె.తన్మయి, సయ్యద్ సమీనా,గ్రేడ్ టీమ్)లో షేక్ ముస్కాన్ షమైలా, కె.వెంకట సహశ్ర, ఎం.సాయిశ్రీ, బి.లోహిత్, కె.గానగోపాల్ విద్యార్థుల రెండు టీంలు అద్భుత ప్రాజెక్టులతో ప్రపంచ గుర్తింపు పొందాయని ఏజీఎం కె.విజయబాబు, ప్రిన్సిపాల్ లవీనారెడ్డి అభినందించారు. ఈ విజయ సాధనలో మార్గదర్శకులు, ఎన్ఎస్ఎస్ ఇన్‌ఛార్జిలుగా వ్యవహరించిన బోయ జోషి, మండే లీలాకుసుమలకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఇంతటి ఘనత సాధించిన విద్యార్థులకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం టపాసులు పేల్చి విజయోత్సవాన్ని వ్యక్తపరిచారు.

## జివోఐఆర్‌లోనూ మార్పులు తెలుగు భాషకు తిప్పలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వ కొత్త నిర్ణయం మేరకు తెలుగులో కూడా ప్రభుత్వ ఉత్తర్వులను విడుదల చేయడం ప్రారంభించారు. ఉత్తర్వుల కోసం ప్రత్యేకంగా ఉన్న జివోఐఆర్‌లో ఈ మేరకు రెండు రోజులుగా రెండు భాషల్లో ఉత్తర్వులు కనిపిస్తున్నాయి. అనేక శాఖలు ఇప్పటికే రెండు భాషల్లో ఉత్తర్వులను ఇవ్వడం ప్రారంభించగా మిగిలిన శాఖల్లో ఈ ప్రక్రియ ఇంకా కనిపించడం లేదు. అయితే తెలుగు తర్జుమాలో వాడిన భాష గమనిస్తే తెలుగుకు తెగులు పట్టినట్టేనన్న విమర్శలు వస్తున్నాయి. రెండు భాషల్లో ఉత్తర్వుల జారీకి సంబంధించి జివోఐఆర్‌లో కూడా మార్పులు చేశారు. ఉత్తర్వులను డౌన్‌లోడ్ చేసుకునేందుకుగా తెలుగు, ఆరగ్ల భాష ఉత్తర్వులకు విడివిడిగా ఆప్షన్లు ఇవ్వడం గమనార్హం. దీంతో ఎవరికి ఏ భాషా ఉత్తర్వులు కావాలనుకుంటే ఆ భాషలో ఉత్తర్వులు డౌన్‌లోడ్ చేసుకునే అవకాశాలు ఉన్నాయి. కొన్ని ఉత్తర్వుల్లో జీవోకు వాడాల్సిన గవర్నమెంట్ ఆర్డర్ అన్న పదానికి బదులుగా వెళ్లండి, గో అన్న పదాలు ఉపయోగిరచడం గమనార్హం. అలాగే ఆర్థికశాఖ జారీ చేసిన ఒక ఉత్తర్వులో ఒక సంస్థతో ఎరగేజ్‌మెరట్ చేయాలన్న పదలాకు ఏకంగా నిశ్చితార్థం అన్న పదాన్ని ఉపయోగించడం తర్జుమాలో ఘోర లోపాన్ని ఎత్తి చూపిస్తోంది. ఇరకో శాఖ ఉత్తర్వుల్లో సచీదేవికు బదులుగా సచ్చిదేవి అని పొందుపరచడం వంటి అనేక లోపాలు వెలుగుచూసాయి. వీటిని సవరించి చక్కనైన భాషలో ఉత్తర్వులు ఇవ్వాల్సిన అవసరం ఉందని ఉద్యోగులు అభిప్రాయపడుతున్నారు.

# ఆర్ సత్యనారాయణ కుటుంబాన్ని ఆదుకుంటాం

- మాజీ ఎమ్మెల్సీ ఆర్ సత్యనారాయణ ఆశయ సాధన కోసం కృషి చేద్దాం
- జర్నలిస్టుగా సమాజానికి ఎనలేని సేవలు అందించారు
- తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు
- నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసిన నేత
- ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలి: ఎమ్మెల్సీ కోదండరాం




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ ఉద్యమకారుదు, మాజీ ఎమ్మెల్సీ ఆర్ సత్యనారాయణ కుటుంబాన్ని ఆదుకుంటాం అని ఎమ్మెల్సీ కోదండరాం అన్నారు. శనివారం రాత్రి సంగారెడ్డిలో ఉద్యమకారులు నిర్వహించిన ఆర్ సత్యనారాయణ సంస్మరణ సభ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కోదండరాంతో పాటు పలువురు ప్రముఖులు, ఉద్యమకారులు, మేధావులు, ఆలోచనపరులు ఆర్ సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణకు జరిగిన నీటి వాటా అన్యాయంపై ఆర్ సత్యనారాయణ జర్నలిస్టుగా సమాజానికి ఎనలేని సేవలందించారని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో నీటికి జరిగిన అన్యాయంపై ఆర్ సత్యనారాయణ రాసిన కథనాలను స్ఫూర్తిగా తీసుకొని సమైక్యవాదుల నోర్లు మూగించామన్నారు. నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పని చేసిన ఆర్ సత్యనారాయణ మరణం తెలంగాణ సమాజానికి తీరని లోటు అన్నారు. ఆర్ సత్యనారాయణ గుర్తుగా ఉమ్మడి మెదక్ జిల్లాలో ఏదైనా ఒక ప్రాజెక్టుకు పేరు పెట్టడం సముచితమని ఆ దిశగా ప్రయత్నించాలని తాను దానికి పూర్తి మద్దతుని ఇస్తానన్నారు. ఆర్ సత్యనారాయణ కుటుంబానికి సైతం అండగా ఉంటామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. సీనియర్ జర్నలిస్ట్ మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ ఆర్ సత్యనారాయణ జర్నలిస్టుగా సమాజం కోసం పనిచేయడంతో పాటు ఎంతో మంది జర్నలిస్టులను తయారు చసిన ఘనత ఆర్ సత్యనారాయణ ది అన్నారుఆ. ఆర్ సత్యనారాయణ జ్ఞాపకాలు చిరస్థాయిగా ఉండేందుకు ఆయన అనుభవాలను పుస్తక రూపంలో తీసుకురావాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత అధ్యక్షత వహించిన కృష్ణ కుమార్ మాట్లాడుతూ ఆదివాసి హక్కుల కోసం పోరాటం చేసే సంస్థలు, వ్యక్తులపై టాడా కేసులు నమోదు చేస్తే ఆదివాసిల పక్షాన పౌరహక్కుల సంఘాల నేతలను రప్పించి పోరాటాలు చేయించడంలో కీలక భూమిక పోషించారని అన్నారు. అదేవిధంగా అట్టడుగు స్థాయిలో ఉన్న వారు నిరక్షరాశులుగా ఉండకూడదంటూ ప్రతి ఒక్కరికి చదువు రాజ్యాంగం ఇచ్చిన హక్కు అంటూ విద్యా వ్యాప్తి కోసం ఆర్ సత్యనారాయణ చేసిన కృషి ఎంతో గొప్పది. సమాజంలో సేవలందిస్తున్న స్వచ్ఛంద సంస్థలను ఏర్పాటు చేయించి నిరుపేదలకు ప్రభుత్వాలకు వారధిగా ఉండాలని ఎంతోమందిని ప్రోత్సహించిన ఘనత ఆర్ సత్యనారాయణది అని అన్నారు. టీపీటీఎఫ్ మాజీ అధ్యక్షుడు వై అశోక్ కుమార్ మాట్లాడుతూ కార్మికులు, కర్షకుల పక్షాన సైతం నిలబడి వారి హక్కులు, అసంఘటిత కార్మిక పక్షపాతిగా జర్నలిస్టుగా తన వంతు బాధ్యత పోషించారనడంలో ఎలాంటి సందేహం లేదు. ఉద్యోగ, ఉపాధ్యాయ సంస్థలతోపాటు జర్నలిస్టు సంఘాల్లో సైతం హక్కుల సాధన కోసం చేస్తున్న పోరాటాలకు మద్దతుగా నిలిచారు. ప్రభుత్వాలు ప్రజలపై పన్నుల భారం మోపిన సమయాల్లో మేధావులను కూడగట్టి నిరసన కార్యక్రమాలు చేయించి ప్రజల పక్షాన నిస్వార్ధంగా సీనియర్ జర్నలిస్ట్ ఆర్ సత్యనారాయణ నిలిచారు. మలి విడత తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించిన ఆర్. సత్యనారాయణ పోషించారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావంలో ఆర్. సత్యనారాయణ సహకారం అందించారు. ఇటు జర్నలిస్టుగా అటు ఉద్యమకారునిగా ఆయన సేవలను గుర్తించిన కేసీఆర్ 2008 లో కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం వచ్చినప్పటికీ ఉద్యమానికి భూతం ఇవ్వాలని ఉద్దేశంతో తన పదవికి రాజీనామా చేసిన గొప్ప నాయకుడు అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల శ్రీనివాస్, యాదగిరి నాయకులు రషీద్, చంద్రమోహన్, చిట్టి, వేణుగోపాల్, కృష్ణ కుమార్, సోమశేఖర్, అనుముల రామచందర్, ఆర్ సత్యనారాయణ కుమారుడు ఆర్ నూతన్ తదితరులు పాల్గొన్నారు.



# హస్తిన పీఠంపై కాషాయ జెండా

## 26 ఏళ్ల తరువాత దేశ రాజధానిలో కమల వికాసం

## పక్కా ప్రణాళికలతో ఆప్ ఉద్దండులను మట్టికరిపించిన బీజేపీ

## కాంగ్రెస్ పార్టీకి మళ్లీ సున్నా మార్కులే



**మూడు పర్యాయాలు దేశంలో అధికారాన్ని దక్కించుకున్నా... దేశ రాజధాని ఢిల్లీలో మాత్రం జెండా ఎగరవేయలేకపోయిన భారతీయ జనతా పార్టీ.. ఈసారి మాత్రం అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంది. 26 ఏళ్ల తరువాత ఢిల్లీకి రాజా అనిపించుకుంది భారతీయ జనతా పార్టీ. దేశ రాజధానిలో ఊరిస్తున్న విజయం కోసం పక్కా ప్రణాళికతో ముందుకు సాగారు కమలనాథులు. కొన్ని నెలల ముందే గ్రౌండ్ వర్క్ మొదలుపెట్టారు. గతంలో ఎన్నడూ లేనంతగా సంక్షేమ పథకాలకు పెద్దపీట వేశారు. విజయమే లక్ష్యంగా ఢిల్లీ గల్లీల్లో దూసుకుపోయారు. మూడోసారి అధికారంలోకి వచ్చినప్పటి నుంచే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు కోసం పక్కా ప్రణాళికతో ముందుకు సాగిన బీజేపీ.. ఈసారి ఆప్‌కు మాత్రం ఛాన్స్ ఇవ్వకుండా అధికారాన్ని తమ సొంతం చేసుకుంది. ఇందుకోసం పక్కా సోషల్ ఇంజినీరింగ్ చేపట్టడంతో పాటు ఆప్‌కు ధీటుగా హామీలను ఇచ్చింది కమలం పార్టీ. మరిన్ని వివరాలలోకి వెళితే....**

27 ఏళ్ల తరువాత ఢిల్లీలో బీజేపీ అధికారంలోకి వచ్చింది . 2025 అసెంబ్లీ ఎన్నికల్లో 10 ఏళ్లు అధికారంలో ఉన్న ఆప్ ను ఓడించి బీజేపీ పవర్ చేపడుతోంది. . బీజేపీకి స్పష్టమైన మెజారిటీ దక్కాయి. . ఈ నేపథ్యంలో దిల్లీ పీఠాన్ని దక్కించుకోవాలని పంతం పట్టిన కమలనాథులు తమ వ్యూహాలతో ఆప్ను మట్టికరిపించారు. కేజ్రీవాల్ పాలనా వైఫల్యాలను ఎండగట్టడం, స్థానిక సమస్యల పరిష్కారం, 'ఉచిత' వ్యూహాలు, ఒక్క ఛాన్స్ అంటూ ప్రచారపర్వం కొనసాగించిన భాజపాకే దిల్లీ ఓటర్లు ఈసారి జైకొట్టారు!

**ఇండియా కూటమి చీలిక కూడా ఢిల్లీలో ఆప్కు నష్టం :** ఇండియా కూటమి చీలిక కూడా ఢిల్లీలో ఆప్కు నష్టం కలిగించిందని ఫలితాల సరళి స్పష్టం చేస్తోంది. ఈ ఎన్నికల్లో ఆప్తో పొత్తుకు కాంగ్రెస్ ముందుకొచ్చినా.. అందుకు కేజ్రీవాల్ నో చెప్పారు. దీంతో కాంగ్రెస్ సొంతంగా పోటీ చేసింది. దాదాపు 7శాతానికి పైగా ఓటింగ్ను దక్కించుకుంది. ప్రభుత్వ వ్యతిరేక ఓటును కాంగ్రెస్ ఎంతో కొంత చీల్చడం కూడా బీజేపీకి కలిసొచ్చింది. ఆప్, కాంగ్రెస్కి కలిపి 50శాతం వరకు ఓట్ షేరింగ్ వచ్చినట్టు కనిపిస్తోంది. ఇక సొంతంగా పోటీ చేసిన బీజేపీ 48శాతం ఓట్లతో 40కి పైగా సీట్లను గెలుచుకుంది. బీజేపీ కంటే ఇండియా కూటమికి ఎక్కువ ఓట్లు వచ్చినా విడివిడిగా పోటీచేయడం వల్ల గెలుపు సాధ్యంకాలేదు.

### క్లీన్ స్వీప్

దేశ రాజధాని ఢిల్లీలో బీజేపీ క్లీన్ స్వీప్ చేసింది. మొత్తం ఏడు లోక్సభ స్థానాల్లో ఘన విజయం సాధించింది. అక్కడ అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీకి మళ్లీ ఘోర పరాభావం ఎదురైంది. 2014, 2019 సార్వత్రిక ఎన్నికల్లోనూ బీజేపీ ఏడు స్థానాలను కైవసం చేసుకున్నది. కాగా, ఈసారి ఇండియా కూటమిలో భాగంగా ఆమ్ ఆద్మీ పార్టీ ఈస్ట్ ఢిల్లీ, వెస్ట్ ఢిల్లీ, న్యూ ఢిల్లీ, సౌత్ ఢిల్లీలో పోటీ చేసింది. కాంగ్రెస్ చాంద్నిచౌక్, నార్త్ఈస్ట్ ఢిల్లీ, నార్త్ వెస్ట్ ఢిల్లీలో తమ అభ్యర్థులను బరిలోకి దించింది. వీరంతా బీజేపీ అభ్యర్థుల చేతుల్లో ఓడిపోయారు.

### క్షేత్రస్థాయిలోనూ బీజేపీ పక్కా వ్యూహం

గెలుపు కోసం క్షేత్రస్థాయిలోనూ బీజేపీ పక్కా వ్యూహంతో ముందుకు సాగింది. ప్రతి బూత్లో కనీసం 50శాతం ఓట్లు సాధించేలా కార్యకర్తలకు లక్ష్యాన్ని నిర్దేశించింది. అసెంబ్లీ స్థాయిలో గతంలో సాధించిన కంటే 20 వేల ఓట్లను అధికంగా సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మేరకు పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అధిష్ఠానం దిశానిర్దేశం చేసింది. గత కొన్ని నెలలుగా బూత్ స్థాయిలో ఓటర్ల జాబితాను బీజేపీ క్షుణ్ణంగా పరిశీలించింది. పార్టీ అనుకూల, వ్యతిరేక ఓటర్లపై కచ్చితమైన అంచనాకు వచ్చింది. త ద్వారా వ్యతిరేక ఓటర్లను తమవైపు ఆకర్షించేందుకు వారితో చర్చలు జరిపేందుకు ఆ పార్టీకి అవకాశం దక్కింది.

### ప్రచారకర్తలుగా పలు రాష్ట్రాల నేతలు

కరోనా సమయంలో ఇతర రాష్ట్రాలకు చెందిన చాలా మంది ఢిల్లీ వదలి తమ స్వస్థలాలకు వెళ్లిపోయారు. ఓటర్ల జాబితా ప్రకారం పార్టీ కార్యకర్తలు వారందరికీ ఫోన్లు చేసి ఓటు వేసేందుకు పిలిపించారు. వీరిలో ప్రధానంగా ఉత్తర్రపదేశ్, బిహార్, ఝార ండ్, ఉత్తరాఖండ్ నుంచి వచ్చి దిల్లీలో ఉంటున్న ప్రజలపై బీజేపీ దృష్టి సారించింది. వారి ఓట్లను చాలా కీలకంగా భావించిన పార్టీ అధిష్ఠానం ఆయా రాష్ట్రాలకు చెందిన నేతలను ప్రచారకర్తలుగా నియమించింది. ఇది కూడా బీజేపీ గెలుపులో కీలకమనే చెప్పాలి.

### జాతీయ స్థాయి నాయకులకు కీలక బాధ్యతలు

బూత్, నియోజకవర్గ స్థాయిలో పరిస్థితులను గమనించేందుకు జాతీయ స్థాయి నాయకులకు పార్టీ అధిష్ఠానం కీలక బాధ్యతలు అప్పగించింది. కేంద్ర మంత్రులు, పక్క రాష్ట్రాల్లోని పార్టీ ముఖ్య నేతలకు నిర్దిష్ఠమైన బాధ్యతలు అప్పగించింది. కేంద్రమంత్రులు ఒక్కొక్కరికీ రెండు నియోజకవర్గాలను కేటాయించి అక్కడ తీసుకుంటున్న ప్రతి నిర్ణయానికీ వారే బాధ్యులని స్పష్టం చేసింది. క్షేత్ర స్థాయిలో పని చేసే బృందం ప్రతిరోజూ అధిష్ఠానానికి నివేదిక ఇచ్చేలా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గాన్ని %దీబ్రూ% కొన్ని క్లస్టర్లుగా విభజించింది. వీటిలో మురికివాడలు, అనధికార కాలనీలు, వీధి వ్యాపారులు ఎక్కువగా నివసించే ప్రాంతాలపై దృష్టి సారించింది. ప్రతి ఇంటికీ వెళ్లి వారి సమస్యలు తెలుసుకొని, అధికారంలోకి వస్తే వాటిని పరిష్కరిస్తామని స్పష్టమైన హామీలు ఇస్తోంది. ఈ ప్రక్రియలో ఆర్ఎస్ఎస్ కీలకంగా వ్యవహరించింది.



### ఇచ్చిన హామీలు అత్యంత కీలకం

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కమల వికాసానికి ఆ పార్టీ ఆ ఇచ్చిన హామీలు అత్యంత కీలకమని చెప్పాలి. గతంలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ తమ మేనిఫెస్టోనూ ప్రకటించింది బీజేపీ. ఓటర్లను తమ వైపు తిప్పుకునేందుకు మూడు విడతల్లో మేనిఫెస్టో ప్రకటించిన కమలం పార్టీ ఎన్నడూ లేనంతగా హామీల వర్షం కురిపించింది. పేద కుటుంబాలకు 500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్, గర్భిణీలకు 21 వేల ఆర్థిక సాయం, సీనియర్ సిటిజన్లకు రూ.2,500 పెన్షన్, వితంతువులు, నిరుపేద మహిళల రూ.2,500 పెన్షన్, అటల్ క్యాంటిన్లతో 5 రూపాయలకే భోజనం, ఆటో–టాక్సీ డ్రైవర్లకు సంక్షేమ బోర్డు, రూ.10 లక్షల జీవిత బీమా, గృహ కార్మికులకు సంక్షేమ బోర్డు, రూ.10 లక్షల జీవిత బీమా, ఢిల్లీ ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు, స్వయం సహాయక బృందాల్లో పనిచేసే మహిళలకు ₹1 లక్ష వరకు వడ్డీ లేని రుణాలు వంటి హామీలతో ఓటర్లను ఆకట్టుకుంది. వీటితో పాటు యమునా నది ప్రక్షాళన వంటి మరికొన్ని హామీలు ఇచ్చింది.

### పన్ను మినహాయింపుల అంశంతో ప్రభావితం

కేంద్ర బడ్జెట్లో పన్ను మినహాయింపుల అంశం మధ్యతరగతి ఓటర్లు బీజేపీ వైపు మొగ్గేలా చేసినట్టు ఫలితాల సరళిని బట్టి అర్థమవుతోంది. మధ్యతరగతి ఎక్కువగా ఉన్న ఢిల్లీలో బీజేపీకి స్పష్టమైన మెజారిటీ దక్కింది. ఇక ఆప్ ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత కూడా బీజేపీకి బాగానే కలిసొచ్చింది. ఢిల్లీ లిక్కర్స్కామ్, శీష్మహల్ వివాదం, అవినీతి, యమునా కాలుష్యం వివాదం ఆప్కు ఉన్న క్లీన్ ఇమేజ్ను దెబ్బతీసింది. దీనికి తోడు కేజ్రీవాల్ మానసపుత్రికలైన మొహల్లా హాస్పిటల్స్, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యకు ఈసారి ఓటర్లు పట్టం కట్టలేదు.

**సీఎం ఫేస్ లేకుండానే.. :** దేశ రాజధాని నగరంలో ఎలాగైనా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయాలనే సంకల్పంతో ఉన్న భాజపా.. ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరనే విషయాన్ని చెప్పకుండానే ఎన్నికలకు వెళ్లింది. ప్రచారంలో ప్రధాని మోదీ స్టార్ క్యాంపెయినర్గా నిలవగా, అమిత్ షా, యోగి ఆదిత్యనాథ్లు సైతం ప్రచారంలో పాల్గొని దిల్లీ ఓటర్లను తమవైపు ఆకర్షించే ప్రయత్నం చేశారు. మరోవైపు భాజపాకు స్థానికంగా బలమైన నాయకుడు లేకపోవడాన్ని ప్రధానాస్త్రంగా తీసుకున్న ఆప్.. సీఎం అభ్యర్థిని ప్రకటించడంలో కాషాయ పార్టీ విఫలమైందని ప్రచారం చేసింది. కానీ అదేమీ ఫలించలేదు.

**టార్గెట్ కేజ్రీవాల్..! :** దిల్లీ మాజీ సీఎం, ఆప్ అధినేత కేజ్రీవాల్ లక్ష్యంగానే కాషాయ పార్టీ పావులు కదిపింది. ఎన్నికల ప్రచారం కూడా ఆయన చుట్టే కొనసాగింది. తన ప్రచారంలో కేజ్రీవాల్ టార్గెట్ చేసిన ప్రధాని మోదీ.. శీష్మహల్ (అద్దాల మేడ) వివాదాన్ని ప్రధాన ఆయుధంగా ప్రయోగించారు. కోట్లాది రూపాయల ప్రజా ధనాన్ని వృథా చేశారని ఆరోపిస్తూ.. ఆప్ నేతలు అవినీతిలో కూరుకుపోయారనే అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రయత్నించారు. వీటితోపాటు దేశ రాజధానిలో అభివృద్ధి కుంటుపడిందని చెప్పే ప్రయత్నం చేశారు.

**ఆపరేషన్ 'లోకల్'..** ఈసారి వ్యూహం మార్చిన భాజపా.. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో స్థానిక అంశాల పైనే ప్రధానంగా దృష్టి సారించింది. రోడ్ల నిర్వహణ, నీటి కొరత, కాలుష్యం, మౌలిక సదుపాయాల కల్పనలో ఆప్ ప్రభుత్వం విఫలమైందనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లింది. ఒక్కసారి అవకాశం ఇస్తే దిల్లీని ప్రపంచస్థాయి రాజధానిగా అద్భుతంగా తీర్చిదిద్దుతామంటూ హామీ ఇచ్చింది. అయితే, దిల్లీ ఎదుర్కొంటున్న సమస్యలన్నింటికీ మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వమే కారణమని ఆప్ వాదించినప్పటికీ.. అవినీతి ఆరోపణలు, అగ్రనేతల అరెస్టులు వం టివి పార్టీపై ప్రభావం చూపించినట్లు తెలుస్తోంది. దిల్లీ జనాభాలో 40 శాతం వాటా కలిగిన మధ్యతరగతి వర్గాన్ని అసంతృప్తికి గురిచేసింది.

**భాజపావైపు మహిళా ఓటర్లు..** దిల్లీ ఎన్నికల్లో మహిళల ఓట్లను దక్కించుకునేందుకు అన్ని పార్టీలు వరాల జల్లు కురిపించాయి. దిల్లీలో 71 లక్షల మహిళా మంది ఓటర్లు ఉన్నారు. 2020లో ఆప్నకు 60 శాతం ఓట్లు రాగా.. భాజపాకు దక్కిన వాటా మాత్రం 35 శాతమే. కానీ ఈసారి రివర్స్ ట్రెండ్ కనిపించింది. 'మహిళా సమృద్ధి యోజన' కింద దిల్లీలోని మహిళలకు నెలకు రూ.2500 ఆర్థిక సాయాన్ని అందిస్తామని భాజపా హామీ ఇచ్చింది. అదేగా కుండా గర్భిణీలకు రూ.21వేల ఆర్థిక సాయం చేస్తానని చెప్పింది. ఇదే తరహా హామీలు ఇతర పార్టీల నుంచి వచ్చినప్పటికీ.. ఒక్క ఛాన్స్ అంటూ రిక్వెస్ట్ చేసిన కమలం వైపే వారు మొగ్గుచూపారు. హామీల అమలు విషయంలో అసమర్థత ఆప్ను దెబ్బతీసిందని తెలుస్తోంది.

**పూర్వాంచలి ఓటర్లు..** దిల్లీలో 40 లక్షల మంది పూర్వాంచలీలు ఉన్నారు. వారి మద్దతున్నవారే దాదాపు ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే అవకాశముంటుంది. 20 సీట్లలో వారి ఆధిపత్యం ఉంటుంది. వారిని ఆకట్టుకునేందుకు భాజపా మిత్రపక్షాలను రంగంలోకి దింపింది. బురారీలో జేడీయూ, దేవ్లీ నుంచి ఎల్జేపీ (%=ఎ%) నుంచి అభ్యర్థులను బరిలోకి దింపింది. అయితే ఆ వ్యూహం భాజపాకు పెద్దగా లాభించలేదు.


**విపక్ష కూటమి విడివిడిగా..** కేంద్రంలో ఎన్డీయే కూటమిని సవాల్ చేస్తూ.. విపక్ష పార్టీలన్నీ కలిసి 'ఇండియా' కూటమిగా ఏర్పడ్డాయి. అందులో ఆప్, కాంగ్రెస్ కూడా భాగస్వాములే. కానీ కొన్ని నెలల క్రితం జరిగిన హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో రెండూ విడివిడిగా పోటీ చేశాయి. దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో అదే దారి ఎంచుకున్నాయి. రెండు పార్టీలు 70 స్థానాల్లో అభ్యర్థులను నిలబెట్టాయి. దాంతో భాజపా వ్యతిరేక ఓటు చీలి, భాజపాకు లాభించదని తెలుస్తోంది. ఇది చాలదన్నట్టు మరికొన్ని విపక్ష పార్టీలైన బీఎస్పీ, లెఫ్ట్, ఏఐఎంఐఎం, ఆజాద్ సమాజ్పార్టీ, ఎన్సీపీ కూడా ఎన్నికల్లో తలపడటం ఆప్కు తీవ్ర నష్టం కలిగించిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. మరోవైపు భాజపా నేతృత్వంలోని ఎన్డీయే కూటమిలో మాత్రం ఐక్యత కనిపించింది. భాజపా అగ్రనేతలే కాకుండా, మిత్రపక్షాలకు చెందిన ఇతర నేతలు ప్రచారంలో పాల్గొనడం లాభించిదనే చెప్పొచ్చు.

**'ఉచిత' వ్యూహం :** పార్టీలు ప్రకటించే ఉచిత పథకాలపైనా భాజపా తన వైఖరిని మార్చుకున్నట్లు తెలుస్తోంది. ఇటీవలే మహారాష్ట్రలో 'ఉచిత' వ్యూహం సత్ఫలితాలు ఇచ్చిన నేపథ్యంలో దాన్ని దిల్లీలో ఉపయోగించినట్లు కనిపిస్తోంది. గతంలో ఆమ్ఆద్మీ ఉచితాలపై విరుచుకుపడిన భాజపా.. తాము అధికారంలోకి వస్తే పాత పథకాలను కొనసాగిస్తామని హామీ ఇచ్చింది. పేదలకు ఇళ్ల కార్యక్రమాన్ని ఇటీవల ప్రారంభించింది.

## ఢిల్లీ ముఖ్యమంత్రి రేసులో ఐదుగురు

ఢిల్లీ సీఎం రేసులో ప్రస్తుతం ఐదుగురు నేతలు ఉన్నారు. వారిలో న్యూఢిల్లీ నియోజకవర్గం నుంచి మాజీ సీఎం, ఆప్ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ ను ఓడించిన పర్వేష్ సాహిబ్ సింగ్ వర్మ ముందంజలో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే, సీఎం ఎంపిక అధిష్టానం చేతిలో ఉందని, బీజేపీ అగ్రనాయకత్వం నిర్ణయించే వ్యక్తి సీఎం అవుతారని ఢిల్లీ బీజేపీ నేతలు చెబుతున్నారు.

**పర్వేష్ సాహిబ్ సింగ్ వర్మ :** న్యూఢిల్లీ స్థానంలో ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ను ఓడించిన తర్వాత మాజీ ఎంపి పర్వేష్ సాహిబ్ సింగ్ వర్మ బీజేపీకి ప్రముఖ వ్యక్తిగా మారారు. ఢిల్లీ మాజీ సిఎం సాహిబ్ సింగ్ వర్మ కుమారుడు. ఈ విజయంతో "జెయింట్ కిల్లర్" అనే బిరుదును పర్వేశ్ వర్మ సంపాదించారు. ఎందుకంటే అతను కేజ్రీవాల్ కోటను బద్ధలు కొట్టగలిగాడు.





**విజేందర్ గుప్తా :** బీజేపీ సీనియర్ నాయకుడు, ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడిగా ఉన్న విజేందర్ గుప్తా కూడా సీఎం రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. ఆయన 2015, 2020 అసెంబ్లీ ఎన్నికల్లో రోహిణి స్థానం నుంచి విజయం సాధించి, 2025 లో హ్యాట్రిక్ కొట్టడానికి సిద్ధంగా ఉన్నారు. ఆప్ ఆధిపత్యం ఉన్నప్పటికీ 2015, 2020 ఎన్నికల్లో గెలిచారు. గుప్తా ఢిల్లీ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడిగా కూడా పనిచేశారు. అతని అనుభవం, చొరవల కారణంగా ఆయన బీజేపీలో కీలక వ్యక్తిగా నిలిచారు.

**మజీందర్ సింగ్ సిర్సా :** రాజౌరి గార్డెన్ విధానసభ నియోజకవర్గం నుండి బీజేపీ అభ్యర్థిగా విజయం సాధించబోతున్న మజీందర్ సింగ్ సిర్సా కూడా ఢిల్లీ సీఎం రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. ఆప్ నుంచి ఢిల్లీని కైవసం చేసుకున్న తర్వాత బీజేపీ ఇప్పుడు పంజాబ్ పై దృష్టి సారించినందున.. పంజాబ్ మూలాలున్న మజీందర్ సింగ్ సిర్సా ఢిల్లీలో ముఖ్యమంత్రి పదవికి సరైన వ్యక్తి అని బీజేపీ అధిష్టానం భావించే అవకాశం ఉంది.





**దుష్యంత్ గౌతమ్ :** బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, దళిత నాయకుడు దుష్యంత్ గౌతమ్ కూడా ఢిల్లీ ముఖ్యమంత్రి పదవికి పోటీలో ఉన్నారు. కరోల్ బాగ్ స్థానంలో ఆప్ తరపున విశేష్ రవికి వ్యతిరేకంగా ఆయన పోటీ చేశారు. ఢిల్లీలో మద్దతు ఉన్న ముఖ్యమంత్రి అభ్యర్థులలో ఆయన ఒకరు.

**హరీష్ ఖురానా :** మోతీ నగర్ నియోజకవర్గం నుండి బీజేపీ అభ్యర్థిగా ఉన్నారు. హరీశ్ ఖురానా 1993 నుండి 1996 వరకు ఢిల్లీ మూడవ ముఖ్యమంత్రిగా పనిచేసిన సీనియర్ బిజెపి నాయకుడు మదన్ లాల్ ఖురానా కుమారుడు. ఈ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా ఎన్నికల అరంగేట్రం చేస్తున్నారు. ఖురానా బీజేపీ ఢిల్లీ యూనిట్ కార్యదర్శిగా పనిచేశారు. ఆయన ప్రజా సంబంధాల సెల్ మాజీ కన్వీనర్, ఢిల్లీ బీజేపీ ప్రతినిధి కూడా.



## విరాట్ ఫిట్నెస్ అప్డేట్- కోచ్ ఏమన్నాడంటే?

ఇంగ్లాండ్ సిరీస్లో గాయం కారణంగా తొలి వన్డేకు దూరమైన టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ రెండో మ్యాచ్లో బరిలోకి దిగే అవకాశం కనిపిస్తోంది. ఇటీవల మోకాలి నొప్పికి గురైన విరాట్ ప్రస్తుతం కోలుకున్నాడు. ఈ మేరకు విరాట్ మ్యాచ్ ఆడేందుకు ఫిట్గా ఉన్నట్లు టీమ్ఇండియా బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్ వెల్లడించారు.'విరాట్ కోహ్లీ ఆడేందుకు ఫిట్గా ఉన్నాడు. అతను ప్రాక్టీస్ కోసం వచ్చాడు. బాగా సన్నద్ధమయ్యాడు' అని సితాన్షు పేర్కొన్నారు. ఇక విరాట్ నెట్స్లో కష్టపడుతున్న వీడియోలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.
అయితే రెండో వన్డేలో విరాట్ ఆడితే ఎవరిని తుది జట్టు నుంచి తప్పిస్తారనేది ఆసక్తికరంగా మారింది. తొలి మ్యాచ్లో కోహ్లీ ఆడకపోవడం వల్ల శ్రేయస్ అయ్యర్ను తుది జట్టులోకి తీసుకున్నారు. అయితే వచ్చిన అవకాశాన్ని అయ్యర్ రెండు చేతులా అందిపుచ్చుకున్నాడు. మెరుపు అర్ధ శతకంతో ఆకట్టుకున్నాడు. దీంతో తనపై తర్వాతి మ్యాచ్కు వేటు వేసే ఛాన్స్ లేదు. ఈ విషయం గురించి భారత బ్యాటింగ్ కోచ్ను అడగ్గా 'కెప్టెన్ (రోహిత్ శర్మ), కోచ్ (గౌతమ్ గంభీర్) దీనిపై నిర్ణయం తీసుకుంటారు. నేను దీనికి సమాధానం చెప్పలేను' అని సితాన్షు వివరించారు.
కాగా, తొలి మ్యాచ్లో గెలిచి ఊపుమీదున్న టీమ్ఇండియా రెండో వన్డేలోనూ నెగ్గి సిరీస్ను ఒక మ్యాచ్ మిగిలుండగానే చేజిక్కించుకోవాలని ప్రణాళికలు రచిస్తోంది. ఇరు జట్ల మధ్య ఆదివారం రెండో వన్డే జరగనుంది. కటక్ బరాబతి స్టేడియం ఈ మ్యాచ్కు వేదిక కానుంది.



## టీమిండియాతో రెండో వన్డే.. ఇద్దరు ఫాస్ట్ బౌలర్లను రంగంలోకి దింపుతున్న ఇంగ్లాండ్



కటక్ వేదికగా భారత్, ఇంగ్లాండ్ ఆదివారం (ఫిబ్రవరి 9) రెండో వన్డేకు సిద్ధమయ్యాయి. తొలి వన్డేలో గెలిచి టీమిండియా ఆత్మవిశ్వాసంతో ఉంటే.. ఇంగ్లాండ్ ఎలాగైనా రెండో వన్డే గెలవాలనే ఒత్తిడిలో ఉంది. ఈ మ్యాచ్ లో రోహిత్ సేన గెలిస్తే మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్ కైవసం చేసుకుంటుంది. మరోవైపు రేపు జరగనున్న వన్డేలో గెలిస్తేనే సిరీస్ లో ఆశలు సజీవంగా ఉంటాయి. ఈ నేపథ్యంలో నేపథ్యంలో ఇరు జట్లు గెలుపే లక్ష్యంగా బరిలోకి దిగుతున్నాయి. రాత్రి 9:30 నిమిషాలకు మ్యాచ్ జరగనుందితొలి వన్డేలో ఇంగ్లాండ్ బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో పూర్తిగా విఫలమైంది. బ్యాటింగ్ లో బట్లర్ సేన ఎలాంటి మార్పులు చేసే అవకాశం కనిపించడం లేదు. అనుభవం లేని వికెట్ కీపర్ బ్యాటర్ జెమీ స్మిత్ ను ఆ జట్టు ఆడించే సాహసం చేయకపోవచ్చు. ఇక బౌలింగ్ లో రెండు మార్పులు చేయనుంది. సాకిబ్ మహమ్మద్ స్థానంలో స్పీడ్ సంచలనం మార్క్ వుడ్ కు జట్టులోకి రానున్నాడు. బ్రైడం కార్స్ స్థానంలో అట్కిన్సన్ కు చోటు అవకాశం రానుంది. తొలి వన్డేలో ఆదిల్ రషీద్ ఏ ఒక్క బౌలర్ ఆకట్టుకోలేదు. దీంతో మార్క్ వుడ్, అట్కిన్సన్ లపై ఇంగ్లాండ్ భారీ ఆశలే పెట్టుకుంది. టీమిండియా విషయానికి వస్తే కటక్ వన్డే కోహ్లీ ఆడడం కన్ఫర్మ్ అయిపోయింది. మోకాలి నొప్పి కారణంగా తొలి వన్డేకు దూరమైన విరాట్ జైశ్వాల్ స్థానంలో బరిలోకి దిగనున్నాడు. కోహ్లీ అసలైతే శ్రేయాస్ అయ్యర్ స్థానంలో తుది జట్టులోకి రావాలి. కానీ కోహ్లీ స్థానంలో శ్రేయాస్ అయ్యర్ వచ్చి అద్భుతమైన హాఫ్ సెంచరీతో ఆకట్టుకున్నాడు. 36 బంతుల్లోనే 59 పరుగులు చేసి మ్యాచ్ స్వరూపాన్నే మార్చేశాడు. మరోవైపు తొలి వన్డేలో జైశ్వాల్ ఆకట్టుకొలేకపోయాడు. జైశ్వాల్ బెంచ్ కు పరిమితం కావొచ్చు. ఈ ఒక్క మార్పు మినహాయిస్తే భారత్ తొలి వన్డేలో ఆడిన జట్టుతోనే బరిలోకి దిగొచ్చు.

### టీ20 క్రికెట్.. 1000 వికెట్లు పడగొట్టడమే

## నా టార్గెట్: రషీద్ ఖాన్



అఫ్గాన్ స్పిన్నర్ రషీద్ ఖాన్ టీ20ల్లో దూసుకుపోతున్నాడు. వివిధ లీగ్ల్లో ఆడుతూ తన స్పిన్ మయాజాలంతో రికార్డుల మీద రికార్డులు నెలకొల్పుతున్నాడు. ప్రస్తుతం దక్షిణాఫ్రికా వేదికగా జరుగుతోన్న %ూా%20 లీగ్లో ఎంఐ కేప్టౌన్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న 26 ఏళ్ల రషీద్.. పార్ల్ రాయల్స్ జట్టుతో జరిగిన మ్యాచ్లో రెండు వికెట్లు పడగొట్టాడు. ఈ క్రమంలోనే టీ20ల్లో (అంతర్జాతీయం లీగ్లు) కలిసి 633 వికెట్లు పూర్తి చేసుకుని టీ20ల్లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్గా ప్రపంచ రికార్డు సృష్టించాడు. అంతకుముందు ఈ రికార్డు వెస్టిండీస్ మాజీ ఆల్రౌండర్ డ్వేన్ బ్రావో (631 వికెట్లు, 582 మ్యాచులు) పేరిట ఉండేది. ప్రపంచ రికార్డు సాధించడంపై రషీద్ ఖాన్ స్పందించాడు. 'టీ20 క్రికెట్లో అత్యధిక వికెట్లు పడగొట్టిన బౌలర్గా నిలవడం ఎంతో సంతృప్తినిస్తోంది. 15-20 ఏళ్లు ఆడితే ఈ రికార్డు బ్రేక్ చేయవచ్చేమో అనుకున్నా. కానీ, తొమ్మిదేళ్ల కెరీర్లోనే ఇది సాధించా. ఇన్ని అంతర్జాతీయ టీ20లు, లీగ్లు ఆడతానని నేనెప్పుడూ అనుకోలేదు. ఇక 1000 వికెట్లు పడగొట్టడమే నా టార్గెట్. ఫిట్గా ఉంటే వచ్చే మూడున్నర, నాలుగేళ్లలో దాన్ని అందుకుంటా' అని రషీద్ వివరించాడు. ఐపీఎల్లో రషీద్ సన్రైజర్స్ హైదరాబాద్ జట్టుకు చాన్నాళ్లు ప్రాతినిధ్యం వహించి తెలుగు క్రికెట్ అభిమానుల్లో మంచి క్రేజ్ సంపాదించుకున్నాడు. ప్రస్తుతం ఐపీఎల్లో గుజరాత్ టైటాన్స్కు ఆడుతున్నాడు. ఈ స్పిన్నర్ అఫ్గాన్ తరఫున ఇప్పటివరకు 161 వికెట్లు పడగొట్టాడు. ఇతను మరో నాలుగు వికెట్లు తీస్తే న్యూజిలాండ్ పేసర్ టిమ్ సౌథీ (164)ను అధిగమించి అంతర్జాతీయ క్రికెట్లో అత్యధిక వికెట్లు సాధించిన బౌలర్గా రికార్డు సృష్టిస్తాడు.

## 'ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్.. పాకిస్థాన్ కు రియల్ టాస్క్'



ప్రతిష్టాత్మక ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ఫిబ్రవరి 19 నుంచి ప్రారంభంకానుంది. భారత్ ఆడే మ్యాచ్లు దుబాయ్లో మిగతా మ్యాచ్లన్నీ పాక్లో నిర్వహించేలా షెడ్యూల్ రూపొందించారు. చాలా ఏళ్ల తర్వాత పాకిస్థాన్ ఐసీసీ ఈవెంట్కు ఆతిథ్యమిస్తుండటం విశేషం. 1996 ప్రపంచ కప్ తర్వాత ఆ దేశంలో ఐసీసీ టోర్నీ జరగడం ఇదే తొలిసారి. 1996 వరల్డ్ కప్నకు శ్రీలంక, పాకిస్థాన్ ఆతిథ్యమిచ్చాయి. ఈ ఛాంపియన్స్ ట్రోఫీలో చిరకాల ప్రత్యర్థులు భారత్, పాకిస్థాన్ మ్యాచ్ ఫిబ్రవరి 23న జరగనుంది. దుబాయ్ వేదికగా జరిగే ఈ దాయాదుల పోరు కోసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే మ్యాచ్కు సంబంధించిన టికెట్లు ఆన్లైన్లో హాట్కేకుల్లా అమ్ముడయ్యాయి. ఈ నేపథ్యంలో భారత్-పాక్ మ్యాచ్ గురించి పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.
'మాకు (పాకిస్థాన్) చాలా మంచి జట్టు ఉంది. ఇటీవలి కాలంలో మా టీమ్ బాగా రాణించింది. అయితే, ఇప్పుడే రియల్ టాస్క్ ఉంది. పాకిస్థాన్ జట్టు ఛాంపియన్స్ ట్రోఫీని గెలవడమే కాదు దుబాయ్లో జరగబోయే మ్యాచ్లో గెలుపొందాలి. దేశం మొత్తం వారికి అండగా నిలుస్తుంది. ఈ టోర్నమెంట్ పాకిస్థాన్కు ఎంతో కీలకమైనది. దాదాపు 29 సంవత్సరాల తర్వాతపెద్ద ఐసీసీ ఈవెంట్కు పాక్ ఆతిథ్యమివ్వబోతోంది. రాబోయే ఛాంపియన్స్ ట్రోఫీలో దేశం గర్వించేలా మా జట్టు ప్రదర్శన చేస్తుందని నాకు పూర్తి నమ్మకం ఉంది' అని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ పేర్కొన్నారు. ఛాంపియన్స్ ట్రోఫీని చివరగా 2017లో నిర్వహించగా పాకిస్థాన్ ఛాంపియన్గా నిలిచింది. ఫైనల్లో భారత్పై పాక్ 180 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించింది. తర్వాత ఇరు జట్ల మధ్య ఆరు వన్డేలు జరగ్గా ఐదు మ్యాచ్ల్లో టీమ్ఇండియాదే విజయం. ఒక మ్యాచ్ రద్దయింది.

# సచిన్ రికార్డ్ పై రోహిత్ గురి

### ఇంగ్లాండ్ సిరీస్ లోనే బ్రేక్ చేసే ఛాన్స్!

### ఇంగ్లాండ్ తో వన్డే సిరీస్- అరుదైన రికార్డు కు చేరువ లో రోహిత్



టీమ్ఇండియా కెప్టెన్ మరో అరుదైన రికార్డుకు చేరువయ్యాడు. ప్రస్తుతం ఇంగ్లాండ్తో వన్డే సిరీస్లో ఆడుతున్న రోహిత్, క్రికెట్ దిగ్గజం సచిన్ తెందూల్కర్ రికార్డ్ బ్రేక్ చేసే అవకాశం ఉంది. అతడు మరో 50 పరుగులు చేస్తే, అంతర్జాతీయ క్రికెట్లో అత్యధిక పరుగులు చేసిన రెండో భారత ఓపెనర్గా నిలుస్తాడు. ఇప్పటివరకు రోహిత్ శర్మ 342 మ్యాచ్ల్లో ఓపెనర్గా బరిలోకి దిగి 45.22 సగటుతో 15,285 పరుగులు చేశాడు.
కాగా, ఈ లిస్ట్లో వీరేంద్ర సెహ్వాగ్ (16,119 పరుగులు) టాప్లో ఉన్నాడు. సచిన్ (15,335 రన్స్) రెండో స్థానంలో నిలిచాడు. ఇంగ్లాండ్తో మిగిలిన రెండు వన్డేల్లో రోహిత్ 50 రన్స్ చేస్తే సచిన్ను అధిగమిస్తాడు. ఓవరాల్గా ఈ జాబితాలో శ్రీలంక మాజీ క్రికెటర్ సనత్ జయసూర్య (19,298 పరుగులు) అగ్రస్థానంలో ఉన్నాడు.

**అంతర్జాతీయ క్రికెట్లో అత్యధిక పరుగులు చేసిన ఓపెనర్లు**

సనత్ జయసూర్య (శ్రీలంక)- 19,298 పరుగులు (506 మ్యాచ్లు)
క్రిస్ గేల్ (వెస్టిండీస్)- 18,867 పరుగులు (441 మ్యాచ్లు)
డేవిడ్ వార్నర్ (ఆస్ట్రేలియా)-18,744 పరుగులు (374 మ్యాచ్లు)
గ్రేమ్ స్మిత్ (సౌతాఫ్రికా)- 16,950 పరుగులు (342 మ్యాచ్లు)
డెస్మండ్ హేన్స్ (వెస్టిండీస్)- 354 మ్యాచ్లు.. 16,120 పరుగులు
వీరేంద్ర సెహ్వాగ్ (భారత్)- 16,119 పరుగులు (332 మ్యాచ్లు)
సచిన్ తెందూల్కర్ (భారత్)- 15,335 పరుగులు (346 మ్యాచ్లు)
రోహిత్ శర్మ (భారత్)- 15,285 పరుగులు (342 మ్యాచ్లు)

**అంత ప్రాక్టీస్ అవసరం లేదు**

అయితే రోహిత్ ప్రస్తుతం ఫామ్లేమితో బాధపడుతున్నాడు. నెట్స్లో ఎంత తీవ్రంగా శ్రమించినా, మైదానంలో తేలిపోతున్నాడు. ఈ నేపథ్యంలో భారత మాజీ కోచ్ సంజయ్ బంగర్ కీలక సూచనలు చేశాడు. ఎక్కువగా నెట్స్లో ప్రాక్టీస్ చేయాల్సిన అవసరం లేదన్నాడు. స్వీయ పరిశీలన చేసుకుంటే సరిపోతుందని సూచించాడు. 'కెరీర్లో పరుగులు చేయని దశను ఇప్పుడు రోహిత్ అనుభవిస్తున్నాడు. దీని నుంచి బయటపడేందుకు ఎక్కువగా ప్రాక్టీస్ చేయాల్సిన అవసరం లేదు. దాని వల్ల పెద్దగా లాభం ఉండకపోవచ్చు. దానికి బదులు రోహిత్ ఒంటరిగా కాసేపు సమయం గడపాలి. గతంలో ఆటను ఆస్వాదించిన దశను గుర్తు చేసుకోవాలి. ఆ వీడియోలు చూడాలి. ఎక్కడ పొరపాటు చేస్తున్నాననో తెలుసుకుంటే సరిచేసుకోవడం సులువు అవుతుంది' అని అన్నాడు.

# వరల్డ్ కప్ విన్నింగ్ టీమ్కు బీసీసీఐ స్పెషల్ గిఫ్ట్



గతేడాది జరిగిన టీ20 ప్రపంచకప్లో విజయం సాధించిన టీమ్ఇండియాకు తాజాగా బీసీసీఐ ఓ విలువైన బహుమతిని ఇచ్చింది. ఆ జట్టులోని మెంబర్స్కు డైమండ్ రింగ్స్ను అందించింది. రీసెంట్గా జరిగిన బీసీసీఐ అవార్డుల వేడుకల్లో ప్లేయర్లకు ప్రత్యేకంగా తయారు చేసిన ఆ ఉంగరాలను ప్రెజెంట్ చేసింది.
ఈ క్రమంలో తాజాగా ఆ రింగ్స్ గురించి వివరంగా చెబుతూ గురువారం ఓ స్పెషల్ వీడియోను రిలీజ్ చేసింది. అందులో నీలం, బంగారు వర్ణంతో ఉన్న ఉంగరంపై భాగంలో టీ20 ప్రపంచ ఛాంపియన్ ఇండియా అనే అక్షరాలను పొందుపరిచారు. అంతేకాకుండా ఆ రింగ్పై అశోక చక్రం గుర్తు కూడా ఉండటం విశేషం. ఇక ఉంగరానికి అటు ఇటూ ప్లేయర్ల పేర్లతో పాటు వారి జెర్సీ నంబర్లు, టీమ్ఇండియా ఎంత తేడాతో ఏ ప్రత్యర్థులపై విజయాన్ని సాధించిందో కూడా రాసుంది.

**గతంలోనూ భారీ నజరానా :** గతంలోనూ టీమ్ఇండియాను ఘనంగా సన్మానించింది బీసీసీఐ. వాంఖడె స్టేడియం వేదికగా భారత జట్టు కోసం ఓ సన్మాన కార్యక్రమం నిర్వహించింది. అందులో రూ. 125 కోట్ల నగదు బహుమతిని చెక్ రూపంలో అందజేసింది. అంతకుముందు టీమ్మెంబర్స్ అందరూ అభిమానుల నడుమ ర్యాలీగా వాంఖడె చేరుకున్నారు.

**17 ఏళ్లకు :** 17 ఏళ్ల నిరీక్షణకు తెర దించుతూ కప్ను రెండో సారి సగర్వంగా ముద్దాడింది భారత్ జట్టు. దక్షిణాఫ్రికాతో జరిగిన నరాలు తెగే ఉత్కంఠ ఫైనల్ మ్యాచ్లో భారత్ 7 పరుగుల తేడాతో అద్భుత విజయం సాధించి విశ్వవిజేతగా అవతరించింది. 177 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన దక్షిణాఫ్రికా చివరి వరకు పోరాడి ఓటమిని అందుకుంది.
కాగా, ఈ విజయం కోట్లాది మంది భారతీయులను ఆనందంలో ముంచెత్తింది. ఇక ఈ మ్యాచ్ విజయం తర్వాత కెప్టెన్ రోహిత్ శర్మ, చివరి ఓవర్లో విజయం అందించిన హార్దిక్ పాండ్యా తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. అలానే బ్యాట్తో విజయంలో కీలకంగా వ్యవహరించిన విరాట్ కోహ్లీకి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

# ఛాంపియన్స్ ట్రోఫీకి ముందే ముగిసిన కెరీర్

### చివరి మ్యాచ్ లో చెత్త రికార్డ్ తో రిటైర్మెంట్..



ఛాంపియన్స్ ట్రోఫీకి కౌంట్డౌన్ ప్రారంభమైంది. ఈ ఐసీసీ టోర్నమెంట్ ఫిబ్రవరి 19 నుంచి ప్రారంభమవుతుంది. దీనికి ముందే, ఒక లెజెండరీ ఆటగాడి కెరీర్ ముగిసింది. శ్రీలంక స్టార్ బ్యాట్స్మన్ దిముత్ కరుణరత్నే కొన్ని రోజుల క్రితం రిటైర్మెంట్ ప్రకటించాడు. అతను తన సొంతగడ్డపై ఆస్ట్రేలియాతో తన చివరి మ్యాచ్ ఆడుతున్నాడు. ఈ మ్యాచ్ రెండు ఇన్నింగ్స్లలో అతను ప్రత్యేకంగా ఏమీ చేయలేకపోయాడు. అయితే, అతని మొత్తం టెస్ట్ కెరీర్ అద్భుతంగా ఉంది. టెస్టుల్లో అత్యధిక పరుగులు చేసిన శ్రీలంక బ్యాట్స్మన్లలో కరుణరత్నే నాల్గవవాడు.

**చివరి టెస్ట్లో కరుణరత్నె ప్రదర్శన..** కరుణరత్నె టెస్ట్ కెరీర్ అద్భుతంగా ఉంది. అయితే, తన వీడ్కోలు మ్యాచ్లో అతను తనదైన ముద్ర వేయలేకపోయాడు. శ్రీలంక, ఆస్ట్రేలియా మధ్య జరిగిన మ్యాచ్లో శ్రీలంక మొదట బ్యాటింగ్ చేసి 257 పరుగులు చేసింది. తొలి ఇన్నింగ్స్లో, ఓపెనింగ్ బ్యాట్స్మన్ 83 బంతులు ఎదుర్కొని 36 పరుగులు చేసి మూడు ఫోర్లు కొట్టాడు. అదే సమయంలో, శ్రీలంక రెండవ ఇన్నింగ్స్లో అతని కెరీర్ చివరి ఇన్నింగ్స్లో, అతను కేవలం ఒక ఫోర్ మాత్రమే కొట్టాడు. అతని బ్యాట్ 28 బంతుల్లో కేవలం 14 పరుగులు మాత్రమే చేసింది.


**100 టెస్టులు ఆడిన 7వ క్రికెటర్ కరుణరత్నే..** దిముత్ కరుణరత్నే తన కెరీర్లో 100వ, చివరి టెస్ట్ మ్యాచ్ ఆడుతున్నాడు. అతను 100 టెస్ట్ మ్యాచ్లు ఆడిన 7వ శ్రీలంక ఆటగాడు. అతని కంటే ముందు, సనత్ జయసూర్య, మహేళ జయవర్ధనే, కుమార్ సంగక్కర, ముత్తయ్య మురళీధరన్, చమిందా వాస్, ఏంజెలో మాథ్యూస్ వంటి దిగ్గజ ఆటగాళ్ళు ఈ ఘనతను సాధించారు. కరుణరత్నె టెస్ట్ కెరీర్ అతన్ని టెస్ట్ క్రికెట్ గొప్పవారిలో ఒకరిగా నిలిపింది. తన కెరీర్లో, దిముత్ 100 టెస్ట్ మ్యాచ్ల్లో 191 ఇన్నింగ్స్లలో 7222 పరుగులు సాధించాడు. 7 సార్లు అజేయం గా నిలిచాడు. అతని సగటు 39.4, స్ట్రైక్ రేట్ 51.5. టెస్టుల్లో 764 ఫోర్లు, 12 సిక్సర్లు బాదిన కరుణరత్నె 16 సెంచరీలు, 39 హాఫ్ సెంచరీలు సాధించాడు. అతని అత్యధిక స్కోరు 244 పరుగులు.

**50 వన్డేలు, టీ20లో అరంగేట్రం చేయలే..**

కరుణరత్నే అత్యుత్తమ టెస్ట్ బ్యాట్స్మెన్లలో ఒకరిగా లెక్కించబడ్డాడు. అయితే, అతను టీ20 క్రికెట్ ఆడలేదు. అదే సమయంలో, వన్డేల్లో అతని గణాంకాలు కూడా ప్రత్యేకంగా లేవు. తన కెరీర్లో, దిముత్ 50 వన్డేల్లో 46 ఇన్నింగ్స్లలో 1 సెంచరీ, 11 అర్ధ సెంచరీల సహాయంతో 1316 పరుగులు చేశాడు.

# ఛాంపియన్స్ ట్రోఫీలో పాకిస్తాన్దే పైచేయి..

### దారుణంగా టీమిండియా లెక్కలు



భారతదేశం, పాకిస్తాన్ క్రికెట్ జట్లు ఫిబ్రవరి 23న దుబాయ్ స్టేడియంలో తలపడనున్నాయి. ఛాంపియన్స్ ట్రోఫీలో ఈ రెండు జట్లు ఢీ కొట్టేందుకు సిద్ధమయ్యాయి. టీ20 ప్రపంచకప్, వన్డే ప్రపంచకప్లలో టీం ఇండియా ఎల్లప్పుడూ పాకిస్థాన్పై ఆధిపత్యం చెలాయించింది. కానీ, ఈ ఐసీసీ టోర్నమెంట్లో పాకిస్థాన్దే పైచేయిగా నిలిచింది. గత ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో పాకిస్తాన్ భారత్ను ఓడించి గెలిచింది. ఛాంపియన్స్ ట్రోఫీలో ఇద్దరి హెడ్ టు హెడ్ రికార్డు ఏమిటో తెలుసుకుందాం? అన్నింటికంటే, టీం ఇండియా ఎన్నిసార్లు పాకిస్తాన్ చేతిలో ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది? ఓసారి చూద్దాం..

**ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్, పాకిస్తాన్ 5 సార్లు పోటీ..**

ఛాంపియన్స్ ట్రోఫీ 1998లో ప్రారంభమైంది. అప్పటి నుంచి ఈ టోర్నమెంట్లో భారతదేశం, పాకిస్తాన్ జట్లు ఐదుసార్లు తలపడ్డాయి. అందులో పాకిస్తాన్ మూడుసార్లు గెలిచింది. అయితే, టీం ఇండియా రెండుసార్లు మ్యాచ్ గెలిచింది. 2017 ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్, పాకిస్తాన్ జట్లు రెండు మ్యాచ్లు ఆడాయి. గ్రూప్ దశలో టీం ఇండియా పాకిస్థాన్ను ఓడించగా, ఫైనల్లో పాకిస్తాన్ గెలిచింది.

**వన్డేల్లో కూడా పాకిస్తాన్ టీం ఇండియా కంటే ముందంజలో..**

2025 ఛాంపియన్స్ ట్రోఫీ వన్డే ఫార్మాట్లో జరుగుతుంది. రెండు జట్ల హెడ్ టు హెడ్ వన్డే రికార్డు గురించి మాట్లాడుకుంటే, ఇందులో కూడా పాకిస్తాన్ జట్టు భారత జట్టు కంటే ముందుంది. ఇప్పటివరకు రెండు జట్ల మధ్య 135 వన్డే మ్యాచ్లు జరిగాయి. ఇందులో టీం ఇండియా 57 మ్యాచ్ల్లో మాత్రమే గెలిచింది. పాకిస్తాన్ 73 మ్యాచ్ల్లో గెలిచింది. ఐదు మ్యాచ్ల్లో ఫలితం తేలలేదు.

**ఇండియా-పాకిస్తాన్ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 షెడ్యూల్..**

ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఫిబ్రవరి 19 నుంచి ప్రారంభమవుతుంది. టీం ఇండియా తన అన్ని మ్యాచ్లను దుబాయ్లో ఆడుతుంది. తొలి మ్యాచ్ ఆతిథ్య పాకిస్తాన్, న్యూజిలాండ్ మధ్య కరాచీలో జరగనుంది. భారత జట్టు తొలి మ్యాచ్ ఫిబ్రవరి 20న దుబాయ్లో బంగ్లాదేశ్తో జరుగుతుంది. ఆ తర్వాత, ఫిబ్రవరి 23న భారత్, పాకిస్తాన్ జట్లు తమ రెండో మ్యాచ్ ఆడతాయి. పాకిస్తాన్ చివరి గ్రూప్ దశ మ్యాచ్ ఫిబ్రవరి 27న రావల్పిండి క్రికెట్ స్టేడియంలో బంగ్లాదేశ్తో జరుగుతుంది. గ్రూప్ దశలో భారత్ తన చివరి మ్యాచ్ను మార్చి 2న న్యూజిలాండ్తో ఆడనుంది. ఛాంపియన్స్ ట్రోఫీలో మొత్తం ఎనిమిది జట్లు పాల్గొంటున్నాయి. టాప్-4 జట్లు సెమీ-ఫైనల్స్ ఆడతాయి. ఆ తర్వాత, మార్చి 9న టైటిల్ కోసం పోరు జరగనుంది.

సూర్య
విజయవాడ
ఆదివారం
9 ఫిబ్రవరి 2025



suryachitramagazine@gmail.com

సూర్య సినిమా

# 'వేవ్స్' కమిటీలో భాగమైనందుకు ప్రధానికి మెగాస్టార్ ధన్యవాదాలు



అంతర్జాతీయ స్థాయిలో భారత్‌ను గ్లోబల్ ఎంటర్టైన్మెంట్ హబ్‌గా మార్చే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది చివర్లో 'వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్టైన్మెంట్ సమ్మిట్ (వేవ్స్)'ను నిర్వహించనుంది. ఈ నేపథ్యంలో ఇండియన్ సినీ, పారిశ్రామిక ప్రముఖులందరితోనూ ప్రధాని నరేంద్ర మోదీ వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడారు. ఈ క్రమంలో మెగాస్టార్ చిరంజీవిని వేవ్స్ అడ్వైజరీ బోర్డులో భాగం చేశారు. ఈ మేరకు చిరంజీవి తాజాగా తన సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ప్రధాని మోదీ వేవ్స్ అడ్వైజరీ బోర్డు మెంబర్లతో వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడారు. ఇందులో చిరంజీవి, సుందర్ పిచాయ్, సత్య నాదేళ్ల, ముఖేష్ అంబానీ, ఆనంద్ మహీంద్రా, అమితాబ్ బచ్చన్, షారుఖ్ ఖాన్, మోహన్ లాల్, రజినీకాంత్, ఆమిర్ ఖాన్, ఏఆర్ రెహమాన్, అక్షయ కుమార్, రణ్ బీర్ కపూర్, దీపిక పదుకొణె వంటి వారు పాల్గొన్నారు. ఆర్థిక రంగం కోసం దావోస్‌లోని వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ ఎలా జరుగుతుందో.. వినోద పరిశ్రమ కోసం అంతర్జాతీయ శిఖరాగ్ర సదస్సుగా WAVES (వేవ్స్)ను రూపొందిస్తున్నారు. వినోదం, సృజనాత్మకత, సంస్కృతిలో భారతదేశాన్ని ప్రపంచ అగ్రగామిగా అభివృద్ధి చేయడం దీని లక్ష్యం.

# అఖండ 2: తాండవం లో ఆది పినిశెట్టి



గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను హైలీ యాంటిసిపేటెడ్ 'అఖండ 2: తాండవం' కోసం నాల్గవ సారి కొలాబరేట్ అయ్యారు. వారి మునుపటి బ్లాక్ బస్టర్ అఖండకు ఈ సీక్వెల్ యాక్షన్, ఇంటెన్స్ నెక్స్ట్ లెవల్ కి తీసుకెళ్లనుంది. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట నిర్మించిన ఈ చిత్రాన్ని ఎం తేజస్విని నందమూరి సమర్పిస్తున్నారు. మోస్ట్ ట్యాలెంటెడ్ ఆది పినిశెట్టి తన కెరీర్‌లో ఒక ఎక్సయిటింగ్ చాపర్ట్ ని మార్క్ చేస్తూ, ఈ చిత్రంలో పవర్ ఫుల్ పాత్రను పోషించబోతున్నారు. సరైనోడు సినిమాలో ఆదిని ఇంటెన్స్ పాత్రలో చూపించిన దర్శకుడు బోయపాటి శ్రీనుతో ఆయన కలిసి చేస్తున్న రెండవ సినిమా ఇది. అన్ని పాత్రలకు గొప్ప ప్రాముఖ్యత ఇవ్వడంలో పేరుపొందిన బోయపాటి, ఆది పాత్రను ఫెరోషియస్ గా రూపొందించారు, ఇది తన కెరీర్‌లో మోస్ట్ ఇంపాక్ట్ పాత్రలలో ఒకటిగా నిలుస్తుంది. ఆది ఈ మూవీలో కొత్త లుక్ లో కనిపించనున్నారు. బాలకృష్ణ, ఆది మధ్య జరిగే పేస్ అఫ్ అభిమానులకు ఇంటెన్స్ యాక్షన్ థ్రిల్లింగ్ విజువల్ ఫీస్ట్ అందించబోతోంది. ప్రస్తుతం, ఈ సినిమా షూటింగ్ అన్నపూర్ణ 7 ఎకర్స్ లో ఆర్ట్ డైరెక్టర్ ఎఎస్ ప్రకాష్ నిర్మించిన గ్రాండ్ సెట్‌లో జరిగుతోంది, అక్కడ బ్రెత్ టేకింగ్ యాక్షన్ సీక్వెన్స్‌ను చిత్రీకరిస్తున్నారు. ఈ సీక్వెన్స్‌ను రామ్-లక్ష్మణ్ మాస్టర్స్ పర్యవేక్షిస్తున్నారు. బాలకృష్ణ, ఆది పినిశెట్టి ఇద్దరూ ఈ యాక్షన్-ప్యాక్డ్ షూట్‌లో పాల్గొంటున్నారు, వారి పెర్ఫార్మెన్స్ ప్రేక్షకులను తమ సీట్ల ఎడ్జ్ లో ఉంచుతాయి. ఈ సన్నివేశం సినిమాలోని మెయిన్ హైలైట్లలో ఒకటిగా ఉండనుంది.

# తెలుగులో హారిసన్ ఫోర్డ్ క్లాసిక్ మార్వెల్

థ్రిల్లింగ్ యాక్షన్ సన్నివేశాలు, పవర్ ఫుల్ ఫైట్‌లతో కెప్టెన్ అమెరికా: బ్రేవ్ న్యూ వరల్డ్ చిత్రం ఫిబ్రవరి 14న విడుదల కానుంది, ఇది ఎమ్‌సియు యొక్క ఆరవ భాగం. లెజెండరీ నటుడు హారిసన్ ఫోర్డ్ పోషించిన రెడ్ హల్క్ పాత్రను పరిచయం చేయడంతో ఈ చిత్రం ఏమి ఈసారి ఏమి చెప్పూపబోతుందో చూడటానికి అభిమానులు ఉత్సాహంగా ఉన్నారు. ఈ సినిమా ఫిబ్రవరి 14న థియేటర్లలో ఇంగ్లీష్, హిందీ, తమిళం, తెలుగు భాషలలో విడుదల అవుతుంది. కెప్టెన్ అమెరికా: బ్రేవ్ న్యూ వరల్డ్ చిత్రీకరణ సమయంలో ఎమ్‌సియులోకి (మార్వెల్ సినిమా టిక్ యూనివర్స్) అడుగు పెడుతున్నప్పుడు తన అనుభవాన్ని పంచుకుంటూ, ఫోర్డ్ తన పాత్ర యొక్క పవర్ ఫుల్ డైనమిక్స్‌తో పాటు రాజకీయ కుట్రలో మునిగిపోవడం గురించి చెప్పాడు. కెప్టెన్ అమెరికా: బ్రేవ్ న్యూ వరల్డ్ హై స్టేక్స్ యాక్షన్‌ను ఆకర్షణీయమైన కథనంతో ఎలా మిళితం చేస్తుందో ఆయన హైలైట్ చేస్తూ, "అవును, దీనికి చాలా పొలిటికల్ థ్రిల్లర్ అంశం ఉంది కొన్ని అద్భుతమైన విషయాలు లు ఉన్నాయి, బలమైన భావోద్వేగ పాత్ర కథ కూడా ఉంది అన్నారు.



# 'మజాకా' అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్ తో రీఎంట్రీ

పీపుల్స్ స్టార్ సందీప్‌కిషన్ ల్యాండ్‌మార్క్ 30వ సినిమా 'మజాకా'కి ధమాకా మేకర్ త్రినాధరావు నక్కిన దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఎకె ఎంటర్టైన్మెంట్స్, హాస్య మూవీస్ బ్యానర్స్ పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. బాలాజీ గుత్తా సహ నిర్మాతగా వ్యవహరిస్తు న్నారు. ఈ మాస్ ఎంటర్టైనర్లో రీతు వర్మ హీరోయిన్. మన్మధుడు ఫేమ్ అన్షు, రావు రమేష్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన టీజర్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ హైలీ ఎంటర్ టైనింగ్ మూవీ శివరాత్రి కానుకగా ఫిబ్రవరి 26న థియేటర్లలో గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ అన్షు విలేకరుల సమావే శంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

**మీ పూర్తి పేరు అన్షు అంబానీ నా ?**

అంబానీ అనేది చాలా పాపులర్ సర్ నేమ్. అయితే నా ఇంటిపేరు అది కాదు. అసలు అంబానీ అనే పేరు నాకు ఎలా వచ్చిందో కూడా తెలీదు. నా వికిపీడియాలో కూడా అదే పేరు వుంది. అక్కడ ఎలా మార్చాలో కూడా తెలీదు. మీలాంటి వారు ఎవరైనా హెల్ప్ చేస్తే బావుంటుంది. (నవ్వుతూ) నా పేరు అన్షు. నాకు ఇంటి పేరు వుంది కానీ ఆ పేరు ఎక్కడ వాడలేదు. నేను సచిన్ సాగర్ ని పెళ్లి చేసుకున్నాను. ఇప్పుడు అన్షు సాగర్. అయితే సింపుల్ అండ్ స్వీట్ గా అన్షు ని పిలిస్తే హ్యాపీగా ఫీలౌతాను.

**రెండు మూడు సినిమాల తర్వాత మళ్ళీ తెరపై కనిపించక పోవడానికి కారణం ?**

నేను 15 ఏళ్లకే ఇండస్ట్రీలో వచ్చేశాను. అప్పటికి అంత ఎమోషనల్ మెచ్యురిటీ లేదు. ఒకవేళ మన్మధుడు నా 25 ఏళ్ల వయసులో చేసి వుంటే సినిమాల్లోనే కొనసాగడానికి అలోచించేదాన్ని. అప్పటికి నా చదువు కూడా పూర్తి కాలేదు. లండన్ వెళ్ళిపోయాను. కాలేజ్ పూర్తి చేసి మాస్ట ర్స్ చేశాను. సైకాలజిస్ట్ అయ్యాను. సొంతగా క్లినిక్ పెట్టాను. 24 ఏళ్లకి పెళ్లి చేసుకున్నాను. నాకు ఇద్దరు పిల్లలు. ఇది బ్యూటీఫుల్ జర్నీ. మళ్ళీ సినిమాల్లో చేయాలని వుండేది. మన్మధుడు రీ రిలీజ్ కి వచ్చిన రెస్పాన్స్ నాకు చాలా గొప్ప కాన్ఫిడెన్స్ ఇచ్చింది. ఇంట్లో వారి సపోర్ట్ తో మళ్ళీ ఈ సినిమాతో తెరపైకి రావడం ఆనందంగా వుంది. ఇది గొప్ప అవకాశంగా భావిస్తున్నాను. ఇప్పుడు చాలా మంది ఫిల్మ్ మేకర్స్ క్యారె క్టర్స్ కోసం సంప్రదిస్తున్నారు. ఇందులో చాలా మదర్ రోల్స్ వున్నాయి. అయితే కేవలం ఒకే తరహా పాత్రలు చేయాలని లేదు. ఈ సినిమా రిలీజ్ తర్వాత దర్శక నిర్మాతలు మరిన్ని వైవిధ్యమైన పాత్రల కోసం అప్రోచ్ అవుతారనే నమ్మకం వుంది.

**మీ రీఎంట్రీ కోసం ఈ కథని సెలెక్ట్ చేసుకోవడానికి కారణం?**

మజాకా లవ్లీ స్టోరీ. నాకు చాలా నచ్చింది. ప్రసన్న గారు ఈ కథ చెప్పినప్పుడు చాలా ఎంజాయ్ చేశాను. నవ్వు తూనే వున్నాను. నా క్యారెక్టర్‌కు చాలా ఇంపార్టెన్స్ వుంది. చాలా హెవీ రోల్. 23 ఏళ్ల తర్వాత నేను మళ్ళీ తెరపై కనిపిస్తున్న ఈ సినిమా అందరిని అలరిస్తుందని, నా పెర్ఫార్మెన్స్‌ని అందరూ ఇష్టపడతారనే నమ్మకం వుంది.

**20 ఏళ్ల తర్వాత మళ్ళీ సెట్స్‌లోకి రావడం ఎలా అనిపించింది ?**

చాలా నెర్వస్ ఫీలయ్యాను. న్యూ కమ్మర్‌లానే అనిపించింది. అయితే టీంలో అందరూ ఎంతో సపోర్ట్ చేశారు. రెండు రోజులు తర్వాత అంతా కుదురుకుంది.


**ఇందులో ఛాలెంజ్‌గా అనిపించిన ఎలిమెంట్ ఏమిటి ?**

తెలుగు లాంగ్వేజ్. తెలుగు పాఠాలు నేర్చుకున్నాను. తెలుగు టీచర్ సురేఖ చాలా ఓపికగా తెలుగు నేర్పించారు. చాలా హొం వర్క్ చేశాను. నేను బ్రిటిష్ ఇండియన్‌ని. ఇప్పటికీ లండన్‌లోనే ఉంటున్నాను. తెలుగు మాట్లాడటానికి నా వంతు ప్రయత్నం చేశాను. అది మీ అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాను.

**మజాకాలో మీ క్యారెక్టర్ ఎలా వుంటుంది ?**

నా క్యారెక్టర్ పేరు యశోద. తను హెడ్ స్ట్రాంగ్ స్టబన్ విమెన్. తనకి ఎమోషనల్ పెయిన్ వుంటుంది. అది ఆ పాత్రలో కనిపిస్తుంది. యశోద పాత్రలో లీనం కావడానికి నా వంతు ప్రయత్నం చేశాను.

**డైరెక్టర్ త్రినాథ్‌రావునక్కినతో వర్క్ చేయడం ఎలా ఎలా అనిపించింది?**



త్రినాథ్ లవ్లీ డైరెక్టర్. తనకి ఓర్పు చాలా ఎక్కువ. తనతో వర్క్ చేసినప్పుడు సినిమాకి లాంగ్వేజ్ బారియర్ కాదనిపించింది. తను స్వీట్ పర్శన్. ఆయనతో వర్క్ చేయడం చాలా ఆనందంగా వుంది.

# బ్రహ్మానందం కోసం వస్తారు.. రాజా గౌతమ్‌ను ఇంటికి తీసుకెళ్తారు



మళ్ళీ రావా, ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ, మసూద వంటి హ్యాట్రిక్ హిట్ల తరువాత స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ నుంచి 'బ్రహ్మ ఆనందం' అనే చిత్రం ఫిబ్రవరి 14న రాబోతోంది. ఈ చిత్రంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత బ్రహ్మానందం, అతని కుమారుడు రాజా గౌతమ్ ప్రధాన పాత్రలు పోషిం చారు. ప్రియా వడ్లమాని, ఐశ్వర్య హొలక్కల్ కీలక పాత్రల్లో కనిపించను న్నారు. శ్రీమతి సావిత్రి,శ్రీ ఉమేష్ కుమార్ సమర్పణలో రూపొందించిన ఈ చిత్రాన్ని నూతన దర్శకుడు Rvs నిఖిల్ అద్భుతంగా తెరకెక్కించారు. 'బ్రహ్మానందం' టైటిల్ మాకు దొరకలేదు. 'బ్రహ్మ ఆనందం' అని చివరకు మార్చాను. మా టీంలోని కో డైరెక్టర్ వీరు ఆ టైటిల్‌ను డిజైన్ చేశారు. నా ప్రతీ సినిమాను సొంతంగానే నిర్మించాను. ఈ మూవీని కూడా నా బ్యానర్ మీదే సొంతంగానే తీశాను. ఎలాంటి కొలాబరేషన్ పెట్టుకోలేదు.

తాత, మనవడు రిలేషన్, కథ నాకు బాగా నచ్చింది. మంచి ఎంటర్టైన్మెంట్ ఉంటుంది. మా తాత కూడా నన్ను సక్సెస్ ఫుల్‌గా చూడాలని అనుకున్నారు. కానీ మళ్లీ రావా టైంలోనే ఆయన స్వర్గస్తులయ్యారు. మా తాతకి నివాళిలా ఈ సినిమా ఉంటుందని కథకు ఓకే చెప్పా.

బ్రహ్మానందం అనే టైటిల్‌తోనే దర్శకుడు అప్రోచ్ అయ్యారు. బ్రహ్మానందం నటించకపోతే ఈ సినిమా తీయలేం. అదే విషయాన్ని ఆయనకు కూడా చెప్పాం. కథ విన్న తరువాత బ్రహ్మానందంకి కూడా చాలా నచ్చింది. ఇంత వరకు ఆయన్ను చూడనటువంటి పాత్రల్లో, ఎమోషన్స్‌లో చూస్తారు.

ప్రస్తుతం బ్రహ్మానందం ఎక్కువగా సినిమాల్ని చేయడం లేదు. చాలా సెలెక్టివ్‌గా పాత్రల్ని ఎంచుకుంటున్నారు. రంగమార్తాండ చూశాక ఆడియెన్స్ బ్రహ్మానందంని చూసే కోణం మారిపోయింది. కమెడియన్ అంటే కేవలం నవ్విస్తారనే ముద్ర వేస్తాం. కానీ బ్రహ్మానందం అద్భుతమైన నటులు. ఈ కథ నచ్చి బ్రహ్మానందం వెంటనే ఓకే చెప్పారు.

హీరో పాత్ర కోసం చాలా మందిని ట్రై చేశాం. వెన్నెల కిషోర్ పేరుని బ్రహ్మానందం రికమండ్ చేశారు. ఆయనకు కూడా స్క్రిప్ట్ పంపాం. ఆయన స్క్రిప్ట్ చదువుకున్నారు. హీరో బ్రహ్మ కారెక్టర్ కాకుండా.. ఫ్రెండ్ కారెక్టర్ గిరి బాగుంటుంది చేస్తానని వెన్నెల కిషోర్ అన్నారు. ఆ తరువాత రాజా గౌతమ్ పేరు చర్చల్లోకి వచ్చింది. కానీ అతను చేస్తే బాగుంటుందా?అని నాలో అనుమానం కలిగింది. కానీ రాజాని కలిసిన తరువాత అభిప్రాయం మారింది. అతని షేక్ హ్యాండ్ ఇచ్చిన విధానం నాకు చాలా నచ్చింది.

# త్రిబాణధారి బార్బరిక్ నీవల్లే సాంగ్

ఈ మధ్యకాలంలో యూనిక్ కాన్సెప్ట్ తో వస్తున్న సినిమాలు ఆడియెన్స్ మెప్పు పొందుతున్నాయి. నయా దర్శకనిర్మాతల థాట్స్, ప్రెజెంటేషన్ నేటితరం ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అవుతోంది. ఇదే బాటలో 'త్రిబాణధారి బార్బరిక్' అంటూ సరికొత్త పాయింట్‌తో రాబోతోన్నారు దర్శకుడు మోహన్ శ్రీవత్స. స్టార్ డైరెక్టర్ మారుతి సమర్పకుడిగా విజయపాల్ రెడ్డి అడిదల నిర్మిస్తున్న 'బార్బరిక్' మూవీకి మోహన్ శ్రీవత్స దర్శకత్వం వహిస్తున్నారు. వానర సెల్యూలాయిడ్ బ్యానర్ పై తెరకె క్కిస్తున్న ఈ చిత్రంలో సత్య రాజ్, వశిష్ట ఎన్ సింహా, సాంచి రాయ్, ఉదయభాను, సత్యం రాజేష్, క్రాంతి కిరణ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి రిలీజ్ చేసిన పోస్టర్లు, మోషన్ పోస్టర్, గ్లింప్స్, టీజర్ ఆడియెన్స్‌లో ఇంట్రెస్ట్ పెంచగా.. తాజాగా నీవల్లే లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు.



# ఫన్‌రైడ్ లాంటి 'లైలా'



మాస్ కా దాస్ విశ్వక్సేన్ యూనిక్ రొమాంటిక్ యాక్షన్ ఎంటర్టైనర్ 'లైలా' ఎక్సయిటింగ్ ప్రమోషనల్ కంటెంట్‌తో స్ట్రాంగ్ బజ్ క్రియేట్ చేస్తోంది. ఈ చిత్రానికి రామ్ నారాయణ్ దర్శకత్వం వహించారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించారు. ఆకాంక్ష శర్మ హీరోయిన్‌గా నటిస్తోంది. పాటలు చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. ఈ సందర్భంగా నిర్మాత సాహుగారపాటి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

**లైలా సినిమా నిర్మించడానికి మిమ్మల్ని ఎట్రాక్ట్ చేసిన ఎలిమెంట్స్ ఏమిటి ?**

మెయిన్ కామెడీ. దీంతో పాటు ఒక హీరో ఇలాంటి కథని చేస్తానని యాక్సప్ట్ చేయడం నాకు చాలా నచ్చింది. అంతకుముందు కొందరు హీరోలని సంప్రదించాం. లేడి గెటప్ చేయడం అంత ఈజీ కాదు. విశ్వక్ చేస్తానని చెప్పడంతో నాకూ ఇంట్రస్ట్ కలిగి ముందుకు తీసుకెళ్ళాం. ఇలాంటి కథలు వచ్చి చాలా కాలమైయింది. డెఫినెట్‌గా బావుంటుదని నమ్మి ముందుకు వెళ్లాం. విశ్వక్ చాలా జీల్ వున్న యాక్టర్. ఈ కథ విన్నవెంటనే 'అన్న ఇది నేను చేయాల్సిన క్యారెక్టర్ ' అని చెప్పారు. ఇందులో లవ్ స్టోరీ తో పాటు ఫన్ ఎంటర్ టైన్మెంట్ వుంటుంది.

**లైలా, సోను క్యారెక్టర్స్ బ్యాలెన్స్ ఎలా వుంటుంది ?**

ఫస్ట్ హాఫ్ అంతా సోను వుంటాడు. తన లవ్ స్టోరీ ఫస్ట్ హాఫ్‌లో వుంటుంది. అనుకోని కారణంగా తనని లైలా గా మార్చుకొని ఇన్నోసెన్స్‌ని ప్రూవ్ చేసుకుంటాడు. ఆ రీజన్ చాలా ఎమోషనల్ గా వుంటుంది. విశ్వక్ లైలా గెటప్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది, అందరూ లుక్ పర్ఫెక్ట్‌గా సెట్ అయ్యిందని అంటున్నారు. నా వరకూ లైలాకే ఎక్కువ మార్కులు వేస్తాను.

**ట్రైలర్ చూస్తుంటే అడల్ట్ కామెడీ అనిపిస్తోంది. ఇలాంటివి బాలీవుడ్‌లో ఎక్కువగా వర్క్ అవుతాయి కదా ?**

అడల్ట్ కామెడీ అన్ని చోట్ల వుంది. ట్విట్టర్ ఓపెన్ చేస్తే కనిపించేదంతా అదే కదా. దానితో పోల్చుకుంటే ఇది చాలా తక్కువ. హీరో లేడీ క్యారెక్టర్, కొందరికి అర్ధం కాని డెక్కన్ లాంగ్వేజ్ మాట్లాడటం వలన 'ఏ' సర్టిఫికేట్ ఇచ్చారు కానీ సినిమాలో ఆడల్ట్ కామెడీ అంటూ ఏమీ లేదు. రెగ్యులర్ గా మనం మాట్లాడుకున్నట్లే ఉంటుంది.

**యూత్‌ని టార్గెట్ చేసినట్లుగా అనిపిస్తోంది ?**

యూత్‌ని టార్గెట్ చేశాం. అయితే ఫ్యామిలీ ఆడియన్స్ కూడా ఎంజాయ్ చేస్తారు. నవ్వించాలనే ప్రయత్నంతో చేసిన సినిమా ఇది. అందులో సక్సెస్ అయ్యామని నమ్ముతున్నాం.

**రేపు మెగాస్టార్ చిరంజీవి ఈవెంట్ కి వస్తున్నారు కదా.. ఆయన ట్రైలర్ చూశారా ?**

ట్రైలర్ చూశారు. కొత్త ప్రయత్నం చేశామని విశ్వక్ ని మెచ్చుకున్నారు. ఆయనకి ట్రైలర్ చాలా నచ్చింది. మమ్మల్ని ఎంకరేజ్ చేయడానికి ఆయన రావడం మా అదృష్టం.

# తల లిరికల్ సాంగ్



అమ్మ రాజశేఖర్ దర్శకత్వంలో ఆయన తనయుడు అమ్మ రాగిన్ రాజ్ హీరోగా రూపొందిన సినిమా తల. రీసెంట్ గా మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి చేతుల మీదుగా విడుదలైన ఈ మూవీ తమిళ్, తెలుగు ట్రైలర్ కు అద్భుతమైన స్పందన వచ్చింది. చూసిన వాళ్లంతా సూపర్బ్ అని మెచ్చుకుంటున్నారు. రణం తర్వాత అంతకు మించిన బ్లాక్ బస్టర్ ను అందుకోబోతున్నాడు అమ్మ రాజశేఖర్ అనే టాక్ కూడా వినిపిస్తోంది. తాజాగా ఈ చిత్రం నుంచి 'ప్రేమ కుట్టిందంటే' అనే లిరికల్ వీడియో సాంగ్‌ను విడుదల చేశారు. పాట వినగానే ఇమ్మీడియెట్‌గా కనెక్ట్ అయిపోయేలా ఉంది. బిగ్ బాస్ ఫేమ్ ఎనర్జిటిక్ సింగర్ భోలే షావలీ పాడిన ఈ గీతాన్ని మ్యూజిక్ డైరెక్టర్ ధర్మతేజ రాశాడు. విశేషం ఏంటంటే.. ఈ పాటను తమిళ్‌లో మల్టీ టాలెంటెడ్ లెజెండరీ పర్సనాలిటీ టి రాజేందర్ పాడారు. ఇలాంటి హుషారైన గీతాలకు టి. రాజేందర్ పెట్టింది పేరు. అందుకే ఈ పాట తమిళ్ లోనూ ఊపేస్తోంది. ప్రధానంగా ఈ పాటను కమెడియన్ ముక్కు అవినాష్ పై చిత్రీకరించారు. ప్రేమలో పడితే ఎదురయ్యే సమస్యలు, కష్టాలు ఎలా ఉంటాయో అతను వివరిస్తున్నట్టుగా ఉంది సాహిత్యం. రణం చిత్రంలో అలీపై చిత్రీకరించిన 'నమ్మొద్దు నమ్మొద్దూ ఆడవాళ్లను నమ్మొద్దూ' అనే పాట ఎంత పెద్ద హిట్ అయిందో అంతకు మించిన హిట్ అయ్యే పాటలా ఉంది. ఈ చిత్రాన్ని ఈ నెల 14న వాలెంటైన్స్ డే సందర్భంగా విడుదల చేయబోతున్నారు.

# 'మదం' చూడాలంటే గుండె ధైర్యం కావాలి

హర్ష గంగవరపు, లతా విశ్వనాథ్, ఇనయ సుల్తాన ప్రధాన పాత్రల్లో ఏకైవ హొమ్స్ ప్రై.లి. బ్యానర్ మీద సూర్యదేవర రవీంద్రనాథ్ (చిన్న బాబు), రమేష్ బాబు కోయ నిర్మించిన చిత్రం 'మదం'. ఈ చిత్రానికి వంశీ కృష్ణ మల్లా దర్శకత్వం వహించారు. ఈ చిత్రాన్ని మార్చి 14న రిలీజ్ చేయబోతోన్నారు. ఈ క్రమంలో మూవీకి సంబంధించిన టీజర్‌ను తండేల్ సినిమాతో పాటుగా థియేటర్లలో యాడ్ చేశారు. ప్రస్తుతం మదం మూవీ టీజర్‌కు మంచి రెస్పాన్స్ వస్తోంది. దీంతో చిత్రయూనిట్ మీడియా ముందుకు వచ్చింది. ఈ టీజర్ సక్సెస్ అయిన సందర్భంగా యూనిట్ మాట్లాడుతూ.. డైరెక్టర్ వంశీకృష్ణ మల్లా మాట్లాడుతూ.. 'మా మదం సినిమా మార్చి 14న రిలీజ్ కాబోతోంది. ఈ చిత్రానికి పని చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. మా నిర్మాత రమేష్ ఇచ్చిన కథను చూసినప్పుడు నాకు చాలా భయమేసింది. ఇంతటి రా, రస్టిక్ సినిమా తెలుగులో రావడం అరుదు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044